(a) & (b) : The Rajahmundry Municipality obtained a quantity of 1850 Tonnes of cement during the year 1981. Out of this, a quantity of 1550 Tonnes was issued to the Contractors entrusted with the works of the Municipality and these issues have also been utilised and properly accounted for the balance of 300 Tonnes was issued to 14 Contractors even before the Contractors grounded the works entrusted to them by the Municipality. Out of this quantity of 300 Tonnes, 265 Tonnes were subsequently utilised by the Contractors for the Municipal works and the Municipality has been instructed to ensure that the balance of 35 Tonnes is also utilised for the on-going works.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : వారు చెప్పిన అర్ధంలో దాదాపు యిటువంటివి యేమీ జరగలేదనా?

శ్రీమతి. వి. సరోజినీ పుల్లారెడ్డి : అట్లా కాదు. జరిగిన సంగతి చెబుతున్నాను. కౌన్సిల్‌లో ఈ క్వశ్చన్ తీసుకొని వచ్చినారు.

The question was about the black-marketing of cement. The Rajahmundry Municipality obtained a quantity of 1850 tonnes of cement during 1981.

ఎంక్వయిరీ చెయిస్తే 1982లో, it was known that out of this 1850 tonnes, a quantity of 1550 tonnes was issued to the Contractors entrusted with the works of the Municipality. The balance of 300 tonnes was issued to 14 contractors even before the contractors grounded the works. That is what I have informed, sir.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : ప్రశ్న యేమిటంటే యిందులో నుంచి కొంత భాగం కంట్రాక్టర్ బ్లాక్‌లో అమ్మిన విషయం వాస్తవమా? కాదా? అంటే అసలు 1500 టన్నులు యిచ్చినారు. అందులో పని పూర్తి చేసినామని చెప్పినారు. అందులో నుంచి కొంత సిమెంటు వాడలేదు. బ్లాక్‌లో అమ్ముకున్నారన్నది మా ఆరోపణ ఈ ఆరోపణ మీద యీ ప్రభుత్వం విచారణ చేయించిందా? చేయిస్తే ఆ సారాంశం యేమిటి?

బి. సరోజినీ పుల్లారెడ్డి : నేను చెప్పినాను. దీనిలో నుంచి 300 టన్నులు వర్క్ చేయకముందే వీరు యిచ్చినారు. దాని అర్థం యేమి అవుతుంది?

It means, they have evidently black-marketed the cement. అది ఒకటి. దానిపైన మేము ఎంక్వయిరీ చేయించినాము. డిసిప్లినరీ యాక్షన్ కూడా తీసుకుంటాము. **The Contractors have evidently black-marketed the cement. There is no doubt.** దీనిని పోలీసులతో ఎంక్వయిరీ చేయిస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : ఈ ప్రశ్నకు జవాబు వచ్చి యింత కాలం అయితే, యెప్పుడో ఎంక్వయిరీ చేయిస్తాము, విచారణ చేయిస్తామంటే, యిక యాక్షన్ యెప్పుడు?

(జవాబు లేదు)

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : సిమెంటు 700 టన్నులు కాదు, 35 టన్నులు గ్రౌండ్ చేయక ముందే వారికి సిమెంటు యిచ్చినారని మంత్రిగారు అంటున్నారు. అసలు పాయింట్ యేమిటంటే యీ సిమెంట్ యివ్వటం అన్నది అధికారులు కంట్రాక్టర్లతో కుమ్మక్కు కాకుండా ఉంటే సాధ్యం అయ్యేదా? అధికారులపైన యే చర్య తీసుకుంటున్నారు? ఇది ప్రభుత్వ దృష్టికి యెప్పుడు వచ్చింది?

శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి : డేట్స్ నా దగ్గర లేవు. తర్వాత చెబుతాను. కౌన్సిల్‌లో యీ ప్రశ్న లేవదీశారు. దాని తర్వాత ఎంక్వయిరీ చేయించినాము. దాని వల్ల తేలింది యేమిటంటే దాదాపు 300 టన్నులు సిమెంటు వర్క్ చేయక ముందే యీ కంట్రాక్టరుకు యిచ్చినారని, ఆఫీసర్స్ మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ యింజనీర్

తప్పకుండా యిన్‌వాల్వ్ అయి ఉంటారు. దాని తర్వాత ఆ కంట్రాక్టర్లు సిమెంటు తీసుకొని దానిని వట్టిగా ఉంచుకోరు కదా. బ్లాక్ మార్కెటు చేసి ఉంటారు. అందు వల్లనే ఎంక్వయిరీ చేసిన తర్వాత వారిపైన చర్యతీసుకుంటామని, కంట్రాక్టర్లను పోలీసు లకు తప్పకుండా యిస్తామని చెప్పినాను.

I have asked the Department to immediately hand over the case to the Police.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : 100 ప్రశ్నలు వేస్తే తమరు యే ఒక రెండు ప్రశ్నలకో పర్మిషన్ యిస్తారు. అసలు అడ్మిట్ చేసిన దానిలో యీ విచారణ చేయిస్తా మనే పేరు మీద యిట్లా కాస్తా జారిపోతే దీనిని అడిగే దిక్కు లేదు. ఈ విధంగా రోజూ వస్తున్నా అవినీతిపైన చర్య తీసుకుంటామని అనడమే సరిపోతోంది. ఈ ప్రశ్న కౌన్సిల్‌లోను, అసంబ్లీలోను వచ్చింది. ఇంత కాలం నుంచి విచారణ జరగకపోతే దానిమీద ఆ చర్య యెంత కాలం పడుతుంది? చెప్పాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఈ శాసన సభ సమావేశం కాలంలోనే చెప్పేటట్లు చూస్తాము.

శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి : రాఘవరెడ్డిగారు చెప్పిన దానిలో there is reason. The cement was issued in August, 1981. The works were grounded in November-December, 1981.

Definitely, 300 tonnes evidently have been black-marketed by the Contractors. I am convinced that black-marketing has been done in this Case. I will certainly see that necessary enquiry is conducted.

As Mr. Raghava Reddy says, I am not at fault, Sir.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : వారు జనరల్‌గా చెబుతున్నారు. మీ మీద ఎలిగేషన్ లేదు.

He has just referred about the delay.

శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి : సార్. నేను చెప్పినాను. ఎంక్వయిరీ తప్పకుండా........

శ్రీ ఎన్ రాఘవరెడ్డి : వారు అపార్థం చేసుకున్నారు. నేను చెప్పిందేమిటంటే అసలు అవినీతి గురించి మేము 100 ప్రశ్నలు వేస్తే ఒకటే అడ్మిట్ అవుతుంది. జన్మకో శివరాత్రి అన్నట్లు ఒకటే వస్తుంది. ఆ వచ్చింది కాస్తా యిట్లా జారిపోతే యిక మిగిలింది యేమిటి? అని నా గోల.

శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి : వెంకయ్యనాయుడు గారు అడిగారు about the cement black-marketing. It is only 300 tonnes, Sir. అయితే మొత్తానికి, out of 1858 tonnes of cement, benefitely 300 tonnes is black-marketed by the Contractors వెంటనే చర్య తీసుకొని యీ సెషన్‌లోనే మీకు చెబుతాను.

I will certainly get it enquired.

యింటరప్షన్

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : వారు హామీ యిచ్చినారు. ఈ శాసన సభ సమావేశంలోనే దీనిమీద తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

శ్రీ కొరటాల సత్యనారాయణ : ఇప్పుడు వారు చెప్పినట్లు యీ విషయంలో విచారణ చేశారు. 300 టన్నుల సిమెంటు బ్లాక్ మార్కెట్లో అమ్మినట్లు ఋజువు అయింది. అవసరమైన చర్య తీసుకుంటామని అన్నారు. సంతోషమే అన్ని మున్సిపాలిటీ కంట్రాక్టర్లకు ఎడ్వాన్స్‌గా సిమెంటు యిస్తున్నారు. అటువంటివద్దల కాకుండా వర్క్ యే మేరకు జరుగుతోంది? దానిని వాడడం జరుగుతోందా? అదివాడితే యిది జరగదు. సిమెంటు అడ్వాన్స్‌గా యివ్వడం అన్నది ఆపు చేయడం అవసరమని యిప్పటికయినా భావిస్తున్నారా ?

శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి : అడ్వాన్స్ సిమెంటు యివ్వకుండా తప్పకుండా చూస్తాము.

శ్రీ జి. వెంకటేశ్వర రావు (చింతలపూడి) :- ఎవరి టైములో జరిగింది. ఆ కంట్రాక్టరు పేరు యేమిటి?

శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి : ఇది ఒక కంట్రాక్టరే కాదు. శ్రీ సి. హెచ్. రంగారావు, శ్రీ ప్రకాశరావు, శ్రీ రామదాసు, శ్రీ ముత్యాలరావు, శ్రీ ఆంజనేయులు, శ్రీ పాండురంగారావు, యింత మందికి యిచ్చారు. అది ఆ మున్సిపల్ కమీషనరు వారి వెదకావుగారు ఉన్నప్పుడు జరిగింది.

## CONSTRUCTION OF WAGON WORKSHOP NEAR TIRUPATHI

136—

*9407 Q.- Sarvasri Vadde Sobhanadreswara Rao (Vuyyur): K. Satyanarayana, P. Janardhan Reddy (Kamalpur) : P. Ashok Gajapathi Raju (Vizianagaram) : J. Chandramouli (Martur) : S. Chandramouli and E. Subba Rao (Kuchinapadu):- Will the Minister for Major Industries be pleased to state :

(a) Whether it has been brought to the notice of the Government regarding the finacial hardships being suffered by the ryots of Chittoor District on account of the fact that compensation has not been paid to them for the land acquired for the purpose of the wagon workshop which was proposed to be constructed near Tirupathi of the said District; and

(b) if so. the steps taken by the Government to pay the entire compensation amount at an early date?

భారీ పరిశ్రమల శాఖామంత్రి (ఎం. బాగారెడ్డి) :

(ఎ) అవునండీ.

(బి) అవసరమైన నిధులను చిత్తూరు జిల్లా కలెక్టరుకు అందజేయడానికి చర్యలు తీసుకోబడుతున్నాయి.

ఈ విషయం వారికి బాగా తెలిసినదే. ఒక సంవత్సరం 9 నెలలు క్రిందట యీ భూమిని రైల్వే వేగన్ వర్క్‌షాప్ కొరకు పొసెషన్‌లో తీసుకోవటం జరిగింది. డి ఎన్ డి డి పబ్లికేషన్స్ బాగా జాప్యం జరిగింది. గత వారం రోజులనుంచి 5,6 సార్లు ఫోన్ చేస్తే అక్కడ నుంచి జాయింట్ కలక్టర్‌కు చంద్రగిరి ఆర్.డి ఓ. 6-7-1982న పి.వి. స్టేట్‌మెంట్ పంపించడం జరిగింది. గవర్నమెంటు 5,6 సార్లు కలక్టర్‌కు ఫోన్ ఆ కలక్టర్ 31-7-1982న అంటే 3 రోజులు క్రిందట పంపితే, అది మాకు నిన్న వచ్చింది రూ.48 లక్షలు పి.వి. స్టేట్‌మెంట్ చేస్తే గవర్నమెంటు రూ.50 లక్షలు రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తోంది.

డా. ఎస్. చంద్రమౌళి: ఈ లాండ్ ఎక్విజిషను విషయంలో అన్ని రంగాలలో రైతులకు అన్యాయం జరుగుతోంది. డ్రయినేజ్ విషయం తీసుకుంటే కూడా అట్లాగే ఉంది. అట్లాగే పరిశ్రమల కొరకు లాండ్ ఎక్విజిషన్ జరిగింది. అది రైతులకు సంబంధించిన లేండ్ తీసుకుంటే వారికి డబ్బు చెల్లించటం కూడా కష్టంగా ఉంది. ఇవన్నీ పరిశీలించిన తర్వాత లేండ్ ఎక్విజిషన్‌లో గణనీయమైన మార్పు తీసుకువచ్చి ముందుగానే డబ్బు చెల్లించి అది ఎక్విజిషన్ చేసే పథకం చేపడుతారా? మొన్న కూడా యీ విషయం వచ్చింది. కనుక దీనివి హ్యుమనటేరియన్ యాస్పెక్ట్‌తో కన్సిడర్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి:- ల్యాండ్ అక్విజిషన్ విషయం నా సబ్జెక్టు కాదు. అందువల్ల నేను చెప్పే పరిస్థితిలో లేను. వారము రోజులు పర్సనల్‌గా ఇంటరెస్ట్

తీసుకొని పరిశీలన చేస్తే, రెవిన్యూ డిపార్టుమెంటు లోపల డెలివరీ జరిగిన మాట వాస్తవము. అధ్యక్షా, తమరు ఎన్నోసార్లు చెప్పివుండవచ్చు, ప్రయత్నము చేసి వుండవచ్చు. పర్సనల్‌గా కాంటాక్ట్ చేస్తే, 31 వ తేది కలెక్టరు నుండి డిస్‌పాచ్ చేస్తే మాకు నిన్న అందాయి.

శ్రీ ఎం. జగన్నాథం (వర్ధన్నపేట) :- కర్మాగారాన్ని వరంగల్‌లో ఏర్పాటు చేయుటకు ప్రపోజల్స్ ఏమయినా వున్నాయా? కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వము ఎక్కడ పెట్టాలో సలహా యిచ్చినదా?

శ్రీ ఎం. బాగారెడ్డి:- ఖాజీపేటలో పెట్టాలని ఒక ఆలోచన వుంది. అక్కడ కేంద్ర ప్రభుత్వ మంత్రిలతో కూడా ఈ విషయం గురించి మాట్లాడాను. యింకా ఏ నిర్ణయం వారు తీసుకోలేదు.

శ్రీ డి. మునుస్వామి (కొడమూరు):- ఈ మధ్య వార్తా పత్రికలల్లో వ్యాగన్స్ ఫ్యాక్టరీ గురించి ఒక చిన్న విషయం వచ్చింది. తమిళనాడు ప్రభుత్వము వ్యాగన్స్ ఫ్యాక్టరీని తీసుకొనిపోయే ప్రయత్నము చేస్తున్నదని వచ్చింది. అటువంటి విషయం మీ దృష్టికి వచ్చిందా?

శ్రీ ఎం. బాగారెడ్డి:- లేదు. ప్రభుత్వదృష్టికి ఏమీ రాలేదు. ఇపుడు లెవెల్ చేసి యివ్వాలంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కమిట్‌మెంట్ ప్రకారం 63 లక్షలు ఇంతవరకు ఇచ్చాము. వాళ్ళు ఖర్చుచేశారు. లెవెలింగ్ జరుగుచున్నది. ఎటువంటి అనుమానానికి స్థానము లేదు.

శ్రీ జి. మల్లికార్జున రావు (గురజాల):- మన రాష్ట్రానికి పరిశ్రమలు రావడమే అరుదు. ఎపుడో ఒకటి వస్తుంది. ఆ వచ్చిన దానికి కూడా ల్యాండ్ అక్విజిషన్ చేయడంలో ఇన్ని సంవత్సరాలు పట్టిందంటే ఇది మన దౌర్భాగ్యము అనుకోవలె. కర్మాగారం, ల్యాండు వచ్చేలోపల పోయే పరిస్థితి వుంది. కేంద్ర ప్రభుత్వములో అటువంటి సూచనలు కనబడుతున్నాయి. కాబట్టి, వెంటనే ల్యాండు అక్విజిషన్ చేసి, అక్కడ నుండి కర్మాగారము పోకుండా ఏమి చర్యలు తీసుకొంటారు.

శ్రీ ఎం. బాగారెడ్డి:- అక్విజిషన్ కాదు. పొసెషన్ తీసుకొన్నాము. రైల్వే వారికి రు 63 లక్షలు రాష్ట్ర ప్రభుత్వము యిచ్చింది. లెవెలింగ్ జరుగుచున్నది. అధ్యక్షా, తమరు కూడా చూచారు.

MR. DEPUTY SPEAKER: What is the latest position?

SRI M. BAGA REDDY : The amount has to be disbursed. I shall see that it will be done soon.

శ్రీ సి. హెచ్. విఠల్ రెడ్డి:- వ్యాగన్స్ కర్మాగారము నిర్మాణము గురించి ఎన్ని ఎకరాలు మీరు సేకరించారు? ఎంత డబ్బు అవసరముంది? ఎంత రిలీజ్ చేశారు? సేకరించిన భూమికి వెంటనే పైకం చెల్లించడానికి టైం లిమిట్ చెబుతారా?

శ్రీ ఎం బాగారెడ్డి:- 292 ఎకరాలలో మేజర్ ల్యాండ్ ప్రయివేటు ల్యాండ్ ప్రభుత్వ ల్యాండ్ 38 ఎకరాలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వారిది 4 ఎకరాలు కలదు. ప్రివియస్ స్టేట్‌మెంట్ ప్రకారం 47 లక్షలు వాళ్లకు కావలసినని కలెక్టరు నిన్ననే మాకు చెప్పారు. 47 లక్షలలో దానితోబాటు ఎప్పటినుండి అయితే పొసెషన్ తీసుకొన్నారో, ఆ తేది నుంచి 4 పర్సెంట్ వడ్డీ చొప్పున అయిన రు. 50 లక్షలు వెంటనే రిలీజ్ చేయమని అడిగారు.

## NON-FILLING UP OF THE POST OF DISTRICT ADULT EDUCATION OFFICERS

137—

*8034 Q-Sri SrinivasaRao (Nagar Kurnool):- Will the Minister for Education be pleased to state:

(a) Whether it is a fact the Government have decided not to fil up the sanctioned posts of District Adult Education Officers in the Directorate of Adult Education;

(b) if not, the reasons therefor;

(c) whether the saved amount could be spent on other works or centres; and

(d) whether such decision is sound?

స్టేట్ విద్యాశాఖమంత్రి (శ్రీ ఎస్. ఆళ్వార్‌దాస్):

ఎ) అన్ని ఉద్యోగాలు భర్తీ చేయలేదు.

బి) 1978 డిసెంబరు నెలలో జిల్లా వయోజన విద్యా శాఖాధికారి ఉద్యోగాలు 11 మంజూరు చేశారు. అన్ని భర్తీ చేశారు. ఒకాయన చేరలేదు. నలుగురు ఏదో కారణములవల్ల వెళ్ళిపోయారు. ఆరుగురు మాత్రమే మిగిలిపోయారు. వున్న ఖాళీలను భర్తీ చేసేలోపల 1980 జనవరిలో 12 ఉద్యోగాలు మంజూరు చేయబడ్డాయి. తగినంత పని లేనందువల్ల ఈ 12 ఉద్యోగాలు వెంటనే భర్తీ

చేయవలసిన అవసరము లేదని అప్పటి వయోజన విద్యా శాఖ సంచాలకుడు సిఫారసు చేశారు. అందువల్ల వాటిని తాత్కాలికంగా అవి ఉంచడం జరిగింది. ఒక జిల్లా వయోజన విద్యాశాఖాధికారి నాలుగు జిల్లాలకు పనిని నిర్వహించజాలరని కనుగొన్నందునఆరు ఉద్యోగాలను పునరుద్ధరించబడ్డాయి. ప్రస్తుతము జిల్లా వయోజన విద్యా శాఖాధికారులు ఉప సంచాలకులు 12 మంది వున్నారు. ఒక్కొక్కరు రెండు జిల్లాల పని చేస్తున్నారు.

సి) లేదండి.

డి) ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షించబడుతున్నది.

అవసరమయినపుడు మంజూరు చేయబడిన అన్ని ఉద్యోగాలను ప్రభుత్వము వాడుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం. శ్రీనివాసరావు :- ఇది కేంద్ర ప్రభుత్వంవారి స్కీము. వారు సంపూర్ణంగా డబ్బులు యిచ్చి ఇంప్లిమెంట్ చేయిస్తున్నది. ఆ స్కీము ననుసరించి 22 మందిని జిల్లా వయోజన విద్యా అధికార్లను ఎపాయింట్ చేయవలసి వుంది. స్టేట్ గవర్నమెంట్ పైసా యిచ్చే లేదు. కాబట్టి 22 జిల్లాలకు అసలు వయోజన విద్యను అభివృద్ధి చేయాలనే దృష్టితో పని లేదని అంటున్నారు. అయితే ఇది కల్పించుకొని చేయవలసిన కర్తవ్యము. సాంఘిక సేవాదృష్టితో ఇప్పటికైనా ఆలోచించి ఆ 22 పోస్టులను భర్తీ చేసి, కేంద్ర ప్రభుత్వము సృష్టించిన ఇతర పోస్టులను పూర్తిచేసి, ఈ వయోజన విద్యా ఉద్యమానికి దయచేసి సహకరిస్తారా?

శ్రీ ఎస్. ఆళ్వార్‌దాస్ :- గౌరవ సభ్యులు చెప్పింది వాస్తవమే గాని కంటిన్‌జెన్సీ స్టేట్ భరించారు. 60 వేలదాకా అవుతుంది. అవసరము లేనప్పుడు సెంట్రల్ గవర్నమెంట్ డబ్బు అయితేనేమీ ఎందుకు ఖర్చు పెట్టాలన్న వ్యూతో వారన్నారు. నేను కూడా సభ్యులతో ఏకీభవిస్తున్నాను. ప్రతి జిల్లాకు ఒకరు వున్నట్లయితే వున్న ప్రాజెక్టును సూపర్‌వైజ్ చేయడమే కాకుండా, కొత్తగా స్ప్రెడ్ వర్క్ చేయటానికి అవకాశముంటుంది. అన్న అభిప్రాయంతో నేను వున్నాను. వారి సూచన తప్పకుండా పరిశీలన చేస్తాము.

డా. ఎన్. చంద్రమౌళి:- కేంద్ర ప్రభుత్వము స్పాన్సర్ చేసిన విధానమిది. స్టేట్‌కు సంబంధములేదు.లిటరసీ ఎక్కువ కావాలని, ఇపుడున్న 26 పర్సెంట్‌ను సెంట్ పర్సెంట్‌టార్గెట్‌కు పోవాలనిపెట్టాము. కేవలము ఇది సెంట్రల్ గవర్నమెంటులో జనతా ప్రభుత్వమున్నపుడు ఈ స్కీమును స్పాన్సర్ చేశారు. కాబట్టి దీనిని ప్రోత్సహించ కూడదనే ఉద్దేశముతో ఈ విధంగా చేస్తున్నారని నాకు అనుమానంగా వుంది. ఆ విధంగా కాకుండాసరియైన పద్ధతిలో నిర్వహిస్తారా?

శ్రీ ఎస్. ఆళ్వార్‌దాస్ :— ఈ వయోజన విద్య అన్నది అసలు కాన్‌స్టిట్యూషన్‌లో ఆర్టికల్ 45 లో యూనివర్సల్ ఎడ్యుకేషన్‌ని పెట్టింది కాంగ్రెసు పార్టీనే. ఇన్నాళ్ళూ అమలు పరచుతూ వచ్చింది కూడా కాంగ్రెసు పార్టీనే. వారు మధ్యలో వచ్చారు, మధ్యలో పోయారు. వారితో పెద్ద సంబంధములేదు. మొదటి ఏడాదిలో 18 సెంట్రల్ గవర్నమెంట్ ఇస్తే, 5 ప్రాజెక్టులను స్టేట్ గవర్నమెంట్ పెట్టింది. అట్లా ప్రతి సంవత్సరము ఎక్కువ అవుతుంది. వారికి పని వుంటుందనే అభిప్రాయంతో వారిని ఎపాయింట్ చేస్తామని అనుకొన్నారు. కాని అప్పటి డైరెక్టరు మాత్రం, అయ్యే వచ్చే సంవత్సరానికి డబ్బులేదు. కొత్త ప్రాజెక్టులు రాలేదు. అందుచేత వీరితోనే పనిచేయించుకొంటామని అంటే అపుడు అట్లా జరిగింది. ఇప్పుడు 12 కు తీసుకొని వచ్చాము. ఇక మిగతావి కూడా తప్పకుండా ఎపాయింట్ చేయడానికి తీసుకొంటాము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— సెంట్ పర్సెంట్ సెంట్రల్ ఎయిడెడ్ స్కీము ఇది. ఎక్సెప్ట్ కంటిన్‌జెన్సీ అంటే మంత్రుల ఖర్చు, డైరెక్టరు, వారి చపరాసీల ఖర్చు తప్ప. ఏ డైరెక్టరు అయితే పని కల్పించుకోకుండా పోయారో, ఆయనమీద ఏమైనా చర్య తీసుకొంటారా? ఇప్పటికి మీరు యిచ్చేరు. 50 లకు గ్రామాల్లో ఏ బ్రాహ్మణుడు చదువు చెబుతారు? ఎవరూ చెప్పరు. అసలు ఈస్కీము ఎందుకు ఫెయిల్ అవుతున్నదో ఒకసారి బుర్రపెట్టి ఆలోచనచేస్తే తెలుస్తుంది. ఏదయినా ఒక సెంటర్‌కు వెళ్ళి విజిట్ చేయండి. అక్కడ ఎంతమంది వయోజనుల చదువు చూడండి. అదేమీ చేయడంలేదు. వాళ్ళకు దేశము మీద శ్రద్ధలేదు. పండిట్ నెహ్రూగారు బాగాపనిచేసి, చచ్చిపోయారు. ఈయన పేరుపెట్టుకొని బ్రతుకుతున్నారు. అది వదలండి. సిన్సియర్‌గా పనిచేయండి ఆవిధంగా చేయాలని ఏదయినా ప్రోగ్రాము మీ డైరెక్టరుకు వుందా? పనిచేయని డైరెక్టరును ఎందుకు పనిష్ చేయరు?

శ్రీ ఎస్. ఆళ్వార్‌దాస్ : అప్పటి డైరెక్టరుగారు యిప్పుడు లేరు. వారు ఎపుడో వెళ్ళిపోయారు. కొత్త డైరెక్టరుగారు యిపుడు మనతో ఏకీభవిస్తున్నారు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి: ఈ వయోజన విద్య కొరకు యిస్తున్న 50 రూపాయలు స్టేటునుంచి ఏమైనా యిస్తున్నారా?

శ్రీ ఎస్. ఆళ్వార్‌దాస్ : 50 రూపాయల చొప్పున యివ్వాలని సెంట్రల్ గవర్నమెంటు నిర్ణయించింది. ఆ డబ్బు ప్రతి ఏడాది మనము ఇంక్రీజ్ చేయలేక పోతున్నాము. మొత్తం కోటి మంది 17 నుంచి 37 సంవత్సరాలు వయస్సుగల వారు మన రాష్ట్రంలో నిరక్షరాస్యులుగా ఉన్నారు. ఇపుడు 286 ప్రాజెక్టులు మన రాష్ట్రంలో ఉంటే 28 ప్రాజెక్టులు మాత్రమే తీసుకున్నాము. వనరులు లేక ఇంక్రీజ్ చేయలేక పోతున్నాము. దీనిమీద సెంట్రల్ గవర్నమెంటు యాక్షన్ తీసుకోవాలి.

శ్రీమతి జి. ధన సూర్యావతి (నిడుమోలు) : కోటిమంది మన రాష్ట్రంలో నిరక్ష్యరాసులుగా ఉన్నారని మంత్రిగారు చెబుతున్నారు. ఈ వయోజన విద్యా విధానం చాలాకాలం నుంచి చాలా ముఖ్యమని ప్రభుత్వం చెబుతున్నది. ఇపుడు ఈ వయోజన విద్యావిధానం ఏమైనా మనరాష్ట్రంలో అమలు జరిగి నిరక్ష్యరాస్యులు అక్షరాస్యులుగా మారి డెవలప్ అయినారా? ఇపుడు చదువురాని వారికి విద్యను కంపల్‌సరిగా పెట్టండి అంటే ఉన్న వారికి తీసివేసే విధానం ప్రభుత్వం అవలంభిస్తున్నది. మన రాష్ట్రంలో కనీసం బస్సులమీద బోర్డులు తెలుగులో ఉన్నవి కూడా చదువుకోలేని నిరక్ష్యరాస్యులు ఉన్నారు. కాబట్టి అయినా వయోజన విద్య ప్రాముఖ్యత గ్రహించి దానిని డెవలప్ చేయ డానికి ప్రభుత్వం పూనుకుంటుందా?

శ్రీ ఎస్. ఆళ్వార్‌దాస్ : మా 20 సూత్రాల ప్రణాళిక లక్ష్యం అదె

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : 20 సూత్రాల ప్రణాళికలో ఏమి ఉందో మంత్రిగారికి తెలియనే తెలియదు. వయోజన విద్య కానిస్టిట్యూషన్‌లోనే ప్రొవిజన్ ఉందని మంత్రిగారు అంటున్నారు. ఇది ఏ సంవత్సరం నుంచి అమలు జరిపేరో మంత్రి గారు తెలవిస్తారా? ఇపుడు 20 సూత్రాల పథకం పోనీ ప్రక్కన పెడతాము. కానిస్టి ట్యూషన్ ప్రకారం ఉన్న అడల్ట్ ఎడ్యుకేషన్ స్కీము ఏ సంవత్సరం నుంచి మొదలు అయింది? ఇపుడు యీ స్కీము గురించి 20 పోస్టులు శాంక్షన్ అయితే why they were not filled up and whether the posts are sanctioned according to need and finance? డైరెక్టరు వెళ్ళిపోయారని మంత్రిగారన్నారు. వెళ్ళి పోయారంటే అసలు యిపుడున్నారా? శాంక్షన్ అయిన పోస్టులు ఎందుకు ఫిలప్ చేయ లేదు అంటే డైరెక్టరుగారు ఇదివరకు ఉన్నవారు యిపుడులేరు అంటే అది సమాధానం అవుతుందా? కానిస్టిట్యూషన్ ప్రకారంగా వచ్చిన పోస్టులను ఫిలప్‌చేసి వయోజన విద్య డెవలప్ చేయమని డైరెక్టరు మీద యాక్షన్ తీసుకుంటారా?

శ్రీ ఎస్. ఆళ్వార్‌దాస్ : 6 పోస్టులలో ఫిలప్ చేయడం జరిగింది. ఉన్న 17 వెకెన్సీలలో 6 ఫిలప్ చేయగా యింకా 11 పోస్టులను నింపడానికి చర్యలు తీసు కుంటాము. ఏమీ జాప్యము జరగదని మనవి చేస్తున్నాను. రెండు సంవత్సరాల క్రితము యిదివరకటి డైరెక్టరు డెసిషన్ తీసుకున్నారు. వారు యిపుడు యీ శాఖకు డైరెక్టరుగా లేరని చెప్పాను. దీనికి సంబంధించి బోర్డువారు రిజెక్టు చేశారు. Adult education is part of universal education అడల్ట్ ఎడుకేషన్ యూనివర్సల్ ఎడ్యుకేషన్ క్రింద వ్రాయబడింది. కానిస్టిట్యూషన్‌లో అడల్ట్ ఎడ్యుకేషన్ రెగ్యులర్ ఎడ్యుకేషన్, నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషన్ యూనివర్సల్ ఎడ్యుకేషన్ కేంపెయిన్ భాగాలు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : ఈ వయోజన విద్య ఎప్పుడు మన రాష్ట్రంలోనూ, భారతదేశంలోనూ మొదలు పెట్టారు?

శ్రీ ఎస్. ఆళ్వార్‌దాస్ : స్వాతంత్ర్యం వచ్చినదగ్గర నుంచి యీ వయోజన విద్యకు సంబంధించిన స్కీములు ఉన్నాయి. ఈ స్కీము 1979 నుంచి ప్రారంభించారు

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : 1979 సంవత్సరంలో జనతాపార్టీ పవర్‌లో వుంది.

## PAYMENT OF HEAVY DEMURRAGE FOR THE FOREIGN PAPER LYING AT MADRAS PORT

138—

*9250 (G)-Q-Sri Ch. Kasaiah (Kothagudem):- Will the Minister for Education be pleased to state:

(a) Whether it is a fact that Central Government has allotted six thousand tons of Foreign Paper to the State Government's non-formal education scheme;

(b) whether it is also a fact that the paper is lying at Madras Port due to non lifting by the Department and heavy demurrage was paid;

(c) the No. of books for non formal education were printed by the State Government during 1981; and

(d) whether the books were distributed?

SRI S. ALWARDAS:

(a) The Government of India have allotted 654 MTS of Swidish Gift Paper for printing of Non-Formal Education Text Books to the State Government.

(b) No Sir.

(c) The non-fomal education text books Printing work has been entrusted to Telugu Academy during 1980-81 and the books have been actually received during the year 1981-82. The following are the number of each title printed:

| Student Modules | No. of copies |
|---|---|
| 1. Telugu Reader for Tribal Children | |
| Stage—I | 25,000 |

| | | | |
|---|---|---|---|
| 2. | -do- | for Rural Boys | 40,000 |
| 3. | -do- | for Rural Girls | 25,000 |
| 4. | -do- | for Urban children | 30,000 |
| 5. | Arithematic Stage-I | | 1,50,000 |
| 6. | -do- | Stage-II | 1,50,000 |
| 7. | -do- | Stage III | 1,50 000 |
| 8. | -do- | Stage IV | 1,50,000 |

Teacher Hand Books for Telugu Reader

| | | |
|---|---|---|
| 9. | Tribal children | 1,200 |
| 10. | Urban children | 1,200 |
| 11. | Rural boys | 2,000 |
| 12. | Rural girls | 1,000 |

d) Yes Sir.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు: కేంద్ర ప్రభుత్వం 6.54 మెట్రిక్ టన్నులు కాగితాన్ని ఎప్పుడు విడుదల చేసింది? అది మద్రాసు ఓడ రేవుకు ఎప్పుడు వచ్చింది? దానిని ఎప్పుడు డెలివరీ తీసుకున్నారో దయచేసి మంత్రిగారు తెలియజేస్తారా?

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్ : ఒక మిస్అండర్‌స్టాండింగ్ జరిగింది. సెంట్రల్ గవర్నమెంటు యీ పేపర్ తెప్పిస్తుంది. సెంట్రల్ గవర్నమెంటు ఏజెన్సీ దానిని క్లియర్ చేస్తుంది. అంతవరకూ మనకు బాధ్యత లేదు. సెంట్రల్ గవర్నమెంటు లారీలలో ట్రయిన్స్‌లో మనకు పంపిస్తుంది. మన బాధ్యత ఏమిటంటే ఓడల మీద వచ్చిన పేపర్లను బొంబేనుంచి గాని, మద్రాసునుంచి గాని, ఆఫ్రయిట్ చార్జెస్ యిచ్చి ఆ స్టాక్ రిసీవ్ చేసుకోవాలి. అందుచేత మనకు డెమరేజి ఏమయినా ఉంటే అది మనకు సంబంధం లేదు.

SRI M. VENKAIAH NAIDU: When it was sent and when did we receive?

మిష్టర్ డిప్యూటీ స్పీకర్: మద్రాసు పోర్టా, బొంబాయి పోర్టా అనేది మంత్రి గారికి తెలియదనుకుంటాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు: విశాఖపట్నం పోర్టులోవున్న మంత్రిగారికి అది మద్రాసు పోర్టా లేక బొంబాయి పోర్టా అనేది తెలియకపోతే ఎట్లాగు?

మిష్టర్ డిప్యూటీ స్పీకర్: అది చాలా చిన్న విషయం అని మంత్రిగారు అనుకొని ఉంటవచ్చును.

శ్రీ ఎస్. ఆళ్వార్‌దాస్: ఆ స్టాకు మనము 1980 లో రిసీవ్ చేసుకున్నాము.

శ్రీ పి. సుబ్బయ్య: మంత్రిగారు డెమరేజ్ కట్టినట్లు వార్తలలో చూసాము ఈ పేపరు లేక టెక్స్ట్ బుక్కులు ప్రింట్‌కాక విద్యార్థులు చాలా బాధలు పడుతున్నారు. అందువల్ల యీ కాగితము ఫ్రీ గిఫ్ట్‌గా వచ్చినదా? లేక ఖరీదుకు పంపించారా? ఆ కాగితమునకు మనము ఏమి చెల్లించవలసి ఉంటుంది.

శ్రీ ఎస్. ఆళ్వార్‌దాస్: ఇది గిఫ్ట్ పేపరు కాబట్టి పోర్టునుంచి యిక్కడకు వచ్చే ఫ్రెయిట్ చార్జీలు మాత్రమే కట్టాము.

## INTRODUCTION OF THE SCHEMES FOR S. Cs. S.Ts. AND B Cs. FOR AGRICULTURAL DEVELOPMENT

139—

*9250 (P)–Q–Sri D. Chinnamallah (Indurthy):- Will the Minister for Social Welfare be pleased to state:

(a) Whether any schmes have been introduced for Scheduled Castes or Scheduled Tribes or Backward Classes in our State for Agricultural Development in the name of aid from America or other countries;

(b) if so, the Particulars of those schems and the casts and classes for whom they have been introduced,

(c) Whether M.L. As who are representatives of the people have any importance in these schemes;

(d) if so, the particulars thereof; and

(e) if not, the reasons therefor?

## MINISTE FOR SOCIAL WELFARE AND HARIJAN WELFARE (SRI K. RANGA RAO)

(a) No, Sir.
(b) Does not arise.
(c) Does not arise.
(d) Does not arise.
(e) Does not arise.

శ్రీ డి. చినమల్లయ్య: ఈ మధ్య నల్లగొండ జిల్లా, కరీమ్‌నగర్ జిల్లాలలో అమెరికా కిరిష్టియన్లు కొంతమంది వచ్చి హరిజనులకు, గిరిజనులకు ఫ్రీగా వ్యవసాయ బావులను త్రవ్వించే పేరుతో కొంతమందిని సమీకరించి అటువంటి కార్యక్రమాలకు

వూసుకొన్నట్లు వార్తలు అందాయి అవి వాస్తవాలు కూడా కాని ఈ కార్యక్రమాలు అక్కడ చేపట్టబడం లేదు. ఏదో పేరుమీద అటువంటి స్కీములు పెడతామని ప్రజలను మభ్యపెట్టే విధానంగా ఉంది ఇటువంటి ప్రచారం అరికట్టించడానికి ఏమయినా చర్య తీసుకుంటారా?

శ్రీ కె. రంగారావు: రాష్ట్రంలో చాలా వాలంటరీ ఆర్గనైజేషన్స్ స్వచ్ఛందంగా కొన్ని కార్యక్రమాలు నిర్వహించారు. అమెరికా నుంచి వచ్చే సహాయంతో ప్రభుత్వం ఖర్చుపెట్టదు. ఆ విధమైన సమస్యలేదు.

శ్రీ వి. సుబ్బయ్య: ఇదివరకు ఎసెంబ్లీలో ఏ స్వచ్ఛంద సేవాసంస్థ అయినా కూడా అవి నేరుగా తమంతట తాము ఖర్చు పెట్టడానికి వీలులేదని ప్రభుత్వం ద్వారానే ఖర్చు పెట్టాలని ప్రకటించారు. ఆ ప్రిన్సిపుల్‌ను ప్రభుత్వం పాటిస్తున్నదా? ఆ ఆర్గనైజేషన్స్ చేసే మాటలు ఎక్కువగా ఉన్నాయి దీనిమీద ప్రభుత్వం ఏమి ఆలోచన చేస్తున్నది.

శ్రీ కె. రంగారావు : అధ్యక్షా, ఉదారమైన స్వభావం గలిగిన, ప్రజాహిత సేవ చెయ్యాలనే అభిప్రాయం గలిగిన వారెవరైనా ఆపదలో వున్న వారికి సహాయం చేయడానికి ఎటువంటి రెస్ట్రిక్షన్స్ లేవు సంస్థల విషయంలో కూడా అంతే. కానీ, అలాంటి సంస్థలు ఏవైనా, వారు నిర్వహించే కార్యక్రమాల ద్వారా ప్రజలను యిబ్బంది పరుస్తూ వుంటే, వారికి నష్టం కలిగిస్తూవుంటే ఆ విధమైన స్పెసిఫిక్ కేసెస్ ఏమైనా వుంటే, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. ఆపదలో వున్న వారికి సహాయం చేయవచ్చును గాని, నష్టాన్ని కలిగిస్తూవుంటే మాత్రం మీరు మేముగాని, ఎవరమూ సహించము. స్పెసిఫిక్ కేసెస్ వుంటే, ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే చర్య తీసుకోవడానికి ప్రయత్నిస్తాము.

శ్రీ పూల సుబ్బయ్య : ఇప్పుడు ఆవేరి వుంది. దాని సహాయంతో గిరిజనులకు సహాయం చెయ్యాలని చాలా చోట్ల బోర్డులు పెట్టారు. వీరి పేరుతో వీరికి బావులు త్రవ్వాలని—త్రవ్వకుండా మధ్యలో వదిలిపెట్టి వెళ్ళిపోయారు. ఇప్పుడు వారికి వుపయోగించడానికి వీల్లేదు. ఫలితం రాలేదు. ఈ విషయంపై ఏమి చర్య తీసుకుంటారు? ఎవరైన స్వచ్ఛంద ఆర్గనైజేషన్స్ వుంటే—అవి ప్రభుత్వం ద్వారానే ఖర్చుపెట్టే విధానం వుంది. ప్రభుత్వమే ఆ విధానాన్ని అసెంబ్లీలో చెప్పింది. సైక్లోన్ వచ్చినప్పుడు—స్వచ్ఛంద ఆర్గనైజేషన్స్ వచ్చినప్పుడు-వారి పథకాలు వారికి వారుగా ఖర్చు పెట్టడానికి వీల్లేదు. ప్రభుత్వం ద్వారానే ఖర్చు పెట్టాలని ప్రభుత్వం చెప్పింది. అటువంటి విధానాన్ని అనుసరిస్తారా?

శ్రీ కె. రంగారావు : గౌ. సభ్యులు పూల సుబ్బయ్యగారు చెప్పినది- యీ టైడల్ వేవ్, సైక్లోన్ సందర్భంలో-యీ స్వచ్ఛంద సేవా సంస్థలు ఖర్చుపెట్టి వ్యవహరించేటప్పుడు ప్రభుత్వంతో ఆలోచించవలసి వున్నదని, ప్రభుత్వ సహకారం తీసుకోవాలని నిర్ణయించిన మాట వాస్తవమే ఉదాహరణకు వలంటరీ ఆర్గనైజేషన్సు బిల్డింగ్సు కట్టవలసి వచ్చినప్పుడు-వారికి సిమెంటు కావలసివస్తే, లేక యింకొక కార్యక్రమమేదైనా నిర్వహించవలసివచ్చినప్పుడు ఇంకేదైనా ప్రభుత్వ సహాయంవారు పొందవలసి వచ్చినప్పుడు ప్రభుత్వం నిర్ణయించిన పద్ధతిలో వారు ఆ కార్యక్రమాన్ని నిర్వహించాలి తప్ప మరొక విధంగా కాదు అలాగే ఎక్కడయినా ఖర్చు తలబడినప్పుడు, ప్రభుత్వ సహాయం ఏమీ తీసుకోకుండా యివ్వాలనుకున్నప్పుడు, అప్పుడు వారు ప్రభుత్వంతో సంప్రదించవలసిన అవసరం లేదు. వారు నిర్వహించే కార్యక్రమంలో ప్రభుత్వ సహాయం కూడా అవసరమైనప్పుడు, వారు మాత్రం తప్పకుండా ప్రభుత్వాన్ని సంప్రదించి, ప్రభుత్వ సలహామేరకు వారు ఆ కార్యక్రమాలను నిర్వహించవలసిన అవసరం వుందని లోగడ నిర్ణయించడం జరిగింది. వారు నిర్వహించే యిటువంటి కార్యక్రమాలలో ఏవైనా యిబ్బందులు ప్రజలకు కలిగితే ప్రభుత్వం తప్పక చర్యతీసుకోవడానికి ప్రయత్నిస్తుంది.

డా. ఎస్. చంద్రమౌళి : 1977 గాలివాన దృశ్యం చూసి విదేశస్థులు యీ సంస్థల ద్వారా చాలామందికి సహాయం చెయ్యడం జరిగింది. ఐతే, ఆ సందర్భంలో కుక్కగొడుగుల్లాగా అనేక సేవా సంస్థలు బయలుదేరినవి. అందులో కోస్టల్ ఆంధ్ర డెవలప్‌మెంట్ సొసైటీ ఒకటి దానికి 5 కోట్ల రు.లు విదేశాల నుండి వచ్చింది. దానిపై ప్రభుత్వానికి ఎలాంటి కంట్రోలు లేక పోవడంవల్ల వారు నాసి రకంగా పూరిళ్ళు అక్కడక్కడా కట్టించి తతిమ్మా డబ్బు దానిని మేనేజ్‌చేసి వారు స్వాహా చేశారనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?వస్తే, దానిపై ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో మంత్రిగారు చెబుతారా?

శ్రీ కె రంగారావు : ఇది నాకు సంబంధించిన ప్రశ్న కాదు. రిహాబిలిటేషన్ మంత్రిగారికి వేస్తే వారు సమాధానం చెబుతారు.

## WELFARE OF "GONDS" COMMUNITY IN ADILABAD DIST.

140—

*9328 Q.– Sri V. Narasimha Rao (Kottur) : Will the Minister for Tribal Welfare be pleased to state :

a) whether it is a fact that the Government formed "Gonds Welfare Committee" for the Development of Gonds in Adilabad District;

b) if so, the money allotted to spend the schemes proposed for their Economic development in Adilabad and their Districts.

c) whether there is any proposal to establish welfare Committees in every District like Gonds Welfare Committee; and

d) if so, when?

గిరిజన సంక్షేమశాఖామంత్రి (శ్రీ సి. హెచ్. శ్యామలరావు):

(ఎ) అవును

(బి) ఈ సంఘం కేవలం సలహా సంఘంగానే వున్నది కాబట్టి, దీనికి ప్రత్యేకంగా నిధులు కేటాయించబడలేదు.

(సి) లేదు.

(డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎ.జి. కృష్ణ : మంత్రిగారు దీనికేమి నిధులు కేటాయించలేదు అన్నారు. ఇప్పుడు డబ్బు కేటాయిస్తారా? ఇది గోండ్ల సంస్థ అన్నారు. అదిలాబాదు జిల్లా గాక, వేరే జిల్లాలలో కూడా ట్రైబ్స్-ఎరుకల మొదలయిన కులాలు వున్నాయి. అదే విధంగా వేరే జిల్లాలలో యీ సంస్థలను ఏర్పాటు చేస్తారా?

శ్రీ సి హెచ్. శ్యామలరావు ; ఇది కేవలం సలహా సంఘం కాబట్టి, దీని కొరకు ప్రత్యేకంగా నిధులు కేటాయించలేదు గాని, ఆదిలాబాదు జిల్లాలోని గోండ్లు తదితర గిరిజనుల అభివృద్ధికొరకు ఇంటిగ్రేటేడ్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ ద్వారా రు. 465, 316 లక్షలు ఖర్చుపెట్టడం జరిగింది. ఇది, ఇంద్రవెల్లి కాల్పుల సంఘటన తరువాత ఒక ప్రత్యేక పరిస్థితిలో కేవలం సలహాసంఘంగా మాత్రమే ఆదిలాబాదులో ఏర్పాటు చేయబడింది. ఇటువంటి సంఘాలు ఇతర జిల్లాలలో అవసరంలేదు. వారి అభివృద్ధికొరకు ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ పనిచేస్తున్నది కాబట్టి ప్రత్యేక సంఘ నియామకం అవసరంలేదని గౌ. సభ్యులకు మనవిజేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : మంత్రిగారు కరెక్టుగా చెప్పినట్లు-ఇంద్రవెల్లి ఫైరింగుతో ఉద్భవించిన పరిస్థితులలో ప్రభుత్వం లోతుగా వెళ్ళి వారి సంక్షేమం కొరకు పెద్ద స్థాయిలో డబ్బు ఖర్చుపెడతామని ముఖ్యమంత్రిగారు ఆ రోజు చెప్పారు. ఆ ప్రకారం ఆదిలాబాదు జిల్లాలో 1981-82 లో గోండ్లు అభివృద్ధి, సంక్షేమం కొరకు ప్రభుత్వం ఖర్చు పెట్టిన డబ్బు ఎంత? ఈ సంక్షేమ సమితి సభ్యులెవరు? ఇది ఇంత వరకు సమావేశమై యిచ్చిన సలహాలేమిటి?

శ్రీ సి.హెచ్. శ్యామలారావు , మొత్తంగా రు. 465, 816 లక్షలు ఖర్చు చేయబడిందని చెప్పాను. అవి-అగ్రికల్చర్ క్రింద–120, 992 లక్షలు, ఇరిగేషన్–89.978 యానిమల్ హజ్బెండ్రి–19.049; ఫిషి కల్చర్–0.500; రూరల్ఎలక్ట్రిఫికేషన్–14.900; డ్రింకింగ్ వాటర్-3 200, ఎడ్యుకేషన్–17.856, మీడియం ఇరిగేషన్-15.50; కోఆపరేషన్-2 443, ఇంక, సలహా సంఘ సభ్యులు-శ్రీ భీమరావు గారు ప్రెసిడెంటు, కలెక్టరు, ఆదిలాబాదు మెంబరు, ఆర్ డి.ఓ; ఆర్మారామ్ లింగ్, ఎక్స్‌సర్‌పంచ్, ఆది రాజేశ్వరరావు, శ్రీమతి జనాబాయి, దామెర, యిట్లా 18 మంది సభ్యులుగా వున్నారు. లిస్టు పెద్దది కావాలంటే చదువుతాను, లేక వెంకయ్యనాయుడు గారికి ఒక కాపీ పంపించమంటే పంపిస్తాను.

శ్రీ వి. అమరసింగ్ (బోత్):- గిరిజనుల అభివృద్ధి కొరకు ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ అన్నారు. ప్రత్యేకంగా గోండ్లు ఎడ్వయిజరీ సంఘం వుండడానికి కారణమేమిటి? అలాగే, ఎరుకల, యానాది, లంబాడ కులాలు కూడా వున్నాయి. వారికి సంబంధించి కూడా ఎడ్వయిజరి సంఘాలు ఏర్పాటు చేస్తారా?

శ్రీ సిహెచ్. శ్యామలరావు:- ఇది పేరుకు మాత్రమే గొండ్ల వెల్‌ఫేర్ కమిటీ ఐనప్పటికి, అక్కడవున్న లంబాడీ ఇతర గిరిజనుల వెల్‌ఫేర్ యాక్టివిటీకి సంబంధించి కూడా నెలకొకసారి రివ్యూచేసి, ఆ జిల్లా అధికారులను తగు చర్యలు తీసుకోవలసినదిగా సలహా యిచ్చే సంఘం, కాబట్టి ఇది కేవలం గోండ్లకి పరిమితమైనది కాదు. అక్కడ వున్న ఇతర గిరిజన తెగల అభివృద్ధి గురించీ సలహా యిచ్చేదని మనవిజేస్తున్నాను,

శ్రీ గౌతు లచ్చన్న (సోమ్‌పేట):- మంత్రిగారు అదిలాబాదులో ఒక ప్రత్యేక పరిస్థితి వున్నది కాబట్టి సలహా సంఘం అన్నారు. ఇటువంటి పరిస్థితులు వచ్చినప్పుడు యీ సంఘాలుపెట్టడం కంటే, యిటువంటి పరిస్థితులు రాకుండా నివారించడానికి, యీ పరిస్థితులు రాకుండా చెయ్యడానికి పెడితే మంచిది కదా. ఇప్పుడు శ్రీకాకుళం జిల్లాలో సీతంపేట ఏజెన్సీ, గుమ్మలక్ష్మిపురం ఏజెన్సీలలో వున్న పరిస్థితులతో ఎక్కడ ఏ పరిస్థితులూపోటీ చెయ్యలేవు. అక్కడ పరిస్థితి చల్లగా వున్నదని పర్వాలేదని వూరుకోకుండా, అక్కడ కూడా, గిరిజనులు వున్నారు. వారికి సంబంధించి కూడా యిటువంటి సంఘాలు వేసి, తగు చర్యలు తీసుకుంటారా, అందులో ప్రతిపక్ష సభ్యులనే వెయ్యనక్కరలేదు. మీ పక్షంవారినే వేసి జాగ్రత్త పడితే మంచిదేమో ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ సిహెచ్. శ్యామల రావు:- లచ్చన్న గారికి ఆ భయం అక్కరలేదు. అటువంటి ప్రమాద పరిస్థితి కాని ప్రత్యేక పరిస్థితి కాని ఇతర జిల్లాలలో వచ్చే అవకాశం లేదు. వచ్చినప్పటికి నిలబడడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అక్కడ ఐటిడిఏ వారు వెల్ఫేరు యాక్టివిటీసు జరిపిస్తున్నారు. కనుక లచ్చన్న గారి ఆందోళన చెందవలసిన అవసరం లేదు.

శ్రీ గౌతు లచ్చన్న:- ఈ ఛాలెంజిని ప్రజలు తీసుకోవలసి ఉంటుందేమో.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

140-A

### SANCTION OF BUS DEPOT AND BUS STATION AT GADWAL TOWN.

S.N.Q.NO. 9962-C : Sri D. K. Samara Simha Reddy: Will the Deputy Chief Minister be pleased to state:

a) Whether it is a fact that a Bus depot and Bus station were sanctioned at Gadwal town in Mahaboobnagar district and foundation stone also was laid;

b) Whether it is a fact that from the original plan of Bus station half the size has been struk off ;

c) If so, by whom and under what authority it was done;

d) Whether it is a fact that the bus station much reduced in its size is being constructed with sub-standard material; and

e) If so, action taken by the Government in this regard?

ఉప ముఖ్యమంత్రి (శ్రీ సి. జగన్నాథరావు)

(ఎ) అవునండీ.

(బి) లేదండి.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(డి) లేదండి

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి : ఎ-కి సమాధానం అవును అన్నారు. బస్సు డిపోకు బస్సు స్టేషనకు ఫౌండేషను వేసినది వాస్తవమే. బి-కి సమాధానంగా ఒరిజినల్ ప్లానులో మార్పులేదన్నారు.

I would request you to ask the Minister to place the plan before the House. If it is not cut to half of its size, I don't want to make any challenge here, I am sure the Minister will correct his mistake. Under what authority that has been done? The Minister has to review his own answer- Regarding (d) I have personally seen the work. Not only myself butall the people in the town have seen The Minister wants to say that the work is absolutely upto the standard

I am sorry to say about the sorry state of affairs. I want the Minister to appoint an Fxpert Committee to go and find out, because officials of arrogance are ruling in the department.

శ్రీ సి. జగన్నాధరావు : ఎ-కి అవును అన్నమాట యదార్థమే. ఒరిజినల్ సగం వరకు కట్ చేసారా అనే విషయం. ఇంతకు ముందు 3100 చ.అ ఉంటే ఇప్పుడు 3222 చ.అ కడుతున్నారనే మాట తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. వారు ఒక పిటిషను ఇచ్చిన మాట యథార్థమే. 9-7-82 న ఇచ్చారు. తరువాత చీఫ్ ఇంజనీరు వెళ్ళి చూచిన తరువాత ప్లాస్టరింగ్, పెయింటింగు సక్రమంగా జరుగలేదని వారు చూచిన తరువాత ఎంతవరకు ఈ కార్యక్రమం చేయడానికి సిద్ధంగా లేరో అంతవరకు బిల్లు పేమెంటు చేయవద్దని ఆదేశంఇవ్వడం జరిగింది. ప్లానును గౌరవ సభ్యులకు కాని తమకు కాని చూపించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. I have no objection. I am prepared to show to your or the hon'ble Member

SRI D.K. SAMARASIMHA REDDY : I still stand by what I have said. Original plan as it was sanctioned has been struck off half of its size. The Minister cannot dispute it. Let him produce the original plan. I want the Minister to come to my rescue. Officials are trying to cover up the mischief that had been done. In one breath the Minister says the bill has been stopped from payment. That itself shows that the work is not done upto the mark. It has not been done upto the standard. In the answer he said nothing is wrong.

అది పడిపోయే పరిస్థితి ఉంటే క్రింది నుంచి గోడకట్టి బాగానే ఉందని చెప్పడం ఇదేమి పద్ధతి? చూసుకోవాలి కదా.

Mr. DEPUTY SPEAKER : He said he would not pass the Bill if the work is not completed.

SRI D. K. SAMARASIMHA REDDY : It is a serious matter involving some lakhs of rupees. Let an Expert Committee be appointed to see how it is done. I am prepared to take the challenge. I will prove every fact that I have said.

శ్రీ సి. జగన్నాధరావు : నేను ఎలాంటి ఛాలెంజి తీసుకోవడానికి సిద్ధంగా లేను. అవసరం లేదు కూడా. ఒరిజినల్ ప్లాను చూపించాలని గౌరవ సభ్యులు అన్నారు. నేను వారికి కాని తమకు కాని ఒరిజినల్ ప్లానును రివైజ్డ్ ప్లానును, 3100 చ.అ, 822 చ.అ. ఉన్న రెండు ప్లానులను, చూపించడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పాను. చూచి సాటిస్‌ఫై కావచ్చునని చెబుతున్నాను. అక్కడ కన్‌స్ట్రక్షన్ జరుగుతోంది. కంప్లీట్

కాలేదు. చీఫ్ ఇంజనీరు వెళ్ళి చూచి వచ్చిన తరువాత ప్లాస్టరింగ్ కాని ఫౌండేషను కాని స్ట్రక్చర్ కాని బాగున్నదని మా స్వయంగా వెళ్ళి చూచిన తరువాత చెప్పిన మాట అని మనవి చేస్తున్నాను. అటువంటి ఆరోపణ ఉంటే ఇంక్వయిరీ చేయించడానికి సిద్ధంగా ఉన్నాను. సమరసింహారెడ్డి గారి వెంబడి వెళ్ళి చూడడానికి సిద్ధంగా ఉన్నానని చెబుతున్నాను.

శ్రీ ఎం. శ్రీనివాసరావు (నాగర్ కర్నూల్) : అక్కడ వర్క్ సబ్ స్టాండర్డ్‌గా ఉందని చాలా మంది చూచి వచ్చి చెప్పిన మాట. నేను కూడా చూచాను దీనిపై సమగ్రమైన విచారణ జరిపించి సక్రమంగా కట్టేట్లు చూస్తారా?

శ్రీ సి జగన్నాధరావు : సబ్-స్టాండర్డం అయితే చీఫ్ ఇంజనీరు గారు వెళ్ళి

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: వారు ఇన్‌స్పెక్ట్ చేస్తారు. వారితోబాటు మీరు వెళ్ళండి.

SRI C. JAGANNADHA RAO : I have no objection. I told through you Sir, that I am prepared to show the original plan and the Plan which was subsequently revised. I am prepared to plac e it be before you.

శ్రీ సి. జగన్నాధరావు : డిపోకై 690 వేలు కేటాయించడం జరిగింది. ఎక్విజిషను ప్రొసిడింగ్సు వల్ల ఈ కార్యక్రమం కొంత ఆలస్యమైనది. 1982 డిసెంబరు వరకు పూర్తి చేస్తామనే మాట మనవిచేస్తున్నాను.

SRI D. SAMARASIMHA REDDY : I am thankful to the Minister that he has expressed his willingness to visit the place and make an inspection of the site. For the first one he has given the answer that for depot also it has been sanctioned. When are they going to take it up?

140 --B

## FILLING UP OF THE VACANT POSTS OF SECONDARY GRADE TEACHERS IN NELLORE DISTRICT.

S. N. Q. No 9960- V : Sarvasri B. Sundara Rami Reddy (Atmakur) and C.V. Sesha Reddy (Sarvepally) :- Will the Minister for Education be pleased to state.

a) The number of vacancies of Secondary Grade and B. E d., teachers in Nellore District Panchayat Samithis wise :

b) Whether there is any proposal to fill up all the vacancies :

c) if so. when ; and

d) if not, the reasons therefor?

శ్రీ ఎన్. ఆళ్వార్‌దాస్ : (ఎ) ప్రస్తుతము, ఖాళీలు లేవు. కాని ఉదయగిరి సమితిలో 2, కోటపంచాయతీ సమితిలో 2, వింజమూరు సమితిలో 1 ఖాళీగా వున్నాయి. జిల్లాపరిషత్తుకు సంబంధించినంత వరకు సెకండరీ గ్రేడ్ 2, బి ఇడి 35 వున్నాయి.

(బి) ఉన్నది.

(సి) పంచాయతి సమితులకు సంబంధించినంతవరకు 2 ఎస్.సి, 3 ఎస్.టి. నెల్లూరు ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజిలో అభ్యర్థులు దొరకలేదు. రూలుప్రకారం 3 రిక్రూట్‌మెంటు ఇయర్స్ ఫిల్ అప్ చేయకుండా వుండాలి. ఇంతలో హైద్రాబాద్‌లోవున్న ఎస్.సి ఎస్ టి. ప్రాంతీయబోధనా కేంద్రానికి కాండిడేట్స్ కోసము వ్రాయటం జరిగింది. వస్తే అప్పాయింట్ చేయడం జరుగుతుంది. లేకపోయినా 3 సంవత్సరాలు రూలు ప్రకారం వుంచవలసి వుంటుంది. జిల్లా పరిషత్తులకు సంబంధించినంత వరకు ఆగస్టు లోపల పూర్తి చేస్తాము.

శ్రీ బి. సుందరరామిరెడ్డి ; మంత్రిగారు సెకండరీ పోస్ట్సు ఖాళీలేవు అంటున్నారు. చాలా విచిత్రముగా వుంది. జిల్లా సెలక్షన్ కమిటీవారు సుమారు 180 సెకండరీ గ్రేడ్ టీచర్స్‌ని సెలక్ట్‌చేశారు. జిల్లా పరిషత్తువారు 40 పోస్టులు ఖాళీగా వున్నాయని 40 మంది సెకండరీ గ్రేడ్ టీచర్స్‌ని సమితులవారిగా అలాట్ చేస్తే సమితులు వారిని అప్పాయింట్ చేసుకొనడంలేదు. అసలు ఖాళీయే లేవని మంత్రిగారు అనడం చాలా విచ్ఛిత్రముగా వుంది. ఎన్ని పోస్టులు ఖాళీ వున్నాయోజిల్లా పరిషత్తులకు తెలియని పరిస్థితి వుంది. ఖాళీలు లేకపోతే సెలక్షన్ కమిటి 180 మందిని ఎందుకు సెలక్ట్ చేయాలనేది పరిశీలన చేయాలి. ఒకవేళ తెలియక చేసినప్పటికి అప్పాయింట్‌మెంట్ ఆర్డరు యివ్వటం లేదు. అందువల్ల మంత్రిగారు కరెక్ట్ ఇన్ఫర్మేషన్ సెలక్ట్ చేసిన 180 మందిని అప్పాయింట్ చేసుకోవాలని కోరుతున్నాను. ఇక టీచర్ ప్యూపుల్ రేషియో 1:30 వుండాలని వుంది. సింగిల్ టీచర్ స్కూల్స్‌లో 150 మంది పిల్లలు వుంటారు. అక్కడ అవసరమైన సెకండరీ గ్రేడ్ పోస్ట్సుని శాంక్షన్ చేయడానికి చర్యలు తీసుకొంటారు.

శ్రీ ఎన్. ఆళ్వార్‌దాస్ : ఇవి రెండు సమస్యలు. 1. శాంక్షన్డ్ పోస్ట్సు ఖాళీగా వున్నాయనే దానికి జవాబు చెప్పాను. లేటెస్ట్ పొజిషన్ ప్రకారం ప్రస్తుతం ఖాళీలు లేవని జవాబు యిచ్చారు. రేషియో అనేది రాష్ట్రమంతటా చేయడం లేదు. అది చేయడానికి వనరులకోసం ప్రయత్నం చేస్తాము. వనరులను సమకూర్చుకొని టీచర్ ప్యూపిల్ రేషియో మెయింటెయిన్ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ సి.వి. శేషారెడ్డి : జిల్లా పరిషత్తు సమితులకు అలాట్‌మెంట్ చేయడం పూర్తి అయినది కాని సదరు ఉపాధ్యాయులకు సమితి అధ్యక్షులు ఈనాటి వరకు ఉద్యోగాలు యివ్వని విషయం వాస్తవమా? ఇప్పటి వరకూ ఖాళీలు వున్న విషయం తెలియదా?

శ్రీ ఎస్. ఆళ్వార్‌దాస్ ; ఖాళీలు భర్తీ చేయడం అంటే యాక్చ్యువల్‌గా ఖాళీలు ఏమీలేవు. అలాంటి యిలాంటి యిబ్బంది ఏమైనా వుండి సమితులకు, జిల్లా పరిషత్తులకు ఏమైనా డిఫరెన్స్ వున్నట్లయితే తప్పకుండా కనుక్కొని రెక్టిఫై చేస్తాను.

శ్రీ పూల సుబ్బయ్య ; ఎస్.టి. వారి ఖాళీలు 2 వున్నాయి అన్నారు. ఎస్.సి ఎస్.టి. పోస్ట్సుకి అభ్యర్థులు దొరకడంలేదు. టీచర్స్ లేకపోతే విద్యార్థుల పరిస్థితి ఏమి కావాలి? పిల్లల చదువు ఏమి కావాలి? వారి విషయం కాదనను కాని వారు వచ్చేవరకు ఇతరులను టెంపరరీగావేసి విద్యాబోధనకు పూనుకోవాలి. లేకపోతే విద్యార్థులు యిబ్బంది పడతారు. మంత్రిగారు దీనిని ఎలా ఆలోచిస్తున్నారు?

శ్రీ ఎస్. ఆళ్వార్‌దాస్ ; గౌరవ సభ్యులు చెప్పినది నిజమే. ఇంతకుముందు అట్లాగే వుండేవి. ఎస్.సి; ఎస్.టి వారి కోసము తగిన ప్రయత్నము చేయడంలేదు. తక్కినవారితో ఫిల్ అప్ చేస్తున్నారనే ఎలిగేషన్ వస్తే వాటిని 3 సంవత్సరాలవరకు ఫిల్ అప్ చేయకూడదని వారికోసమే వేచి వుండాలనే కొత్తరూలు పెట్టడం జరిగింది అది కూడ గౌరవ సభ్యులు చేసిన సూచనమీదనే జరిగింది. మనము చేసేది ఏమీలేదు. 3 సంవత్సరాలకు చదువు లేకుండా ఎట్లా వుండాలి అంటే ఇప్పుడున్న పరిస్థితులలో ఏమీ చేయడానికి వీలులేదు.

శ్రీ ఎస్. వెంకటరత్నం నాయుడు (రాపూర్) ; దీనిని పంచాయత్ రాజ్ మంత్రిగారు చెబితేబాగుండేది. పేనల్ కమిటి లేనప్పుడు కొన్ని సమితులు అప్పాయింట్ చేసుకొన్నారు. ఇప్పుడు ఖాళీలు లేవు అని తెలియచేసి సెలక్ట్ అయిన పేనల్ రద్దు అయిపోయిన తరువాత మరల సెలక్షన్ జరిగే గ్యాప్‌లో మరల సమితుల వారికి యిష్టమువచ్చిన వారిని నియమించుకోవాలనే ప్రయత్నము జరుగుతున్నది. అందువల్ల వారి దగ్గర ఖాళీలులేవు అని చెబుతున్నారు. కొంతమంది ఇప్పుడు ఖాళీలు వున్నాయని చెబుతున్నారు. వెంకటాచలం సమితిలో ఖాళీలు వున్నాయని ఇప్పుడు తెలియచేస్తే ఇంతకు ముందు ఖాళీలు లేవని చెప్పి ఇప్పుడు ఖాళీలు వున్నాయని ఎట్లా వ్రాశారు. ఖాళీలు భర్తీ చేయడం అనేది ఈ మంత్రిగారికి సంబంధించి వుంటే మీరు చేయాలి. లేకపోతే పంచాయతీరాజ్ మంత్రిగారి ద్వారా చేయిస్తారా?

శ్రీ ఎస్. ఆళ్వార్‌దాస్ ; జిల్లా పరిషత్తు ఎడ్యుకేషన్ ఆఫీసరు నిన్న వచ్చి యిచ్చిన ఇన్ఫర్మేషన్ గౌరవ సభ్యులకు చెప్పాను. మరల ఎంక్వయిరీ చేస్తాను. తప్పకుండా ఖాళీలు వుంటే భర్తీ చేయడానికి చూస్తాను

SRI G. SUNDARARAMAIAH (Allur):- Sir, this is an uneducated reply by the Education Minister. He is not educated properly He would have been educated by the Panchayti Raj Department and he takes on himself a clean sheet of having the full knowledge. My dear Sir, let the Minister with draw all his reply, because this is contrary to the facts existing there and let it be referred to the Panchayati Raj Ministry. If he is prepared for that, it is well and good. Otherwise let him own the responsibility of correctness of his statement. I can prove on the floor of this House, that his statement is not correct.

శ్రీ ఎస్. ఆళ్వార్‌దాస్: మంత్రిగారు ప్రోపర్‌గా ప్రిపేర్ అయిగాలేదని గౌరవ సభ్యులు అనడం న్యాయం కాదు. కావలసిన ఇన్ఫర్మేషన్‌అంతా తీసుకువచ్చి యిచ్చాను.

I stand by what I said. I took all the pains and got the correct information as quickly as possible. రైన వచ్చింది రిప్లయి యివ్వలేమ. అంటే దెబ్బలాడి సమాధానం తెచ్చాను. సభ అంటే అంత గౌరవం వుంది కాబట్టి, అందువల్ల సభ్యులు అలా అనడం న్యాయంకాదు. ఏమంత్రి ఏ స్టేటుమెంటు యిచ్చినా వారు ఓన్ చేస్తారు.

శ్రీ కె. పి. సుబ్బారెడ్డి (నెల్లూరు): ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి వుంది ఒక వైపున. మరొకవైపున సెలక్షన్ కమిటీ. ద్వంద్వవిధానము వుంది. 4 సంవత్సరాల క్రితము పాస్‌అయి వున్నవారు కూడ సెలక్షన్ కమిటీ సెలక్షన్‌లో సెలక్ట్ కావడంలేదు. దానివల్ల సీనియర్స్ దెబ్బతింటున్నారు. కాబట్టి ఈ కమిటీలో వున్న లోపాన్ని ఎందుకు సవరించంకూడదు?

శ్రీ ఎస్. ఆళ్వార్‌దాస్ : ప్రత్యేక ప్రశ్న వేయాలి.

SRI G. SUNDARARAMAIAH:- Sir it is a privilege issue and the facts go otherwise.

MR. DY. SPEAKER:- Alright, you give it in writing.

SRI G. SUNDARARAMAIAH :- Yes. I will give it in writing.

10.00 a.m. శ్రీమతి కె. ప్రభావతమ్మ (రాజంపేట):- ఈపోస్టులన్నీ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు శాంక్షన్ చేసినా వీటిని సమితి, జిల్లా పరిషత్తులకు ఎలాట్ చేశారు. కాని ఒక సంవత్సరం క్రిందట శాంక్షన్ అయిన పోస్టులను ఇంతవరకూ ఫిలప్‌చేయకుండా వుండటం, ఎలాట్ చేసిన ఫండ్స్ ఖర్చు కాకుండా వుండటం, పిల్లలకు చదువు లేకుండా వుండటం జరుగుతున్నది కనుక ఈ ఎడ్మినిస్ట్రేషన్‌ను స్ట్రీమ్ లైన్ చేసి శాంక్షన్ అయిన పోస్టులను ఇరవై రోజులలోగా ఫిలప్ చేయటానికి పూనుకుంటారా?

శ్రీ ఎస్. ఆళ్వార్‌దాస్ :- తప్పకుండా చర్య తీసుకుంటాము.

140-C

## STOPPAGE OF THE AID TO PHYSICALLY HANDICAPPED PEOPLE

**S.N Q.NO. 9961-L: Sarvasri A. Laxminarayana (Miryalaguda); M Yerraiah Reddy; Smt. M. Swarajyam (Thungathurithi); Smt G. Dhana Suryavathi and Sri M. Omkar : Will the Minister for Social Welfare be pleased to state:**

**(a) Whether it is a fact that the Govt. have stopped the aid to the Physically Handicapped people after the expiry of the International Physically Handicapped year;**

**(b) Whether it is a fact that although there are certain Finance Corporations or Institutions established for the handicapped people the real assistance has not been rendered; and**

**(c) If so the reasons therefor?**

MINISTER FOR SOCIAL WELFARE (SRI. K. RANGA RAO)

(a) & (b) : No Sir

(c) Does not arise

శ్రీ ఎ. లక్ష్మీనారాయణ :- ఈ సంవత్సరం అంతర్జాతీయ వికలాంగుల మహా సభలు ప్రతి జిల్లాలో జరిగాయి. ఆ సందర్భంలో రిజిష్టరు చేసుకున్న వికలాంగులు వున్నారు. వారికేమైనా సహాయం చేశారా?

శ్రీ కె. రంగారావు:- వికలాంగుల సంవత్సరం ముగిసిన పిమ్మట వికలాంగులకు సహాయం నిలిపివేసిన విషయం వాస్తవమా అంటే దానికి లేదు అని సమాధానం చెప్పాను. వారికి వేరే కార్పొరేషన్ పెట్టాము. కార్యక్రమం జరుగుతున్నది. అవసరమైన

కార్పొరేషన్స్ ద్వారా, ప్రభుత్వాధికారుల ద్వారా నిధుల మేరకు వారికి సహాయం చేస్తూనే వున్నామని మనవిచేస్తున్నాను.

శ్రీమతి డి. ధనసూర్యావతి :- వికలాంగుల సంవత్సరం అన్నారు కాని ఏ సమితి ద్వారా గాని, ఏ గ్రామంలో కాని వారికి సహాయం చేసిన పాపాన పోలేదు. కన్ను లేని వారు. కాళ్లు లేని వారు వున్నారు. ఏ గ్రామంలోనైనా ఒక్కరికైనా ఇచ్చారేమో గుండెమీద చేయి వేసుకొని చెప్పమనండి. నా సమితిలో ఒక్కరికి కూడా ఇవ్వలేదు. అలా ఇవ్వకుండా నిలిపివేసిన డబ్బు ఇప్పుడికైనా ఇప్పిస్తారా?

శ్రీ కె. రంగారావు :- సమితి ద్వారా జరిగే కార్యక్రమం ఇది. సాంఘిక సంక్షేమ అధికారులు ఏర్పాటు చేస్తారు. ఆర్థిక సేవా సహాయ సంస్థలద్వారా నిర్వహించబడుతున్న కార్యక్రమం. వికలాంగులైన వారు నిర్దుష్టంగా, పద్ధతి ప్రకారం అర్జి పెట్టుకుంటే విచారణ జరిపి అర్హత వున్న వారందరకూ దొరకకపోవచ్చు కాని చాలామందికి దొరుకుతుంది. గత సంవత్సరం 60 లక్షల మార్జినల్ మని ఇవ్వడం, ఎకనామిక్ సపోర్ట్ ప్రోగ్రాం క్రింద ఇవ్వడం జరిగింది. కాళ్లు పోయిన వారికి కాళ్లు, చదువుకొనేవారికి సైకిళ్ళు ఇచ్చే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. పదిరోజుల క్రితమే నేను 2500 రూపాయల విలువ చేసే సైకిళ్ళు అయిదు మహబూబ్‌నగర్ జిల్లాలో స్వయంగా అయిదుగురికి పంచడం జరిగింది. ఇది కంటిన్యూయస్ ప్రోసెస్. బడ్జెటులో కేటాయింపు బట్టి సహాయం చేయడం జరుగుతుంది. అందరకూ ఒకేసారి సహాయం చేయడం సాధ్యపడదు.

శ్రీ గౌతు లచ్చన్న :- గ్రాంట్సు నిలుపుదల జరగలేదని మంత్రిగారు అన్నారు. గత సంవత్సరం ఎంతమందికి ఇచ్చారు? ఎంత డబ్బు కేటాయించారు? గత సంవత్సరం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి ఎంతమందికి ఇచ్చారో లెక్కలు చెప్పండి.

శ్రీ కె రంగారావు : గత సంవత్సరం ఈస్ట్ గోదావరి జిల్లాలో 5 వేలు ఖర్చు పెట్టడం జరిగింది. ఎకనమిక్ సపోర్ట్ ప్రోగ్రాం క్రింద లోన్స్ కాని, మార్జినల్ మనీగా గాని బ్యాంక్స్ ద్వారా, సబ్సిడీ రూపంలో ఇవ్వడం జరిగింది. వెస్ట్ గోదావరి జిల్లాలో దాదాపు 80 వేల రూపాయలు ఇవ్వటం జరిగింది. ప్రతి జిల్లాకు పదివేలో, ఇరవై వేలో, ముప్పయి వేలో ఇలా ఇవ్వడం జరిగింది. అవసరమైనవారు అది పెట్టుకుంటే అధికారులు ఐడింటిఫైచేసి, అర్హత గలవారికి సహాయం చేయటం జరిగింది. ప్రతి జిల్లాలో ఎంతమందికి ఎంతెంత ఇచ్చారనే వివరాలు ప్రస్తుతం నా దగ్గర లేవు. కావాలంటే లచ్చన్నగారికి తరువాత అందచేస్తాను.

శ్రీ ఎ. వాసుదేవరావు (కోదాడ) : వికలాంగులకు సంబంధించి రాష్ట్ర వ్యాపితంగా ఏ ఏ కార్యక్రమాలు చేపడుతున్నారు. వాటి ప్రోగ్రెస్ ఏ విధంగా వున్నది.

ఇంకా చేయవలసిన కార్యక్రమాలు ఏమిటి అనే విషయాలపై సమగ్రమైన నివేదిక సభ ముందు వుంచుతారా?

శ్రీ కె. రంగారావు : తప్పకుండా వారి సలహా పాటిస్తాము.

శ్రీ బి. సురేందర్‌రావు : ఈ కార్యక్రమాలు అమలు జరుగుతున్న తీరులో కొంత అనుమానాలు వున్నమాట వాస్తవమే. కేవలం ఆఫీసర్ల మీద ఆధార పడకుండా శాసనసభ్యులను ఇన్‌వాల్వ్ చేసి వారి సహకారం కూడా తీసుకుంటారా?

శ్రీ కె. రంగారావు : శాసన సభ్యులు కాని, పార్లమెంటు సభ్యులు కాని ఎవరు సలహా ఇచ్చినా స్వీకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

శ్రీ పి. రామచంద్రయ్య (బూర్గం పహాడ్) ; అన్ని జిల్లాలలో ఎంతమందికి సహాయం అందచేశారో ఆ వివరాలన్నీ అందచేస్తారా?

శ్రీ కె రంగారావు : అన్ని జిల్లాలకు ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. వారి అవసరాలను బట్టి ఒకచోట ఎక్కువ, ఒకచోట తక్కువ ఇచ్చివుండ వచ్చు. ఇది ఒక్క జిల్లాకే పరిమితమైనది కాదు. అర్హత గలవారు ఎక్కడ వున్నా అందజేయడం జరుగుతుంది.

శ్రీ ఉ. మునుస్వామి : ఓల్డేజ్ పెన్షన్ మాదిరిగా వీరికి కూడా లమ్‌సమ్‌గా ఇస్తున్న కేసులు వున్నాయా?

శ్రీ కె. రంగావు: ఓల్డేజ్ పెన్షన్స్ మాదిరిగా వికలాంగులకు కూడా ఇవ్వాలని నిర్ణయం ప్రభుత్వంతీసుకుంది ఈ సంవత్సరం బడ్జెటులో కేటాయింపుజరుగుతుంది. వారి కోసం ట్రయినింగ్ సెంటర్స్, వారికోసం ప్రత్యేకంగా హైదరాబాదులో ఒక ప్రెస్ కొరకు సుమారు 6 లక్షల రూపాయలు కేటాయించడం కూడా జరిగింది. విదేశాల నుండి మిషన్ తెప్పించడానికి ఆర్డర్ బుక్ చేయడం జరిగింది. టైలరింగ్, ఇంజనీరింగ్ మొద లైనవాటిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ వి.బి. తిరుమలయ్య (వికారాబాద్): అవసరమైన వారందరకూ సహాయం చేస్తామని మంత్రిగారు చెబుతున్నారు. మా వద్ద 60 మంది వుంటే పది మందికే ఇస్తు న్నారు. మిగిలిన 50 మంది ఏమి కావాలి? మాకెందుకు ఇవ్వడం లేదని మమ్మల్ని బాధ పెడుతున్నారు. కనుక వారందరకూ వచ్చేట్లు చూస్తారా?

శ్రీ కె. రంగారావు : అధ్యక్షా, గౌరవసభ్యురాలు శ్రీమతి ధన సూర్యావతి గారు అసలు ఎక్కడా జరుగలేదని చెప్పారు. కాని పాపం గౌరవ సభ్యులు తిరుమలయ్య గారు కొంతమందికి యిచ్చారని చెప్పారు. అందరికి ఒకేసారి సహాయం అందించడం మాత్రం సాధ్యంకాదు. కాని వారికి కూడ యీ సంవత్సరం కోరిన విధంగా సహాయం చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. కొంతమందికి యిచ్చి కొంతమందికి యివ్వక పోవడం వల్ల యివ్వనివారు ఆందోళన చెందడం సహజం. ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరుగుతారు. ప్రభుత్వం వారికి కూడా సహాయం చేయడానికి ఆలోచన చేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. సుబ్బయ్య ; బి. సి నమాధానం యిస్తూ ఫైనాన్స్ కార్పొరేషన్ను ద్వారా సహాయం చేస్తున్నారన్నారు. నా అనుభవం, బి.సి. ఫైనాన్స్ కార్పొరేషను వద్దకు పోతే వారు స్టేటు బ్యాంకు ఆఫ్ యిండియా వారికి రెఫరు చేశారు, గ్యారంటీ లేనిదే మేము యివ్వడానికి లేదని వారు అన్నారు. అందువల్ల ప్రభుత్వమే గ్యారంటీ యిచ్చి ఫిజికల్ హ్యాండ్‌కాప్ వారికి లోన్సు అందించే ఎక్నామిక్ ప్రోగ్రామ్‌కు తోడ్పడుతారా? నేను స్వయంగా బి.సి కార్పొరేషను వద్దకు తీసుకువెడితే స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా మార్కాపురముకు గైడు చేశారు. వారేమో గ్యారంటీ యిస్తే తప్ప యివ్వము అన్నారు. అందుకని ప్రభుత్వమే గ్యారంటీ యిచ్చి ఆ స్కీమ్సు అమలు జరిగేట్లు చూస్తారా?

శ్రీ యం. వెంకయ్యనాయుడు ; ఫిజికల్లీ హ్యాండ్‌కాప్డ్ అంటే నిర్వచనం ఏమిటి? ఒక కన్ను పోయి యింకొక కన్ను వుంటే ఫిజికల్లీ హ్యాండ్‌కాప్డ్ కాదని అధి కారులు వారి అప్లికేషన్స్ తీసుకోడానికి నిరాకరిస్తున్నారు. ఒక కన్నుపోవడం ఫిజికలీ హ్యాండ్‌కాప్డ్ అవునా కాదా? మెంటల్లీ హ్యాండ్‌కాప్డ్ పర్సన్సుకు యీసహాయం అందిస్తారా

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు ; ఫిజికల్లీ హ్యాండ్‌కాప్స్‌లో మెంటలీ రిటార్డెడ్ పర్సన్స్ వుంటున్నారు. వారికి రాజ్‌భవన్ రోడ్‌లో ఒక యినిస్టిట్యూట్ వుంది. అక్కడ చిల్డ్రెన్స్ చదువుకుంటున్నారు. వారికి ఏ సహాయం చేయడంలేదు. స్కాలర్ షిప్స్ యివ్వడంలేదు. దానిని కూడా మంత్రిగారు దృష్టిలో పెట్టుకుని ఏదైనా సహాయం చేస్తారా?

శ్రీ బి. నిరంజన్‌రావు (మల్లీశ్వరం) : వికలాంగులు అనేదానిలో కుష్టు వ్యాధిపీడితులు వస్తారా?

శ్రీ యం. ఆదెయ్య (పాయకరావుపేట) : రాష్ట్రములో ఎంతమంది విక లాంగులు వున్నారని తేలింది? వారిలో ఎంతమందికి ఉపకార వేతనాలు కల్పించడం జరిగింది. అందరికి కలుగజేయడానికి ఎంత డబ్బు కావాలో తెలియజేస్తారా?

శ్రీ కె రంగారావు : గౌరవసభ్యులు సుబ్బారెడ్డిగారు చెప్పిన విషయం ప్రభుత్వం యిప్పటికే ఆలోచన చేస్తుంది. ఫిజికల్లీ హ్యాండికాప్డ్ వారంతట వారు గ్యారంటీ తెచ్చుకోవడం సాధ్యంకాదు గనుక కార్పొరేషన్ ద్వారా గ్యారంటి యిచ్చి సహాయం అందించాలనే విషయం భవిష్యత్తులో అమలు జరుపుతామని మనవిచేస్తున్నాను. వెంకయ్య నాయుడుగారు ఫిజికల్లీ హ్యాండ్‌కాప్డ్ డిఫినేషన్ ఏమిటి అని అడిగారు గతములో రెండు కాళ్ళు, రెండు చేతులు లేనివారిని ఫిజికల్లీ హ్యాండ్‌కాప్ అని ఒక జి. ఓ. యిష్యూ చేయడం జరిగింది. అది పునరాలోచన చేసి ఏదైనా పని చేసుకోలేకపోతారో, నడవ లేకపోతారో కాళ్ళతో, అటువంటి వారికి సహాయం అందించాలి. ఏదైతే కండ్లతో చూడ లేకపోతారో వారికి సహాయం చేయాలని, అదేవిధంగా గౌరవనీయ వెంకటరత్నంగారు మెంటల్లీ రిటార్డెడ్ పర్సన్స్‌కు కూడ ఆర్థికంగా సహాయం చేయాలి. వారికి ఏదైనా వైద్య సౌకర్యం కలిగించడానికి ఆలోచన చేయాలని ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. వారికి కూడ సహాయం చెయ్యడం జరిగింది. పెద్దలు నిరంజనరావుగారు చెప్పినట్లుగా లెప్రసీ పేషంట్సును ఫిజికల్లీ హ్యాండికాప్డ్ క్రింద ట్రీట్ చేస్తున్నాము. వారికి ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ యిచ్చే విషయములో కాళ్ళు చేతులుపోతే సహాయం చేసే విషయములో యివ్వ డానికి కొంత డబ్బు కేటాయించి వారికి చెప్పులు సప్లయిచేసే విషయం ఆలోచించి అది అమలు జరుపుతున్నాము. ఆదెయ్యగారు అడిగిన విషయం సెపరేట్ క్వశ్చన్ వేస్తే ఆ వివరాలు తప్పకుండా సేకరించి సమాధానం చెబుతానని మనవి చేస్తున్నాను.

## BUSINESS OF THE HOUSE

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (వెంకటగిరి) : పాయింటు ఆఫ్ ఆర్డరు సర్ ఈరోజుకు ఒక 329 పోస్ట్ చేసి వున్నారు. ఉన్నట్లుండి మంత్రిగారు విదేశాలకు వెళ్ళా రని ఈరోజు రారని మాకు తెలిపినారు. విదేశాలకు ఒకమంత్రిపోతే బదులుగా యింకొక మంత్రిగారికి పోర్టుఫోలియోను అప్పచెప్పాలి ఇది సివిలు సప్లయిస్‌కు సంబంధించింది కాదు. సిమెంటు డిస్ట్రిబ్యూషను సమస్య. దానిగురించి చెప్పవలసింది బాగారెడ్డిగారు, మేజరు యిండస్ట్రీస్ మంత్రి.

మిస్టరు డిప్యూటి స్పీకరు : చనుమోలు వెంకటరావుగారిని డిప్యూటైజ్ చేశారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి: సిమెంటు వ్యవహారం బాగారెడ్డిగారికి సబ్జెక్ట్. బాగారెడ్డిగారికి క్షుణ్ణంగా తెలుసు. మంత్రిగారు విదేశాలకు పోయినందున 329 ఇండెఫి నెట్‌గా పోస్ట్‌పోన్ చేసినట్లు మాకు జవాబు. పైగా యీ నోటీసుకు ప్రసిడెంటు రావాలని తమరు రూలింగు యిస్తే 8 వరకు డ్యామేజ్ అయిందని రిప్లయి వచ్చింది. యిండిఫినెటుగా

పోస్టుపోన్ చేసినట్లుగా నాకు నోటీసు వచ్చింది తమరు రూలింగు యిచ్చారు నా నోటీస్‌ను కొట్టివేశారు. తరువాత ఆపోజిషనువారు యిచ్చిన నోటీసును అడ్మిట్ చేశారు. నాపేరును ఆఖరుకు ట్యాగాన్ చేశారు. ఒక ప్రిసిడెంటు వస్తుందని మీరు రూలింగు యిచ్చారు. 8 నాడు అని ఎందుకు వచ్చింది.

మిస్టరు డిప్యూటి స్పీకరు : నెక్స్టు నోటీసు వేసినప్పుడు మొదట మీపేరు వస్తుంది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి : మంత్రిగారు విదేశాలకుపోతే యిండిఫినెటుగా పోస్టుపోన్ చేయడమేనా? సబ్జెక్టులన్నీ వాయిదా పడాలా? తమరు రూలింగు యివ్వండి యిది సివిల్ సప్లయిస్ విషయంకాదు. సిమెంటు వ్యవహారం, బాగారెడ్డిగారు చెబుతారు. వారు చెప్పగలిగిన స్థితిలో వున్నారు.

మిస్టరు డిప్యూటి స్పీకరు : మంత్రిగారు చెబుతానంటే నాకు అభ్యంతరం లేదు.

## MATTERS UNDER RULE 329

re : Distribution of cement.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి : అధ్యక్షా, సిమెంటు ధర విపరీతంగా పెరిగిపోయింది. యిష్టం వచ్చినట్లు అమ్ముకోవచ్చునే రకంగా నడుస్తూ వుంది. అసలు కంట్రోలు ధర వుందా? ఎంతకైనా అమ్ముకోవచ్చా? ఆకాశం ఎత్తున పెరిగిపోయిన ధరను కంట్రోలు చేయడానికి మనకు అధికారం లేదా? ఇండస్ట్రియలిస్టులకు మీరు కోటాలు, పర్మిట్సు యిచ్చారు. కొంత మంది తెచ్చుకున్నారు, కొంత మంది తెచ్చుకోలేని పరిస్థితిలో వుండగా, పర్మిట్లు అన్ని వున్నట్లుండి డీ కంట్రోలు అయిన తరువాత క్యాన్సలు అయినవి. వారికి ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదు. వారు ఐ.డి సి. కొలాబొరేషనుతో యిండస్ట్రీస్ కడుతున్నారు, ఎస్. ఎస్. ఐ. డి. సి. కొలాబొరేషనుతో కడుతున్నారు. ఎస్. ఎఫ్. సి. నుండి లోన్సు తీసుకొని కడుతున్నారు. ఇప్పుడు వారి ఎస్టిమేట్సు బూస్టప్ అయిపోయినవి, వారి గతి ఏమిటి? ఎస్. ఎస్. ఐ. వారు యిస్తారా? ఎస్. ఎస్. ఐ. డి. సి. వారు ఆదుకుంటారా? వారి పరిస్థితి అయోమయ పరిస్థితి గాకుండా ఏ విధంగా చూస్తారు? సిమెంటు పంపిణీ విధానం గురించి పూర్తిగా ఒక ప్రకటన చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు : అధ్యక్షా, మిత్రులు శ్రీ శ్రీనివాసులురెడ్డి గారు చెప్పినట్లు సిమెంటు డిస్ట్రిబ్యూషనుకు ఏ విధానం అమలులో ఉందో ఎవరికి

అర్థం కాకుండా ఉంది. శాసన సభ్యులమైన మాకే అర్థం కావడం లేదు. ఇక గ్రామీణ ప్రజలకు ఏమి అర్థం అవుతుంది. ఆ విధానమేమిటో మంత్రిగారు తెలియజేయాలని మనవి చేస్తున్నాను. 80 గజాల లోపల కట్టడాలు కట్టి వారికి గవర్నమెంటు ఏజన్సీ ద్వారా కంట్రోలు రేటుకు ఇస్తామని ఇదివరకు చెప్పారు. పోయిన క్వార్టరులో ఒక్క సిమెంటు బస్తా ఎవరికి ఇచ్చినట్లు లేదు. అప్లికేషన్సు పెట్టినవారు ఆఫీసు చుట్టూ తిరిగి తిరిగి వేసారిపోయారు. చిన్న చిన్న ఇళ్ళను రిపేరు చేసుకునేవారికి, చిన్న చిన్న ఇళ్లు కట్టుకునేవారికి సిమెంటు ఇవ్వకపోతే ప్రయోజనమేమిటి? మీరు పంపిణీ విధానం ఎందుకు చేబట్టారు? మా జిల్లాలో గవర్నమెంటు వర్క్సుకు సిమెంటు ఇస్తామని కలెక్టరు గారు చెప్పారు. గవర్నమెంటు వర్క్సుకు 70%, 80% వాడుకున్నా మిగిలిన 20% చిన్న చిన్న వారికి అయినా ఇచ్చేట్లు ఉండాలి. వారు ఓపెన్ మార్కెట్లో మీరు నిర్ణయించిన రేటుకు కొనలేరు. ప్రభుత్వం వారిని ఆదుకోకుండా ఉండడం భావ్యమా? ఈ విధానం అవలంభించక ముందు కలెక్టరు, జాయింటు కలెక్టరు కొన్ని పర్మిట్సు ఇచ్చి ఉన్నారు. అవి ఇన్‌వాలిడ్ అని ఆపివేస్తారు. ఇప్పుడు వాటిని ఆనర్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా లేదా? ఇప్పుడు ఓపెన్ మార్కెట్లో సిమెంటు రేటు ఎంత? ప్రభుత్వం యొక్క రేటు ఎంత? సిమెంటు డీలర్సు ఎవరినుంచి సిమెంటు తీసుకొని వెళుతున్నారు? ఆ డీలర్సు ఏ రేటుకు ఏ విధంగా అమ్మాలో కూడా తెలియజేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : అధ్యక్షా, సిమెంటు పంపిణీలో లెవీ, నాన్ లెవీ అనే ద్వంద్వ విధానం వచ్చింది. 2/3వ వంతు నాన్ లెవి క్రింద 1/3 లెవి క్రింద వస్తుందని చెప్పారు. ఈ 2/3 సిమెంటు ఎక్కడికి పోయిందో తెలియడం లేదు. 1/3 మాత్రం కనిపిస్తున్నది. నల్గొండ జిల్లాకు క్వార్టరుకు 10 వేల టన్నుల సిమెంటు వచ్చేది. ఇది మానివేసి 6 మాసాల తరువాత 6 వేల టన్నులు ఇచ్చారు. అది గవర్నమెంటు వర్క్సుకు మాత్రమే ఇస్తాము ప్రయివేటు వర్క్సుకు ఇవ్వడంలేదని అన్నారు. చిన్న చిన్న ఇళ్ళు కట్టుకునేవారికి కూడా ఇవ్వడం లేదు. వ్యవసాయ అవసరాలకు కాలువకు గట్టు కట్టుకుందామన్నా మరే పని అయినా చేసుకుందామన్నా, 3, 4 బస్తాలు 60 రూపాయల చొప్పున బజారులో కనుక్కోవలసినపరిస్థితి ఉంది. ఎప్పుడు బలహీన వర్గాల కొసమే ఈ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పి మీరు వారికి ఇవ్వడం లేదు. ఇదేనా మీ విధానం? మన రాష్ట్రంలో మొత్తం ఉత్పత్తి అవుతున్నది ఎంత? దానిని అజమాయిషి చేసేది ఎవరు? ఆ 2/3వ వంతు నాన్‌లెవీకిపోతుందా లేక మొత్తం అంతా నాన్‌లెవీ క్రింద పోతున్నదా? అసలు మీ పాలసీఏమిటో ప్రకటిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య : అధ్యక్షా, ఇందులో వైట్ మార్కెట్ అని గవర్నమెంటు రేటు అని రెండు రకాలు ఉన్నాయి. వైట్ మార్కెట్‌లో ఎంతైనా సిమెంటు

లభిస్తున్నది కాని గవర్నమెంటు రేటుకు ఎక్కడ దొరకడం లేదు. ఇదివరకు శాసన సభ్యులతో తాలూకా కమిటీలు ఉండేవి. మేము అందులో చెప్పే అవకాశం ఉండేది. ఇప్పుడు ఆ కమిటీలు లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో సిమెంటు దొరకకుండా పోతున్నది. ఈ సిమెంటు లేకపోవడం వల్ల కార్మికులు వృత్తి కోల్పోయారు. పనులు లేకుండా ఉన్నారు. కనుక తప్పకుండా సిమెంటు పంపిణీ విధానం ఏమిటో చెప్పి పేదవారికి సిమెంటు అందేట్లు చూడండి. ఉన్నవారు ఎంత రేటైనా వైట్ మార్కెట్లో కార్మికుల కట్టడాలకు సిమెంటు వచ్చేట్లు చూడండి. దీనికి వెరిఫికేషను ఉండాలి. అవ్వయి ఉంచే రిప్లయి లేకుండా ఉంది.

శ్రీ కొరటాల సత్యనారాయణ : అధ్యక్షా, ప్రభుత్వం ద్వంద్వ విధానాన్ని ప్రవేశ పెట్టింది. ఉత్పత్తిలో లెవి 2 వంతులు ఇవ్వాలి. ఈనాడు సిమెంటు ఉత్పత్తి పెరిగింది. ఫిబ్రవరిలో అంతకు ముందు ఉన్న సిమెంటు విధానం రద్దు అయింది. మా జిల్లాలో గత ఏప్రిల్ నుంచి జూన్ వరకు 7,800 టన్నులు వస్తే ఈసారి 2400 టన్నులు మాత్రమే ఇచ్చారు. మనకు 2 వంతులు ఇవ్వవలసి ఉండగా తక్కువ వస్తున్నది. మిగిలినదంతా సిమెంటు మిల్ యజమానులు ఫ్రీ మార్కెట్‌లో అమ్ముకొంటున్నారు. ప్రభుత్వం మాత్రం ఇళ్ళు అప్పగించి చూస్తున్నది ఏ విధమైన చర్యలు తీసుకోలేదు. ఫిబ్రవరిలో ఆర్డర్సు వస్తే ఇప్పుడు ఆగస్టులో ఉన్నాము. 3వ క్వార్టరులో ఉన్నాము. గత సంవత్సరం ఎంత వచ్చింది, ఈ సంవత్సరం ఎంత రావాలి, అది అంతా ఇప్పటివరకు ఎందుకు రాలేదు? చిన్నచిన్న ఇళ్ళు కట్టుకునే వారి ఇబ్బందుల గురించి గౌరవసభ్యులు ఇంతకుముందు చెప్పారు. పంచాయతీ రాజ్ వర్క్సు-స్కూలు బిల్డింగ్సు రిపేర్సు మొదలైనవన్నీ ఆగిపోయాయి. వారు ఇబ్బంది పడుతున్నారు. ఇళ్ళు కట్టుకునేవారు మధ్యలో ఆపివేయడం జరిగింది. ప్రభుత్వం లెవీ కోటా ఎంత? గత సంవత్సరం, ఈ సంవత్సరం ఉత్పత్తి ఎంత, క్వార్టరుకు ఎంత రావాలి, ఎంత వచ్చింది, మీరు ఏవిధంగా పంపిణీ చేస్తున్నారు అని చెబితే ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నారు.

శ్రీ కె. వెంకటరామయ్య (గుత్తి): అధ్యక్షా, సిమెంటు పంపిణీ విషయంలో చాలా అవకతవకలు జరిగి ప్రజలంతా చాలా బాధ పడుతున్నారు. ఒక యూనిఫారం పాలసీ అంటూ లేదు. రేటు విపరీతంగా పెరిగిపోయింది. అనంతపురం జిల్లాలో మీటింగు జరిగినప్పుడు నేను చెప్పగా కలెక్టరు, జాయింటు కలెక్టరు కమిటీలో ఎలాంటి చర్య తీసుకోకుండా తమ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు. మనకు ప్రొడక్షను ఎంత ఉంది, మనం ఏవిధంగా రేట్సు చేస్తున్నాము, హెచ్చు రేట్సు ఎందుకు వస్తున్నాయి, రెండు రకాల రేట్సు ఎందుకు ఉన్నాయి అనే విషయం గురించి మంత్రిగారు చెబితే బాగుంటుంది. ఇదివరకు బస్తా సిమెంటు రేటు 38 రు. లుఅన్నారు. ఇప్పుడు 60 రు.లు అంటున్నారు.

ఈ విధంగా ఎందుకు ఉంది? ట్రాన్స్‌పోర్టు ఛార్జెస్ పెరిగాయా? డిస్ట్రిబ్యూషను విషయంలో ఒక విషయం గమనించవలసి ఉంటుంది సర్కారు వారిని రాయలసీమలో తీసుకోమంటున్నాడు. ఎక్కడైతే సిమెంటు ప్రొడ్యూస్ అవుతున్నదో ఆ ఏరియాలోని వారికి అక్కడే ఇస్తే ట్రాన్స్‌పోర్టు ఛార్జెస్ తగ్గుతాయి నూటికి 80 మంది ప్రజలు గ్రామాలలోనే నివశిస్తున్నారు. వారికి ఒక్క బస్తా సిమెంటు కూడా లభ్యం కావడం లేదు.
10_30 a. m. కాబట్టి వాళ్ళకు సెక్యూరిటీ దొరికేలాగ మనం చేయాలి. రేటు విషయంలో యూనిఫారమ్ రేటు గవర్నమెంటు అయినా సరే గవర్నమెంటు వర్క్స్ గాని, ఇండస్ట్రీస్‌గాని ప్రయివేటుగాని ఎవరైనా సరే యూనిఫారమ్ రేటు ఉండాలి. అది చేయమని కోరుతున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి (శ్యామ్‌పేట) :_ అధ్యక్షా, ఈ సిమెంటు పాలసీలో అసలు వ్యవసాయ బావులకు కూడా ఇచ్చే జి. ఓ. వెళ్ళలేదు. 15 పర్సెంటు అన్నారు; రిపేర్సుకి, 20 పర్సెంటు పంచాయతీ రాజ్ వర్క్సుకి అన్నారు. బావుల గురించి అసలు పట్టించుకోలేదు. బాగారెడ్డి మంత్రిగారికి తెలియదా బావులకు రింగులు సిమెంటుతో పోస్తారని. తెలుసు, మరి అయినా క్రింది వారు ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు వారు అగ్రికల్చర్ లాండు గురించి ఏమి ఆలోచించినట్లు లేదు. సరే ద్వంద మార్కెట్ విధానము జరుగుతున్నది అన్నది స్పష్టంగా తెలుసు. అయినా ఈ ప్రభుత్వము ఏమి చేయలేదను కోండి. ఎందుకంటే తీసుకున్నవారు పైన ఉన్నారు. ఇందిరాగాంధి వారు పెద్ద పెద్ద వారు. పాలసీ డెసిషన్ వాళ్ళది. డబ్బు తీసుకునేది వారు. కాబట్టి ఫస్టు క్వార్టరులో అసలు లెవీ సిమెంటు అనేది మార్కెట్ లోనికి రాలేదు. జనవరి, ఫిబ్రవరి మార్చి ఈ మూడు మాసాలు మాత్రం నాన్ లెవీ సిమెంటు బజారులోనికి వచ్చింది. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన చందాలు సంపూర్ణంగా పూర్తి అయ్యేవరకు లెవీ సిమెంటు బజారులోనికి రాలేదు. లెవీ సిమెంటు మచ్చుకి కూడా మందులోనికి కూడా కనపడకుండా పోయింది. ఈ ప్రభుత్వం ఏదైనా గవర్నమెంటుకి రికమెండు చేయవలసిందే తప్ప వీరు తీసుకునేది ఏమీ లేదు. కాని ఇప్పుడు చేసే జి. ఓ. లో వ్యవసాయ పంపుసెట్లకు ఇచ్చేందుకు 15 పర్సెంటో 20 పర్సెంటో కేటాయించాలని మాత్రం మంత్రిగారిని కోరుతున్నాను. ఈ విషయంలో వరంగల్ డిస్ట్రిక్టు ఎడ్వయిజరీ కమిటీలో రికమెండు చేయడం కూడా జరిగింది. బహుశ అది వీరికి చేరే ఉంటుంది. చేరినా చేరక పోయినా 15 పర్సెంటు గాని 20 పర్సెంటుగాని కంపల్‌సరీగా వ్యవసాయ బావులకు ఇవ్వడానికి ఆదేశాలు ఇవ్వాలని చెప్పి మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి:_ అధ్యక్షా, భారత ప్రభుత్వం ప్రకటించిన క్రొత్త సిమెంటు పంపిణీ పథకం క్రింద ప్రస్తుతం ఉన్న సిమెంటు ఫ్యాక్టరీలు తమ స్థాపక శక్తిలో 66.6 శాతము వరకు లెవీ సిమెంటుగా కంట్రోలు ధరకే అమ్మడం చేయాలి.

అధికంగా ఉత్పత్తి చేయబడిన లెవీ సిమెంటును ఏ విధమైన ధర పంపిణీ నియంత్రణ కాకుండా వారు ఫ్రీగా మార్కెట్‌లో అమ్ముతారు. అది 1-8-2-1982 నుంచి అమలు లోనికి వచ్చింది. 1-1-1982 తరువాత వాణిజ్య సంబంధమైన ఉత్పత్తి ఆరంభించి క్రొత్త ఫ్యాక్టరీలను గుర్తింపు పొందిన ఉన్న సిక్ యూనిట్లకు తమ స్థాపిత శక్తిలో 50 శాతము లెవీ సిమెంటుకి ఇవ్వమని కోరడం జరగుతుంది. మిని సిమెంటుప్లాంటులు పూర్తిగా ధర పంపిణీ నియంత్రణ లేకుండా ఉండాలి. గతంలో తీసుకున్న దానిని గ్రామీణ ప్రాంతాలు, కొండ రాష్ట్రాలలో, గుర్తింపబడిన కొండ ప్రాంతాలలో అభివృద్ధి పరచడానికి గల అవసరాలను రాష్ట్ర యూనియన్ టెరిటరీల జనాభాలను లెక్కలోనికి తీసుకుని అంతర్ రాష్ట్ర సిమెంటు కేటాయింపులు చేయడం జరుగుతున్నదని భారత ప్రభుత్వం స్పష్టీకరించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము 2/82, 3/82 ఒక్కొక్క త్రైమాసానికి 1, 19, 900 మెట్రిక్ టన్నులు లెవీ సిమెంటును కేటాయించింది. అందులో నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖకు కేటాయించిన పరిమాణం మినహాయించ బడింది. దానిని కేంద్ర కోటానుంచి కొత్త ఢిల్లీలోని భారతీయ సిమెంటు కంట్రోలర్ నేరుగా కేటాయించారు. 1982 ఆంధ్రప్రదేశ్ లెవీ సిమెంటు పంపిణీ ధర నిబంధనల క్రింద ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరా సంస్థను లెవీ సిమెంటును పంపిణీ చేయడం కోసం డీలరుగా నియమించింది. తారతమ్య ప్రాధాన్యతను పరిశీలన లోనికి తీసుకుని ఈ క్రింది విధముగా మూడు వర్గాల మధ్య పరిమాణమైన పంపిణీని రూపొందించింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి:-

ఆర్.సి. కేటగిరి———72,000
పౌర విక్రయ వర్గం. 35,000
ఓ.ఆర్.సి కేటగిరి. ——12,900

1982 లో రెండవ త్రైమాసికపు పౌర విక్రయం క్రింద 35,000 మెట్రిక్ టన్నులు కేటాయించ బడగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరా కార్పొరేషన్ లిమిటెడ్ ఇంత వరకు 28, 600 మెట్రిక్ టన్నులు తీసుకుంది. ఇంకో 6, 450 టన్నులు మిగిలింది. ఇందులో వెయ్యి మెట్రిక్ టన్నులను 82 ఆగస్టు 4 వ తేదీలోనే తీసుకోవలని ఉంటుంది. మిగతా పరిమాణాలు అన్ని 22-9-82 లోగా తీసుకోవాలి. ఫ్యాక్టరీల నుంచి విలువలను తీసుకోవడం కోసం మద్రాసులోని ఆర్.సి.సి. ఇచ్చిన అధికారం 3 1/2 మాసాలవరకే చెల్లుబడిలో ఉండడంచేత మిగతా 6,440 మెట్రిక్ టన్నుల పరిమాణాన్ని 20-8-1982 లోగా తీసుకోడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. గిరాకీతో పోల్చి చూస్తే లెవీ సిమెంటు విషయంలో చేసిన కేటాయింపు చాల తక్కువ. ప్రతి మూడు మాసాలకు దాదాపు 8.5 లక్షల టన్నులు కావలసి ఉండగా భారత ప్రభుత్వం రాష్ట్రానికి ఒక లక్ష 20 వేల టన్నుల సిమెంటు మాత్రము కేటాయించింది.

ఫలితంగా గిరాకి ఎక్కువగా ఉన్నప్పటికి మూడువర్గాల క్రింద సిమెంటు తక్కువగా సరఫరా చేయడం తప్పలేదు భారత ప్రభుత్వం ఈ క్రింది ఆదేశాలు జారీ చేసింది.

లెవీ, లెవీగాని వర్ణాల క్రింద రవాణాలు నెలవారీగా క్రమబద్ధం చేయాలి. సిమెంటు ఉత్పత్తి దారులు ఏకకాలంలో నెల ప్రారంభంనుండి రెండు వర్గాల క్రింద రవాణాలు చేయవచ్చు. అయితే ఆ సందర్భంలో రమారమి ఉత్పత్తిని చూసి సిమెంటు ఉత్పత్తిదారు సంక్రమమైన మదింపు చేసిన తరువాత నెలవారి స్థాపక శక్తిలో 66.6 శాతము చొప్పున లెవీ భాగాన్ని పూర్తి చేయడానికి ఆయనకి గల శక్తి సామర్థ్యాన్ని బట్టి దీనిని చేయాలి, లెవీ సిమెంటు పంపిణీ పూర్తి చేసిన తరువాత లెవీ లేని సిమెంటును ఆ నెలలోనే పంపాలి. నెలాఖరుకి లెవీ భాగానికి పంపిన తరువాతనే నెలలో లెవీగాని సిమెంటును ఉత్పత్తిదారు సరిపడిన పంపిణీలు పూర్తి కాక పోయినట్లయితే క్రిందటి నెలకు సంబంధించిన లెవీ భాగపు బకాయీలు పంపాలి. ఆ తరువాత కూడా ఆ నెలకు సంబం.ంచినపూర్తి లెవీ భాగాన్ని పంపడానికి అవుతుంది అనే నిర్ధారణ చేసిన తరువాతనే ఆ నెలలో లెవీ గాని సిమెంటును పంపడం ఆరంభించడం జరుగుతుంది. క్రిందటినెల బకాయీలు ఉన్నప్పుడల్లా పై పద్ధతిలోనే బకాయీలను పూర్తి చేయడానికి నెలవారి సర్దుబాట్లు చేయబడతాయి. భారత ప్రభుత్వపు పై ఆదేశాలను భారత సిమెంటు కంట్రోలర్ అమలు పరుస్తాడు. సిమెంటు తయారు దారులకు ఆదేశాలు ఇచ్చే అధికారాలు రాష్ట్రప్రభుత్వానికి లేవు. 1982 మొదటి త్రైమాసాంతానికి ఫ్యాక్టరీ నిర్మాణానికి జారీచేసిన పర్మిట్లు 20-7-1982 తేదీ వరకు చెల్లుతాయి. 1982 రెండవ క్వార్టరుకు జారీ చేసిన పర్మిట్లకు సరఫరా విషయం పరిశీలన చేస్తున్నారు.

అధ్యక్షా, గౌరవ సభ్యులు జిల్లాల గురించి కూడా అడిగారు. ఆ విషయాలు కూడా మీరు అనుమతిస్తే నేను మనవి చేస్తాను. ఏ జిల్లాకు ఎంత ఎలాట్ చేస్తున్నారు అనే విషయం.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- అధ్యక్షా, ఈ సివిల్ సప్లయిస్ కార్పొరేషను మొత్తం సిమెంటు కోటా లెవీ కోటా డ్రా చేయడంలో ఆలస్యం చేసింది అనేది స్పష్టంగా అర్థమవుతోంది. అసలు లెవీ కోటా 2/3 అని మంత్రిగారు చెబుతున్నారు. ఈ 2/3 ఏమి అవుతున్నది? ఎవరికి ఇస్తున్నారు? కామన్ మాన్‌కి ఒక బస్తా కూడా లెవీ కోటాలో ముట్టినట్లుగా మనకు తెలియదు. అది ఎట్లా పోతుందో, ఎవరికి పోతుందో తెలియదు. లెవీకోటాలోనే గవర్నమెంటు వర్క్సుకి కూడా ఇస్తున్నారేమో, ఇచ్చే దాంట్లో; ఇరిగేషన్ అండ్ పవరుకి ఇచ్చింది ఖర్చు కావడం లేదు. పంచాయితీ రాజ్‌కి ఇచ్చింది తక్కువ పడుతుంది. ఇచ్చిన ఎలాట్‌మెంట్ చాలడం లేదు. ఎంత ఫిక్సు చేశారో మంత్రిగారు చెప్పాలి.

లెవీ ధర యెంత? లెవీ కాని ధర యెంత? ఎంతయినా అమ్ముకోవచ్చునా? ఓపెన్ మార్కెట్లో కాని, మరొక చోట కాని యెక్కడయినా బస్తా రూ. 45 నుంచి రూ. 65లు వరకు అమ్ముతున్నారు. ప్రభుత్వం కంట్రోలు రేటు యేదైతే పెట్టిందో ఆ ధరతోనే అమ్మాలనే నిబంధనను అమలువరచినట్లు యెక్కడా కనిపించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం యిచ్చిన సిమెంటు లెవీ కోటాలో మనము యే విధంగా పంపిణీ చేసుకుంటున్నామన్నది మంత్రిగారి స్టేట్‌మెంట్‌లో వివరంగా లేదు. అది చెప్పాలి.

శ్రీ ఎం. బాగారెడ్డి : అధ్యక్షా, ఒక్కొక్కరే అడిగితే చెప్పగలుగుతాను.

శ్రీ కె. లచ్చన్న : మంత్రిగారు రిప్లయి చదివినారు. చాలా లెన్తీగా ఉండడం వల్ల అది మాకు కొంత అర్థం అయింది, కొంత అర్థం కాలేదు. నేను మనవి చేసేదే ఏమిటంటే యీ డీ కంట్రోలు కాకముందు జిల్లావారీగా చేసిన సప్లయి కోటా లెవీ కాని, నాన్ లెవీ కాని వీటి ధరలతో పాటుగా, యిప్పుడు యీ డీ కంట్రోలు చేసిన తర్వాత యిప్పుడు సప్లయి అయినటువంటి జిల్లా వారీగా ఎలాట్‌మెంటు వచ్చినది. యిప్పుడు గవర్నమెంటు చెప్పుకున్నటువంటి ధర లేకపోతే డీలర్ చెబుతున్న ధర, పుచ్చుకున్న ధరలలో చాలా తేడాలు ఉన్నాయి. ఆ ధరల విషయంలో స్టేట్‌మెంట్ యిచ్చి; యిది చాలా ముఖ్యమైన సబ్జెక్టు కనుక దీనికి వేరుగా డిస్కషన్‌కు పెడితే బాగుంటుంది.

శ్రీ ఎం. బాగారెడ్డి : గౌరవ సభ్యులు శ్రీనివాసులురెడ్డిగారు కొన్ని ముఖ్యమైన విషయాలు అడిగినారు. నేను యిప్పుడే మనవి చేసినాను. మన రాష్ట్రానికి లెవీ సిమెంటు మొదట లచ్చన్నగారు చెప్పినట్లుగా యిరిగేషన్ అండ్ పవర్, యితర వర్క్సుకు కలిపి ఎలాట్ చేసేది, ఉదాహరణకు యీ సంవత్సరం ఫస్ట్ కోటాలో 20 వేల టన్నులు యిరిగేషన్ అండ్ పవర్‌కు ఎలాట్ చేయడం జరిగింది. 1 లక్షా 19 వేల టన్నులు రాష్ట్రానికి అవసరమయినటువంటి యేరియా అన్ని పనుల కొరకు ఎలాట్ చేయడం జరిగింది. అయితే దీనిలో ఆర్.సి. కోటా గవర్నమెంటు పనుల కొరకు అన్నిటికీ 72,000 టన్నులు కేటాయించడ జరిగింది. ఈ పౌర విక్రయం అంటే కలెక్టర్లకు యిచ్చి కలెక్టర్లు అక్కడ అవసరాలను బట్టి సరఫరా చేయడానికి 35 టన్నులు నాన్ ఆర్థిక కోటా 12,900 టన్నులు ఇందులో కన్‌స్ట్రక్షన్ వర్క్సుకు 80 పర్సెంటు, రిపైర్స్‌కు కాని 40 మీటర్స్ విస్తరణ ఉన్నటువంటి యిళ్ళకు కాను 20 పర్సెంటు యివ్వబడింది. ఈ లెవీ సిమెంటు ధర రూ. 37.50 పైనలు నిర్ణయించడం జరిగింది. నాన్ లెవీ కొరకు ప్రభుత్వం యేమీ నిర్ణయం చేయలేదు. అది బజారులో రూ. 40, 50, 60 ల వరకు అమ్మబడుతోందో యేమో నిజమైన సంగతి నాకు తెలియదు. ఒక్కొక్క జిల్లాలో కలెక్టర్లకు యెంత కేటాయించినామనే విషయం తమరు అనుమతి యిస్తే చెబుతాను. శ్రీకాకుళం జిల్లాకు 1500 టన్నులు ఫస్ట్ క్వార్టరులో కాని, సెకెండ్ క్వార్టరులో కాని....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఆ భోగట్టా గురించి మీరు స్టేట్‌మెంట్ యిస్తే....

శ్రీ ఎం. బాగారెడ్డి : మేము ఫస్ట్ క్వార్టర్‌లో ఎలాట్ చేసిన తర్వాత, 22-8-1982న గవర్నమెంటు ఆఫ్ ఇండియా నుంచి ఆర్డర్స్ రావడం వల్ల ..

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : అది 22 జిల్లాలకు సంబంధించినది వేరుగా టేబుల్ మీద పెడితే బాగుంటుంది. అది టేబుల్ మీద పెట్టండి కాని దాని వెల చెప్పలేదు.

SRI M. VENKAIAH NAIDU : Whatever statement is made అది మరియు 22 జిల్లాంకు కేటాయించిన కేటాయింపులు, రేటు, యింతకు ముందు ఉన్నటువంటి లాస్ట్ క్వార్టర్ యిచ్చిన ఎలాట్‌మెంట్స్ కంపారిటివ్‌గా సభకు యిస్తే తర్వాత మేము అడగదలచుకుంటే అడిగేదానికి వీలు ఉంటుంది. We are not able to tell the public. పాలసీ యేమిటయ్యా అంటే మాకు అర్థం కావడం లేదు.

Mr. DEPUTY SPEAKER : Kindly furnish all those details.

శ్రీ ఎం బాగారెడ్డి : అధ్యక్షా, యిప్పుడు యీ జిల్లాలకు సంబంధించిన విషయంలో కూడా మనవి చేసేదేమిటంటే మాకు యీ కోటా సరిపోదని, యీ ఫ్యాక్టరీ వారు తొందరగా సప్లయి చేయటం లేదని వ్రాయడం కూడా యివ్వడం జరిగింది. ముఖ్యమైన విషయం యేమిటంటే యీ ఫ్యాక్టరీల పైన ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వానికి యెటువంటి యాజమాన్యం కానీ, వారిపైన పని చేసే అధికారం కానీ లేదు. ఇది మన ఒక రాష్ట్రానికే కాదు. భారతదేశంలో ఉన్న యే రాష్ట్రానికి కూడా లేదు; సిమెంటు కంట్రోలు జనరల్ ఆఫ్ ఇండియా వారి స్వాధీనంలో ఉంటుంది. మనము వారిని రిక్వెస్ట్ చేస్తున్నాము. ఇరిగేషన్‌కు యిచ్చినటువంటిది యేదైతే ఉందో ఆ వివరాలు ఆ డిపార్టుమెంటు నుంచి తెప్పించవలసి ఉంటుంది. వారికి వేరుగా 60 పర్సంట్ ఆఫ్ కోటా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యిచ్చింది.

శ్రీ ఎం. వి. కృష్ణారావు (అవనిగడ్డ) :- ఇప్పుడు రిహాబిలిటేషన్ డెవలప్‌మెంట్ వర్క్సులో చాలా వాలంటరీ ఆర్గనైజేషన్స్ పని చేస్తున్నాయి. బందరు తాలుకాలో 540 యిళ్ళు కట్టడానికి సిమెంటు లేక ఆపబడింది. అట్లాగే దివిలో డి.ఎస్.ఎస్; వారు ఏ.ఎం జి. వారు యిళ్ళు కట్టి ఉండి సిమెంటు లేక పని ఆగిపోయింది. కలెక్టరును అడిగితే మీ గవర్నమెంటు ఆర్డరులో రీకనస్ట్రక్షన్ వర్క్సుకు ఎలాట్‌మెంట్ లేదని అంటున్నారు. పేదవారికి సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో వెల్‌ఫర్ వర్క్సు చేస్తున్నప్పుడు ఆ యిళ్ళు కట్టడానికి సిమెంటు సప్లయి చేయడానికి మీరు ప్రత్యేకంగా అనుమతి యిస్తారా?

శ్రీ ఎం. బాగారెడ్డి : ప్రతి క్వార్టర్‌లో కృష్ణా జిల్లా కలెక్టర్‌కు 2,000, 3,000 టన్నులు సిమెంటు ఎలాట్ చేస్తున్నాము. అందులో డైరెక్టర్ సోషల్ వెల్ ఫెర్ ఆఫీసర్‌కు కొంత సెపరేట్‌గా ఎలాట్ చేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులు అడిగిన విధంగా ఎవరెవరికి యెంతెంత ఎలాట్ చేయబడుతున్నదో అది టేబుల్ మీద పెడతాము.

Sri M. VENKAIAH NAIDU : The policy of the State and Central Government also might be placed.

Sri M. BAGA REDDY : All right, I will place them on the Table of the House.

శ్రీ ఎం. వి. కృష్ణారావు: కలక్టరు ఎలాట్ చేస్తున్న మాట నిజమే. కాని ఇటువంటి వాటికి లేదని వారు చెబుతున్నారు కలక్టరుకు ఎలాట్ చేసింది, యిండివిడ్యువల్స్‌కే యిస్తున్నారు. అందువల్ల కలక్టర్‌కు రీకనస్ట్రక్షన్ వర్క్సుకు. రీహెబిలిటేషన్ డెవలప్‌మెంట్ వర్క్ దీనికి ప్రత్యేకంగా కొంత కేటాయింపు చేయమని యినస్ట్రక్షన్స్ యివ్వడం జరగాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి: వారికి కూడా ఎలాట్ చేస్తున్నాము. సరిపోవడం లేదు. మనకు వచ్చిన కోటాలో మన డిమాండ్ 8.5 లక్షలు టన్నులు ఉంటే 1,19,000 టన్నులు మాత్రమే మనకు లభిస్తున్నది. ఇప్పుడు జంగారెడ్డిగారు చెప్పింది ముఖ్యమైనది. రైతులు బావులు కట్టుకున్నప్పుడు యివ్వవలసిందే. దీనిని కూడా పరిశీలిస్తాము.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : వారేమో సప్లయి చేయకుండా సిమెంటు కంట్రోలు పెడతారు. తమరేమో మామీద కంట్రోలు పెడతారా?

శ్రీ ఎం. శ్రీనివాసరావు: ఏదైతే కోటా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందో అది గైడ్‌లైన్స్ ప్రకారం మనకు లభిస్తున్నదా? మనకు యిచ్చిన మొత్తం కోటా లిఫ్ట్ చేయడానికి అన్ని యేర్పాట్లు చేయబడినాయా? రెండు క్వార్టర్స్ నుంచి కనీసం అవకాశం లేకుండా ఉంది. కనుక యీ మూడవ క్వార్టర్‌లో అయినా చిన్న చిన్న యిళ్లు కట్టుకునేవారికి, రిపైర్‌కు యిచ్చే యేర్పాటు చేస్తారా?

శ్రీ ఎం. బాగారెడ్డి:- అధ్యక్షా, శ్రీనివాసరావుగారు అన్నట్లుగా జనాభా నిష్పత్తి మీదనే నిర్ణయించామని కేంద్ర ప్రభుత్వము చెప్పారు. మన స్టేట్‌గవర్నమెంట్ కోటా లక్ష 19 వేల టన్నులు వుంది. మన అవసరము 8.5 లక్షల టన్నులు వుంది. ఇది మాకు సరిపోదు ఎక్కువ చేయాలని వ్రాశాము. ఒకస్టేట్‌కు మేము ఎక్కువ చేస్తే అది మంచి పద్ధతి కాదు. మేము చేయమని వారన్నారు. స్పెషల్ కోటాగా ఈ

సీజన్‌లో ఈ వర్కర్సుకు ఎక్కువ కావాలని చెప్పి కేంద్రానికి వ్రాయాలని అనుకొంటున్నాము. ఈ కేంద్ర మంత్రిగారు ఈ 31వ తేదిన, ఫ్యాక్టరీలకు వార్న్ చేస్తూ లెవీ కోటాను మొత్తము లిఫ్ట్ చేసే అవకాశాలు కల్పించాలని గట్టిగా వారు చెప్పడం జరిగింది. అందరికి సరిపోవాలంటే లక్ష 19 వేల టన్నుల నుండి 8.50 లక్షల టన్నులకు అలాట్‌మెంట్ పెరిగితేగాని సరిపోదని నేను చెప్పాను. వున్నదానిలో 35 వేల టన్నులు కలెక్టర్లకు ఎలాట్ చేయడం జరుగుతుంది. కలెక్టర్లు ఆయా జిల్లా లెవెల్‌లో తహశీల్‌ద్వారా, వేరే వారిద్వారా పంపిణీ చేస్తారు.

(బెల్) **Business of the House**

**SRI M. VENKAIAH NAIDU:** I have got an importan, issue. Here we have to highlight the problem and solicit information.

నేను ముఖ్యమైన ఇస్యూపైన ఈవాళ నోటీసు ఇచ్చాను. నేను జంగారెడ్డి గారు కోయిల్‌వారి గ్రామం వెళ్ళాము. Where two party workers were brutally murdered. Murder after murder is taking place in Warangal. Is it hot an important thing? So when it is coming up?

**MR. DEPUTY SPEAKER:** It is admitted and it is coming up in the next turn of the Home Minister.

శ్రీ కొరటాల సత్యనారాయణ :- అధ్యక్షా, రెండు రోజులనుండి ఎలెక్ట్రిసిటీ వర్కర్స్ సమ్మె చేస్తున్నారు. వారి విషయంలో మంత్రిగారు స్టేట్‌మెంట్ యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:- ఈ రోజు తమరు స్టేట్‌మెంట్ చేస్తే బాగుంటుంది ఇదివరకు లేబరు కమిషనర్ కూర్చొని, సక్రమంగా చర్చించిన దానిమీద, వచ్చిన సమస్యలపైన పరిష్కారము కుదిరిందా? లేటెస్ట్ పొజిషన్ ఏమి? ప్రభుత్వ విధానమేమి? దానిమీద స్టేట్‌మెంట్ చేస్తారా?

**SRI N. JANARDHAN REDDY :** If they went I will make a statement later I have got work in the Council. I am going there.

శ్రీ ఎం, వెంకయ్య నాయుడు:- అధ్యక్షా, ఈ హౌస్‌లో 12-16 మంది ఇండిపెండెంట్ సభ్యులు వున్నారని విన్నాను. ఎవరు ఇండిపెండెంట్ సభ్యులు, ఎవరు

బి.జె.పి; కాంగ్రెసు పార్టీ సభ్యులెవరు, మిగతా పార్టీ సభ్యులెవరో మాకు తెలియడం లేదు. పార్టీవైజ్ సభ్యుల వివరాలను తెలియజేస్తారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- రేపు చెబుతాను.

శ్రీ సి. హెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమైన వివరాలు మీ దృష్టికి తెస్తున్నాను. నిన్న సెక్రటేరియట్‌లో లాఠీ చార్జి జరిగింది. ఆ సందర్భములో సి.ఎం. గారితో సంప్రతింపులు విఫలమైనట్టు వచ్చింది. సి.ఎం. గారు లాఠీచార్జి గురించి విచారణ జరిపిస్తామని తరువాత నిషేధాజ్ఞలను ఎత్తివేసి డిమాండ్సును అంగీకరించినట్లు పత్రికలల్లో వచ్చింది. చీఫ్ సెక్రటరీగారిని బదిలీ చేయమని వాళ్ళు డిమాండు చేస్తున్నారు. దీనిపైననే సమ్మె జరుగుచున్నట్లు తెలిసింది. ఇది న్యాయమైనదికాదు. సి ఎం. గారు దీనిపైన స్పష్టంగా చెప్పవలసి వుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- నేను వారికి తెలియజేస్తాను.

## CALLING ATTENTION MATTERS

re : Strike by the principal and staff of the Sri Sreenivasa Junior College, Pullareddipet, Cuddapah District since 2-7-1982 for non-payment of their salaries.

SRI K. KESHAV RAO : That action is taken to see that the salaries of teachers are paid.

2. re: Harassment by the Scheduled Banks and Co-operative Institutions for the recovery of loans in Visakhapatnam District.

### సహకారశాఖ మంత్రి (శ్రీ ఎన్. అమరనాథరెడ్డి)

1981-82 లో చెరకు పెంపకందార్లకు రూ. 292.10 లక్షల మేరకు ఇచ్చిన అడ్వాన్సులను విశాఖపట్నం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వసూలు చేయవలసి వున్నది. చెరకు పెంపకందార్ల నుండి 30-6-1982 నాటికి వసూలు కావలసిఉండిన మొత్తం రూ. 198.58 లక్షలు. భారత రిజర్వు బ్యాంకు విధానం ప్రకారంగా అయితే, అనావృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మాత్రమే రుణాల వసూలును వాయిదా వేయవచ్చును. అంతేకాని సరకుల ధరలు పడిపోయినప్పుడు రుణాల వసూలును వాయిదా వేయాలని ఎక్కడా లేదు.

అయినప్పటికీ, విశాఖపట్నం సహకార కేంద్ర బ్యాంకు చెరకు పెంపకం దార్లను ఏమీ ఇబ్బంది పెట్టడం లేదు. రూ. 11.24 లక్షల మొత్తానికి సంబంధించి

మాత్రమే బ్యాంకు నిర్వాహణ పిటీషన్లను దాఖలు చేసింది. అది 30-6-1982 నాటికి వసూలు చేయవలసివున్న మొత్తం రూ. 198.53 లక్షలతో పోల్చిచూసినప్పుడు అది చాల తక్కువ. ఖాసింకోట గ్రామంలో మాత్రం ఒకరంపపు మిల్లు జప్తు చేయబడింది. ఈ ఒక్క సంఘటన మినహా చెరకు పెంపకందార్ల ఆస్తులేవీ వేలం వేయలేదు. వారినుండి బాకీలను వసూలుచేయటంలో బ్యాంకు అత్యంత సహనం వహించింది. బ్యాంకు ఈ విధమైన సానుభూతి చూపటంవల్ల వసూళ్ళు 52.4 శాతానికి పడిపోయాయి. కాగా పొరుగు జిల్లాలలోని సహకార కేంద్ర బ్యాంకులు, అధికశాతం మేరకు రుణాలు బాకు దాలను వసూలు చేయగలిగాయి.

శ్రీ పి. సుబ్బయ్య:- మినిష్టరుగారు సమాధానము చెబుతూ, చెరకు ధరలు పడిపోయాయని ఋణాలను వాయిదా వేయడానికి వీలులేదని అన్నారు. చెరకునకు సరియైన ధర వస్తేనే రైతులు అప్పులు తిర్చగలుగుతారు. లేకపోతే ఎట్లా తీర్చగలుగుతారు? చెరకు ధర పడిపోతే, ధర వచ్చేవరకు, వాటి అప్పులకు హామీఅయినా యివ్వాలి. మీరు చెప్పిన ధర ప్రకారం రైతులకు ధర యిప్పించండి. లేదా ప్రభుత్వమైనా ఆదే ధరకు కొనండి; అప్పుల క్రింద చెల్లుబడి పెట్టుకోండి. ధరపడిపోయినప్పటికి, జప్తు చేస్తామనడం న్యాయమా?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :- సుమారు 294 లక్షలు వసూలు చేయవలసి వుంటే చెరకు ఉత్పత్తి దార్లను సుమారు రు 3 కోట్లు మొత్తము, వాళ్ళ దగ్గరనుండి రావలసి వుంటే వీళ్ళు వసూలు చేసిన మొత్తము, సుమారు రు. 20-25 లక్షలు వుంటుంది. దానిలో 11 లక్షలు మాత్రమే జప్తు చేయడం జరిగింది. వీరు ఫ్యాక్టరీకి చెరకు తోలడం జరిగింది. ఫ్యాక్టరీ నుండి డబ్బు తీసుకోవడం జరిగింది. దానిని చెల్లించే సందర్భంగా రైతులకు వాళ్ళు వసూలు గురించి కఠినంగా వ్యవహరించవలసి వచ్చింది. మొత్తముపైన యింకా రు. 250 లక్షలు వసూలుకావలసి వుంది. విశాఖపట్టణము బ్యాంకుచేసిన వసూలు ఇతర బ్యాంకులు చేసిన వసూళ్ళతో పోల్చిచూస్తే, 54 పర్సెంట్ మాత్రమే వసూలుచేయడం జరిగింది. నేను స్పెసిఫిక్ గా, వారు ఇటువంటి కార్యక్రమము కాకుండా, ఇంకేదైనా హెరాస్ చేసి వుంటే మరల పరిశీలన చేయిస్తాను.

(Srı D. K. Samarasimha Reddy ın the Chaır).

3) Illegal confıscatıon by the officers of Agricultural Development Bank in Tekkalı Taluk, Srisailam Dıstrict and Kadıri ın Ananthapur District.

సహకారశాఖ మంత్రి (శ్రీ ఎన్. అమరనాథరెడ్డి)

అధ్యక్షా, 5.71 ఎకరాల మాగాణి భూమి, 5.88 ఎకరాల మెట్టభూమి వున్న శ్రీ బావర గణపతి అనే వ్యక్తి 1974 నుండి 1980 సంవత్సరం వరకు టెక్కలి

లోని వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు నుండి బావి త్రవ్వకానికి, ఆయిలు ఇంజను కొను గోలు చేయటానికి భూమి అభివృద్ధి పరచటానికి నాలుగు ఋణాలుగా మొత్తం రూ. 22,700/-లు ఋణం తీసుకున్నారు. 1977-78 సంవత్సరం నుండి ఋణం వాయిదా రూ. 4,964/-లు చెల్లించడంతో ఆయన వరుసగా బకాయి పడుతూ వున్నాడు. అందు చేత 1964 ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం క్రింద ఎగ్జిక్యూటివ్ ప్రొసీడింగులు ప్రారంభించారు. 16-7-1972 న అన్ని లాంఛనాలు సక్రమంగా నిర్వర్తించి ఒక ఆయిలు ఇంజను ఒక జత ఎద్దులను జప్తు చేసే సమయానికి ఆయిలు ఇంజను పని చేయడం లేదు. పొలంలో పంట ఏమీలేదు. శ్రీ గణపతి ఋణానికి సంబంధించి రూ. 1,500/-లు చెల్లించి జత ఎద్దులను వదిలించుకున్నారు. పై జప్తు వల్ల పొలం పనులకు ఆటంకం ఏర్పడలేదు.

అనంతపురం జిల్లా కదిరి తాలూకాలో చేసిన జప్తులకు సంబంధించి 1981-82 సంవత్సరంలో కదిరి ప్రాథమిక వ్యవసాయ అభివృద్ధి బ్యాంకులో మొత్తం రూ. 84.96 లక్షలు 11060 మంది ఋణ గ్రహీతల నుండి తిరిగి రాబట్టవలసింది. దీనిలో ఇదివరకటి సంవత్సరపు బకాయిలు మొత్తం రూ. 40.19 లక్షలు చేరివుంది. 1983 జూన్ చివరి నాటికి 3840 బాకాయి పడిన ఋణ గ్రహీతల నుండి రూ 42.42 లక్షల మొత్తం తిరిగి రాబట్టవలసి వుంది. బకాయిలు ఎక్కువగా వున్న దృష్ట్యా భారత రిజర్వు బ్యాంకు సూత్రాల ప్రకారం తదుపరి ఋణాలకు ఈ బ్యాంకు అర్హత పోగొట్టుకొంటున్నది. అందుచేత బ్యాంకు 286 ఎగ్జిక్యూటివు పిటిషన్లు దాఖలు చేసింది. దీనిలో రూ. 7.72 లక్షల మొత్తం వుంది. వీటిలో 4 పిటిషన్లు మాత్రమే నిర్వర్తించగా ఒక కేసులో రూ. 1,330 లు మాత్రమే వసూలు అయ్యింది. వేరొక కేసులో 24-6-82 సిద్దంగురివల్లెలో 10 బస్తాల వడ్లు మాత్రమే జప్తు చేశారు కాని డబ్బు ఏమీ వసూలు చేయలేదు. 1-7-82 తేదీన మరి రెండు కేసులలో ఎలక్ట్రిక్ మోటార్లు జప్తుచేశారు. వాటిలో ఒక కేసులో బావిలో నీరు లేనందున మోటారు ఖాళీగా పడివుంది. వేరొక కేసులో బావికి మోటారు బిగించనందున మోటారు ఖాళీగావుంది. కాని ఈ రెండు కేసులలో కూడా డబ్బు ఏదీ వసూలు చేయలేదు. కనుక మొత్తం 11060 ఋణగ్రహీతలలో 286 మందిపై మాత్రమే ఎగ్జిక్యూషను పిటిషన్లు దాఖలు చేశారు. దీనిలో 4 కేసులలో మాత్రమే జప్తుచేశారు. పై ఎగ్జిక్యూటివు పిటిషన్ల అమలు లో చట్ట వ్యతిరేకత ఏమీలేదు.

శ్రీ వి. సుబ్బయ్య : ఎద్దులు జప్తు చేశారు. ఎలక్ట్రిక్ మోటారు జప్తుచేశారు. వ్యవసాయ ఉత్పత్తి సాధనాలు జప్తు చేయకూడదనేది ఇన్స్ట్రక్షన్స్ యిచ్చాము. మరొకటి ఏమిటంటే జి ఓ. నెం. 21 ప్రకారంగా కాంపౌండు ఇంటరెస్టు వసూలు చేయకూడదు. కాని వసూలు చేస్తున్నారు. అక్కడ అధికారులను అడిగితే జి.ఓ కాపీ

రాలేదు అంటున్నారు. అసలు 30-6-1982 తేదీ వరకు గడువు ప్రభుత్వం పొడిగించినా కూడా ఎడ్లు, ఎలక్ట్రిక్ మోటార్లు జప్తు చేస్తూ ఉండే ప్రభుత్వంచేసే కార్యక్రమం ఏమిటి? తరువాత రెమిషన్ ఎక్కడయితే యిచ్చారో ఆ సంవత్సరానికి అసలు లోను మీద ఇంటరెస్టు వసూలు చేయకూడదు అనేది జి.ఓ. ఉంది ప్రతిపక్షాలతో ఒప్పందం అయిన తరువాత యిచ్చిన జి.ఓ. లు అమలు జరగడంలేదు. అందువల్ల మేము లోనులు వసూలు చేయవద్దా అని క్రింది ఆఫీసర్లు అంటున్నారు. కలెక్టర్ల ఆఫీసులలోనూ ఇనిస్టిట్యూషన్స్‌లోనూ కూడా యీ జి.ఓ కాపీలు పోయినట్లయితే యీ వసూలు చేయడం ఏమి నటిటో మాకు అర్థంకావడంలేదు. సహకార రంగానికి అధిపతిగా ఉన్న మంత్రిగారు సెక్రటరీగారు కలిసి జారీ చేసిన ఆర్డర్సు క్రిందికి పోకపోతే ఎవరిది తప్పు? ఆవిధంగా రైతాంగం నష్టపడడం భావ్యమా? అందువల్ల యీ వ్యవసాయ పనిముట్లను జప్తుచేసే వారిమీద యాక్షన్ తీసుకుంటారా? 30-6-1982 వరకూ లోను గడువును పొడిగించారా లేదా అనేది మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. అమరనాథరెడ్డి : పొడిగించాము

శ్రీ జి. లచ్చన్న ; మేము యిచ్చిన నోటీసులో కూడా మహబూబ్‌నగర్ కొల్లాపూర్, అనంతపురం జిల్లాలోని చెక్కలి, యీ ప్రదేశాలలో రైతుల ప్రదర్శనలు ఆందోళనలు జరుగుతున్నాయి. ఆ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చి ఉంటుంది. ఇపుడు జరుగుతున్నది ఏమిటంటే ప్రతిపక్షాలతో చేసుకున్న ఒప్పందాల ప్రకారంగా యిచ్చిన మాట ప్రకారంగా జి.ఓ లు యిచ్చారని మేము అనుకోవడం తరువాత అది భ్రమగా మారుతున్నది. ఈ జి.ఓ. లు క్రిందికి వెళ్ళకపోతే జి. ఓ. లు యిచ్చిన వారికి ఆ బాధ్యత లేదా? శాసన సభలోనూ సంప్రదింపుల ద్వారాను ఒప్పుకున్న వాటికి జి. ఓ. లు యిచ్చిన అవి అమలు వరచలేకపోతే దాని Santity ఉంది..ఏమి ఉంది? వ్యవసాయ పనిముట్లు అయిన ఎడ్లు, మోటార్లు జప్తులు చేయకూడదన్నపుడు వాటినే ఫణంగా పెట్టి జప్తులు చేస్తున్నారు. మోటారు పంపులకు కనెక్షన్లు యివ్వలేదు కాబట్టి జప్తుచేస్తామంటూ మంత్రిగారు స్టేటుమెంటులో చదివారు. వాటికి కనెక్షన్స్ యిచ్చారో లేదో ఎవరికి తెలుసు ప్రభుత్వం వారు కొన్ని ప్రిన్సిపుల్స్ ప్రకారం జి ఓ. పాస్ చేసిన తరువాత వ్యవసాయదారుని పనిముట్లు జప్తు చేసారంటే ఎంత ఘోరమైన వైలేషనో మంత్రిగారు చెప్పాలి. ఏదో మాటల సందర్భంలో మంత్రిగారు కోపంతో అన్నారో తాపంతో అన్నారో కాని కావాలంటే జప్తు చేసిన వాటిని వాపసు చేస్తామన్నారు. ఇపుడు కోపం తీరిపోయి మంత్రిగారికి తాపం వచ్చిందేమో తెలియదు. ఏమయినా యిది చాలా అన్యాయం. రైతుల గురించి అది చేసాము. యిది చేసాము అనిచెబుతూ యిటువంటి జప్తులు చేయడం చాలా తప్పుడువని. అందువల్ల ప్రభుత్వం సరైన విధానం అవలంబించాలి. చెక్కలిలో జరిగిన జప్తు విషయంలో అతని ఎద్దులు సేల్‌గా పెట్టారు, నోటీసు మా దగ్గర ఉంది. అక్కడ

సేల్ అయినప్పుడు తిరిగి ఎద్దులు వాపసు చేస్తారా? స్పష్టంగా చెప్పినది చేసే శక్తి మంత్రిగారివద్ద ఉన్నది కాని అమలులో ఆ శక్తి దుర్వినియోగం అవుతోందని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. నారాయణస్వామి (టెక్కలి): అధ్యక్షా, సహకారశాఖా మంత్రిగారు అమరనాథరెడ్డి మన కేబినెట్‌లో ఎన్ని దఫాలు ఎన్ని తుఫానులు వచ్చినా వారు మాత్రం ఏ విధమైన మార్పు లేకుండా ఉన్నారంటే అది యీ సహకారశాఖ నిర్వహణలో, యీ కోఆపరేటివ్ మూవ్‌మెంటులో దఫదఫాలుగా తీసుకువచ్చిన కొన్ని సంఘటనల వల్ల వారు అలాగ ఉండగలిగారేమో అనుకుంటాను. కాని వారు కూడా ఈ క్రింది ఆఫీసర్సు యిచ్చిన తప్పుడు రిపోర్టులు సభలో చదవవలసిన పరిస్థితి యిక్కడ ఉందని నిరూపించారు. అక్కడ జరిగిన యదార్థము ఏమిటంటే యిపుడు ఎవరిమీద అయితే జప్తు చేసారో అక్కడ ఉన్న పరిస్థితులు ఏమిటో చెబుతున్నాను. టెక్కలి తాలూకాలో శ్రీకాకుళం జిల్లా మొత్తం కూడా గత జూలై 18 వ తేదీ వరకూ ఒక ఎకరంలో కూడా వరి విత్తనాలు వేయలేదు. వర్షాలు లేక పశువులకు త్రాగడానికి నీరు, మనుషులు త్రాగడానికి డ్రింకింగు వాటర్ పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. అందువల్ల జిల్లాలో విపరీతంగా కరువు, భీభత్సాలు ఉండగా మెట్ట పంటలు పూర్తిగా పాడైన సందర్భంలో టెక్కలి తాలూకా శ్రీరంగం గ్రామంలో రెవెన్యూ రికార్డులు వెరిఫై చేస్తే అది తెలుస్తుంది. ప్రతి సంవత్సరం పంట పోయి రెమిషన్ పుచ్చుకుంటున్న గ్రామం అది. అయితే ఎక్కువ మట్టి ఉన్న గ్రామంగా రెవెన్యూ కోడ్‌లో వ్రాయబడి ఉన్నందువల్ల భావించబడింది. మంత్రిగారు చదివిన స్టేటుమెంటు ప్రకారం 5 ఎకరాలు పల్లపు భూమి అన్నారు. అక్కడ జప్తు చేయబడిన రైతు భూమి ఎంత అంటే 2-75 సెంట్లమెట్ట భూమి ఆయనకుఉంది.ఇపుడు సర్వేప్రకారంగా ఆ భూమివివరాలు7-63 సెంట్లు పల్లము, తెలియజేస్తున్నాను. సర్వే నెం. 98/7 లో 2.48 ప్లాటులో 80 సెంట్లు, 92/8 సర్వే నెం.9-60 సెంట్లు, 75/5 లో 85 సెంట్లు విస్తీర్ణంలో 85 సెంట్లు, 75/6 సర్వే నెంబరులో 45 సెంట్లు విస్తీర్ణంలో 25 సెంట్లు, అలాగే 75/12 ప్లాటులో 41 సెంట్లు విస్తీర్ణంలో 25 సెంట్లు మొత్తం 2-75 సెంట్ల భూమి వంశధారలో మట్టిలో కలిసి పోయింది. దానికి రావలసిన కాంపెన్‌సేషన్ ఆయనకు యిప్పటికీ యివ్వకపోవడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్‌లోని సన్నకారు రైతాంగం లిస్టులో ఆ రైతు ఉన్నారు. తాను సన్నకారు రైతునని విషయం కూడా ఆయన తెలియజేశాడు. 1973,74 లలో రెండు దఫాలుగా యిచ్చిన దానితో ఆయన నుయ్యి త్రవ్వుతుంటే రాయిపడింది. అది ఫెయిల్డ్ వెల్ క్రింద వ్రాసుకున్నారు. అప్పటికి యీ కేటగిరీ క్రింద లేదు. ఆ తరువాత దానికి రాయితీ ప్రభుత్వం ప్రకటించడం మీకు తెలుసు. కాని, యీయన విషయంలో మాత్రం, అలా జరుగలేదు, యీయనకు అన్యాయం జరిగింది. పూర్తిగా వాయిదాలన్నీ కట్టేయడం

జరిగింది. ఆఖరి ఇన్‌స్టాల్‌మెంట్ రు. 480 మాత్రం మిగిలిపోయింది. తరువాత మళ్ళీ సి.ఎల్.ఎం.బి నుంచి లోన్ తీసుకోవలసివచ్చింది. ఆయిల్ ఇంజన్ కూడా తీసుకోవలసి వచ్చింది. ఆ నుయ్యి పూర్తిగా త్రవ్వారు, వాటర్ పడలేదు. మీరు నుయ్యి త్రవ్వండి, లేకపోతే లాభం లేదు. ఒకేసారి రికవరి అవుతుందని అతన్ని నిర్బంధం చేస్తే అయిన రాయి తెప్పించి నుయ్యి కడుతున్న సందర్భంలో ఒక రోజున ఒక పెద్ద వర్షానికి గుర్రై మొత్తం నుయ్యి కొలాప్స్ అయి, ఆఖరికి మీరిచ్చిన డబ్బు ఖర్చు చేసుకుని, ఎంతో నష్టపోయాడు అతను నిజాయితీగల వ్యక్తి. సామాన్యుడు. పేదవాడు, నువ్వు మొత్తం కొలాప్స్ అయి నావద్దకు వస్తే నేను ఆర్.ఒ గారికి—విశాఖపట్నం ఫోన్‌చేసి చెబితే, ఆర్. ఒ. గారు వచ్చి పర్సనల్‌గా ఇనస్పెక్ట్‌చేసి, యీ నుయ్యి కంప్లీట్‌గా కొలాప్స్ అయిందని మీరొక దరఖాస్తు యివ్వండి అని అంటే ఆ విధంగా ఆయన దరఖాస్తు యిచ్చాడు. అది ఇప్పటికి గవర్నమెంటులో పెండింగుగా వున్నదని తెలుస్తున్నది. సి. ఎల్. ఎం బి నుంచి ఒక ఎకనాలెడ్జిమెంటు కూడా పంపించడం జరిగింది. ఆ తర్వాత ఆదేమైనదో తెలియదు, బహూశా యీ సిద్ధాంతం రాద్ధాంతం తర్వాత ఆయనను పెద్ద రైతు, సన్నకారు రైతు కాదని చెబుతారేమోనని భయంగా వుంది. ముఖ్యంగా, యీ అప్పు ఇల్లీగల్, ఒక జత ఎడ్లు చెయ్యగూడదు, అగ్రికల్చర్ ఇంప్లిమెంట్స్ చెయ్యగూడదు, కాని చేశారు. చట్టరీత్యా 51 ఆర్బిట్రేషన్ క్రింద ఆ ఎ.డి.బి కివున్న అధికారంమేనెజిమెంటు రద్దు అయి వున్నది; ఆ విషయం మంత్రిగారికి కూడా తెలుసు, అధికారం లేని అధికారులు యిది చేశారు, ఇతను రాజకీయ కార్యకర్త, హోల్‌టైమ్ కార్యకర్త. ఏ పార్టీ అన్నదిమంత్రిగారు తెలుసుకుంటే తెలుస్తుంది. కక్షతో కావాలని యింతకంటే ఎక్కువ బాకీ వున్నవారిని ప్రక్కకు నెట్టి, యితనిపై అక్రమమైన, అన్యాయమైన జప్తు చేశారు. పక్షపాతంగా చేశారు. 18వ తేదీ నాడు 22 వేల రు. లు బాకీ అన్నారు. మంత్రిగారు యీ విషయాలన్ని తెలుసుకోవాలి, లేకపోతే అధికారులు యిచ్చే రిపోర్టులపై వారు ఆధారపడవలసి వస్తుంది. 18 వ తేదీన బ్రహ్మాండమైన వర్షం పడింది, ఆ వర్షంవలన అతను ఏమి చెయ్యాలో తోచక, ఎద్దులను కొనడమా లేక వీరిని విడిపించుకొనడమా అనే ఇబ్బందిలో పడి, రు. 1500 పట్టుకుని వెడితే, జప్తు ఆస్తి ఆరు వేలు, అది కడితేతప్ప విడిపించమని అన్నారు. తరువాత రు. 1500 లు తీసుకుని ఒక ఎద్దు, ఒక అద్దెసైకిల్ జప్తు చేసినది యిచ్చారు. అప్పుడు ఏ చట్టం క్రింద యీవిధంగా తీసుకుని రిలీజ్ చేశారో తెలియదు. 29 6 82 న యిది కట్టించుకున్నారు. అక్కౌంట్ ఇప్పటికి క్లోజ్ కాకుండా వుంచారు. టెక్కలి ఎ.డి బి. ఎక్కౌంట్ క్లోజ్ కాలేదు. మీరు సర్‌ప్రయిజ్ విజిట్ చేస్తే యీ విషయం తెలుస్తుంది. రికవరీ పూర్తికావడానికి యిట్లా చేస్తూ వుంటారు. దీనికి కూడా నేను ఆక్షేపణ తెలుపలేదు. 480 రు. లు బాకీ వున్న ఒక ఎక్కౌంటుకు యీ 1500 రు. లు జమకట్టుకున్నారు. ఈ కొత్త లోన్ క్రింద జమకట్టలేదు. ఇప్పటికి

జప్తు ఆస్తి రిలీజ్ చెయ్యలేదు, అది చెయ్యాలి మరొక విషయం కూడా నేను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను 79 లో ప్రభుత్వం ఫెయిల్డ్ వెల్స్‌కు సంబంధించిన విధానం ప్రకటించింది. ఇతను సన్నకారు రైతు. రిపోర్టు కరెక్టుగానే వచ్చింది. ఆర్ ఓ పర్సనల్‌గా ఇన్‌స్పెక్ట్ చేశారు. వెంటనే జప్తు చేసిన ఆస్తి వారికి రిటర్న్ చేస్తూ, ఫెయిల్డ్ వెల్ క్రింద, సన్నకారు రైతు కాబట్టి, వారికి ఇవ్వవలసిన రాయితీలు యిప్పించవలసిందిగా నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. వెంటనే చర్య తీసుకుంటారా? లేదా? చెప్పవల సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి : అధ్యక్షా, గౌ. సభ్యులు వ్యవసాయానికి సంబంధించిన పనిముట్లు రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో జప్తు చేస్తున్నారని చెప్పారు. ఇది. నిజంగా ప్రభుత్వానికి కూడా చాలా బాధాకరమైన విషయం. ప్రభుత్వం—అటు జిల్లా పరిపాలనా యంత్రాంగానికి గాని, ఇటు బ్యాంకుస్సుగాని, ఇంతకుపూర్వం కొన్ని సందర్భాలలో యివి జప్తు చెయ్యకూడదని చెప్పడం జరిగింది. ఐతే, వ్యవసాయ పనిలేనప్పుడు, యీ పనిముట్లతో పనిలేనప్పుడు మాత్రం చెయ్యవచ్చునని '78వ సంవత్సరంలో ఇచ్చిన క్లారిఫికేషన్ వల్ల వారు అప్పుడప్పుడూ యీ కార్యక్రమం చేస్తున్నారు. అందుచేత, ప్రభుత్వం యొక్క ఖచ్చితమైన వైఖరిని తెలియజేస్తూ, యీనాడు దాని గురించి నేనొక ప్రకటన చేస్తున్నాను. ఇప్పటివరకు ఎక్కడయినాసరే, ఆయిల్ ఇంజన్స్‌గాని, విద్యుచ్ఛక్తి మోటార్సుగాని, సహకారసంఘాలకు సంబంధించి, వీటిని జప్తుచేసిన సందర్భాలు ఎక్కడయినా వుంటే, వాటినన్నింటినీ వెనక్కు యివ్వడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు. ఇకనుంచి ఎక్కడయినా సరే, యీ వ్యవసాయాభివృద్ధి బ్యాంకులకు సంబంధించిన సిబ్బందిగాని, లేక ప్రభుత్వాధికారులుగాని, యీ స్వల్పకాలిక అప్పులు, మధ్యకాలిక అప్పులు, దీర్ఘకాలిక అప్పులు యిచ్చే సహకార సంస్థలుగాని - వ్యవసాయానికి సంబంధించిన పరికరాలు, సివిల్ ప్రొసిజర్ కోడ్ క్రింద మెన్షన్ చేసిన పరికరాలు ఎలక్ట్రిక్ మోటార్సు, ఆయిల్ ఇంజన్స్, విత్తనాలను గాని మొదలయిన వాటిని జప్తు చెయ్యగూడదని ఖచ్చితమైన ఉత్తర్వులు మరల యిస్తామని, యీ క్లారిఫికేషన్ చూపి ఎవరు తప్పు చేసినా, యికముందు తప్పు చేసినా, ఇటువంటి ఇబ్బందులకు వారిని గురిచేసి, ప్రభుత్వానికి విమర్శ తీసుకువచ్చే పరిస్థితి ఏ అధికారి కలగజేసినా, ఆ అధికారిని వెంటనే సస్పెండ్ చేయటం జరుగుతుంది. టెక్కలి విషయం చెప్పారు. టెక్కలిలో ఒక వ్యక్తికి సంబంధించి—అతను సన్నకారు రైతా; మధ్యకారు రైతా; అతని వెల్‌కు సంబంధించిన విషయంలో సబ్సిడీ, లేదా కాంపెన్సేషన్ వస్తుందా, రాదా అన్నది నేను యీ వేదికపై చెప్పలేను. నారాయణస్వామిగారు ఆ వివరాలు అందజేస్తే, నేను

ప్రత్యేకంగా ఒక అధికారికి యిచ్చి, భోగట్టా తెప్పించి, చట్టపరంగా ఏవిధమైన సహాయం చెయ్యడానికి వీలు వుందో చూసి ఆ విధంగా ప్రభుత్వం సహాయం చేస్తుంది. ఇంక, రైతులకు సంబంధించి తీసుకోవలసిన సంక్షేమ కార్యక్రమాల గురించి - ఇవ్వవలసిన కన్సెషన్స్ గురించి, గత 28, 29 తేదీలలో ఒక సమావేశం జరపాలనుకున్నప్పుడు గా. ప్రతిపక్ష సభ్యులు అప్పుడు తమకు వీలుకాదని సెకెండ్ వీక్‌లో పెట్టమన్నారు. ఆ విధంగా ఆ విషయాలు ఆర్థికమంత్రిగారిని కూడా సంప్రదించి, ప్రతిపక్ష సభ్యులతో సంప్రదించి ఆ విషయాలను పరిశీలించడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. సన్నకార రైతులపై తొందరపడి తీసుకునే యిటువంటి చర్యలను అదుపులో పెట్టి బాధ్యత తప్పకుండా ప్రభుత్వం తీసుకుంటుందని నేను మీద్వారా వారికి మనవిజేస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న : మంత్రిగారు చాలా స్పష్టంగా ఎష్యూరెన్స్ ఇచ్చారు ఇకముందు ఇలాంటి జప్తులు, అక్రమాలు జరుగవు అన్నారు. 78-క్లారిఫికేషను ఆధారం చేసుకుని చెబుతున్నారు కాని దానినే విత్ డ్రా చేసుకుంటే వేరే చెప్పవలసిన అవసరం ఉండదు కదా.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి : కోర్టు జడ్జిమెంట్సు ఉన్నాయి. ఇంతకు ముందు దీనికి సంబంధించి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. సివిసి ప్రకారం ప్రభుత్వం ఆయిలు ఇంజన్లు, ఎలక్ట్రిక్ మోటార్లు, విత్తనాలు వంటి వ్యవసాయానికి సంబంధించిన ఐటమ్స్ పరికరాలు జప్తు చేయడానికి వీలులేదు. సన్నకారు రైతులకు సంబంధించిన వ్యవసాయ పరికరాలకు సంబంధించి ఆదేశాలు ఇస్తాం. చాలా ట్రాక్టర్లు కూడా ఉన్నాయనుకోండి.

శ్రీ పి. సుబ్బయ్య : ఇకముందు జరుగవు అన్నారు. బాగానే ఉంది. జరిగిన వాటికి సంబంధించి వెంటనే వాపసు ఇప్పిస్తారా? ఇప్పటికి చాలా ప్రాంతాలలో వర్షాలు లేక మంచినీళ్ళు లేక అవస్థలు పడుతున్నారు. 3చ82 ను మరొక ఆరు నెలలపాటు పొడిగిస్తారా?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి : నేను అది చెప్పలేను. అక్కడి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని పంటలను దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాలని ప్రభుత్వ అధికారులను కోరుతాను. వ్యవసాయానికి ఉపయోగపడే పరికరాలను వేటినైతే జప్తు చేసారో వాటిని తిరిగి ఇవ్వాలని ఈ దినమే ఆదేశాలు ఇచ్చి వాపసు ఇచ్చే ఏర్పాటు చేస్తామని చెబుతున్నాను. ప్రభుత్వానికి సంబంధించి ఇది ఖచ్చితమైన వైఖరి.

## PAPERS LAID ON THE TABLE

re : Notification issued under A. P. Motor Vehicles Taxation Act, 1963.

SRI M. MANIKYA RAO : Sir, with your permission, on behalf Sri C. Jagannatha Rao, Deputy Chief Minister, I beg to lay on the Table a copy of the notifications issued in the following G.Os., as required under sub-section (2) of section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963.

| G.O.No. and Date | Date of publication in the Gazette |
|---|---|
| 1. G.O. Ms. No. 295 TR & B (TR. II) Department, dated: 29-8-1981 | 28-1-1982 |
| 2. G.O. Ms. No. 370, TR & B (TR. II) Department, dated : 9-12-1981 | 25-2-1982 |
| 3. G.O. Ms. No. 371, TR & B (TR. II) Department, dated : 9-12-1981 | 25-2-1982 |
| 4. G.O. Rt. No. 1011 TR & B (TR. II) Department, Dated: 13-11-1981 | 18-2-1982 |
| 5. G.O. Rt. No. 1140, TR & B (TR. II) Department, dated : 23-12-1981 | 25-2-1982 |
| 6. G.O. Rt. No. 326, TR & B (TR. II) Department, dated : 13-4-1982 | 13-4-1982 |

CHAIRMAN : Paper laid on the Table.

Next item. Mr. Venkateswara Rao, will lay the paper on the Table.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- ఆన్ ఎపాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్ 1979–80 కి చెందిన రిపోర్టు శాసన సభలో పెడుతున్నారు. ఎడ్మినిస్ట్రేటివ్ రిపోర్టులు ఏ సంవత్సరానికి చెందినవైనా మరుసటి సంవత్సరం సభ ముందు పెట్టాలని ఇదివరలో స్పీకర్‌గా ఉన్న సుబ్బారెడ్డి గారి రూలింగ్ ఉంది. ఇప్పుడు పెట్టడం వల్ల ప్రయోజనం ఏమిటి?

Can any useful purpose will be served now? Can we have any discussion on this?

CHAIRMAN : It seems, there was some delay in disposal from the A.G.'s Office.

శ్రీ జి. సుందరరామయ్య :- 1970 మార్చి నెలాఖరుకు చెందిన ఆడిటు రిపోర్టు 1982 మార్చిలో పెడుతున్నారు జనరల్ బాడీ ముందు ఏడాప్ట్ చేయాలని. Let this be examined.

CHAIRMAN : Let him first place the Paper on the Table of the House.

re . Annual Report of the A. P. Industrial Infra-structure Corporation Limited for the year 1979-80.

SRI V. VENKATESWARA RAO : (MINISTER FOR SMALL SCALE INDUSTRIES PRINTING & STATIONERY) :

Sir, I beg to lay on the Table a copy of the Annual Report of the Andhra Pradesh Industrial Infrastructure Corporation Limited for the year 1979-80 together with the Audit Report and the comments of the Comptroller and Auditor General of India thereon, in compliance with Section 619A(3) of the Companies Act, 1956.

CHAIRMAN : Paper laid on the Table.

SRI V. VENKATESWARA RAO : The delay is mainly due to the delay in appointing the statutory auditors by the Central Government. There was change of system from mercantile system to costing system to avoid book profits. There was delay in receiving the comments from the Comptroller and Auditor General. These are the causes for delay in placing the Annual Report on the table of the House.

CHAIRMAN : You also please examine the statutory requirement as observed by the Hon. 'ble Members.

SRI V. VENKATESHWARA RAO : I will get it examined, Sir.

## PAPER PLACED ON THE TABLE

re : Report on the decisions of the Business Advisory Committee.

SRI A. MADAN MOHAN : Sir, I beg to place on the Table, a copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 2nd August. 1982.

CHAIRMAN : Paper placed on the Table.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1982-83. (General Discussion)

CHAIRMAN : Sri Ch. Rajeswara Rao has to start the discussion today.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు : అధ్యక్షా, ప్రభుత్వ దృష్టికి ఈ ఆర్థిక ప్రగతిలో వస్తున్న మౌలికమైన సమస్యలను అనేక సందర్భాలలో శాసన సభా వేదిక నుండి బడ్జెటు చర్చల సమయంలోను ఇతర సందర్భాలలోను తేవడం జరుగుతోంది. ఐదు సంవత్సరాలుగా మనకు రాష్ట్ర ప్రభుత్వం ఉంది కాని నిజానికి ప్రభుత్వం లేదు. టెక్నికల్‌గా ఉంది. వాస్తవంగా లేదు

శ్రీ బి. లింగయ్య (డొమ్మట్) :- అట్లా అనడం న్యాయం కాదు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :- చాలా న్యాయంగా చెబుతున్నాను. సమస్యలను అర్థం చేసుకుని, జటిలమైన సమస్యలను ...

శ్రీ ఎ. వీరప్ప :- టెక్నికల్‌గా గవర్నమెంటు ఉందంటే టెక్నికల్‌గా అపోజిషను ఉంది. ఫర్ ది నేమ్ సేక్ ఉంది.

SRI CH. RAJASWARA RAO : That is the wrong motion, Sir. However, let attention need not be diverted, Sir.

అందుకే ఈ పరిస్థితి ఉంది. ఆ సాహసంతోనే ఇంత నిర్లక్ష్యంగా ఉన్నది. దేశాన్ని ప్రజలను మరిచిపోయి అనుక్షణం చేస్తున్నారు. ఈ మౌలికమైన సమస్యలను పట్టుకుని ఈ సమస్యలు పరిష్కారమైతే ఆర్థిక ప్రగతికి ప్రధానమైన మూలకందమని అనుకునే వాటిని పట్టుకోడంలో రాష్ట్ర ప్రభుత్వం ఒకటి తరువాత ఒకటి, అంతిమంగా ఇప్పుడు కూడా విఫలత చెందుతున్నదని నేను చాలా బాధపడుతున్నాను. గత్యంతరం లేక తిరిగి ఈ సమస్యలను వాటి ప్రాధాన్యతను ప్రభుత్వ దృష్టికి తేవాలని అనుకుంటున్నాను. నేను ఏ కోణాన కూడా ప్రతిపక్షంలో ఉన్నాం కనుక ఈ మాటలు చెప్పడం లేదని ఆర్థిక మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

11-30 a.m. చాలా హృదయవిదారకమైన పరిణామాలను పరిశీలిస్తే రాష్ట్రాభివృద్ధి ఇంతకంటే 10 సంవత్సరాల తరువాత, 20 సంవత్సరాల తరువాత సాధించుకొనవలసిన అభివృద్ధిని ఈనాటికే సాధించుకోగలిగేవారము కదా, వెనుకపడిపోతున్నామే, దానికిగల

కారణాలను అర్ధము చేసుకొనడం లేదు అనే బాధతో చెబుతున్నాను. ఈ విషయంలో వాస్తవాలు చెప్పడానికి ప్రయత్నం చేస్తాను. రాష్ట్రము అభివృద్ధి కాలేదా అంటే పంటలు పెరిగాయి, నీటిపారుదల సౌకర్యాలు పెరిగాయి, ఎలక్ట్రిసిటీ జనరేషన్ పెరిగింది. కన్‌సమ్‌ప్షన్ పెరిగింది. పౌరుల జీవన ప్రమాణము పెరిగింది. పెరగవలసినంత అభివృద్ధి పెరగడంలేదు. ఏ అభివృద్ధి జరగడములేదని చెప్పేవారు ప్రతిపక్షములో వుండ డానికి వీలులేదు. అభివృద్ధి సాగుతున్నది. ఈ అభివృద్ధి ప్రపంచ వ్యాప్తముగా సాగుతున్నది. మన రాష్ట్రములోనూ సాగుతున్నది. అభివృద్ధికి తగ్గట్లుగా అవసరాలు పెరుగుతున్నాయి. అభివృద్ధి క్రమము ఎంత? దాని గమనము ఎంత? పూర్తిగా వెనుకపడిపోవుట వల్లనే ఆర్థికాభివృద్ధి, వనరుల అభివృద్ధితోపాటు దారిద్ర్యము కూడ అభివృద్ధి చెందుతున్నది. దారిద్ర్యము తగ్గడములేదు. సంపద పెరుగుతూ వుంటే, దారిద్ర్యము పెరగడానికి గల కారణము ఏమిటి? పెద్ద పెద్ద ఆర్థికశాస్త్రవేత్తలు చెబుతున్నారు. గోల్ విత్ సోషల్ జస్టిస్, ప్రణాళికా సంఘము మన అభివృద్ధిని రెవ్యూచేస్తూ హెచ్చరికలు చేస్తూ వున్నది. మీరు అభివృద్ధిని ఏమాత్రము సాధించినా దానికనుగుణ్యమైన సాంఘిక న్యాయాన్ని, బడుగు ప్రజల జీవన ప్రమాణము పెరుగుదలకు, బడుగువర్గాల ప్రజల సమస్యలు పరిష్కారము జోడించబడాలి, అప్పుడే గణనీయమైన స్థాయిలో దేశవ్యాప్తముగా అభివృద్ధి ప్రజాజీవితములో ప్రతిబింబిస్తుంది లేకపోతే కొన్ని ప్రాంతలలోనే, కొంతమంది ప్రజలలోనే అభివృద్ధి కన్పిస్తుంది, మిగతా ప్రజలలో విపరీతమైన దారిద్ర్యము కన్పిస్తుంది అని చెప్పారు. అది ఒక్క ఆంధ్రదేశములోనే కాదు, యావత్తు భారతదేశములోనూ వుంది. మనము అక్షర క్రమముగా మొదటి రాష్ట్రమైనా అభివృద్ధిలో వెనుకపడి వున్నాము. ఆ పరిస్థితికి కారణము ఏమిటి? కొన్ని వివరాలు మనవిచేస్తాను. 1955-56 నుంచి 1981-82 వరకు గల తలసరి ఆదాయం చూద్దాము. 1956 లో మొత్తము భారతదేశములో తలసరి ఆదాయము నెలకు రు. 24/-లు వుంటే ఆంధ్రదేశములో రు. 20/-లు వుంది. 1960-61 లో భారతదేశములో రు. 27/-లు వుంటే ఆంధ్ర దేశములో రు. 24/లు వుంది. 1970-71 లో భారతదేశములో రు. 49/లు వుంటే ఆంధ్రదేశములో రు. 35/లు వుంది. 1980-81 కి రు. 53/ లకు, 1982-83 కి 60 రూపాయలకు వచ్చాము. నెలకు రు. 65/ల కంటే తక్కువ ఆదాయము వచ్చే వారంతా బిలో పావర్టీ లైన్ అని చెబుతున్నారు. ప్రపంచ బ్యాంక్ అధ్యక్షులు, పెట్టుబడిదారీ వ్యవస్థను ప్రోత్సహించే వారిలో అగ్రగణ్యులైన మెక్నామరా దారిద్ర్యము ఏమూలం పెరుగుతున్నదో కనిపెట్టి కూర్చొనగలిగిన సమర్థుడు. ప్రపంచములో 80 కోట్ల మంది దారిద్ర్యరేఖకు దిగువన వుంటే భారతదేశములో 35 కోట్లు దారిద్ర్య రేఖకు దిగువన వున్నారు. ఆంధ్రదేశములో 2 కోట్ల 80 లక్షలు దారిద్ర్యరేఖకు దిగువన వున్నారు. నెలకు రు. 65/లు కూడ రానివారు వున్నారు. దీనిని ఎవ్వరూ కాదనడానికి

లేదు. దీనికి గల కారణము ఏమిటి? ఆంధ్రదేశములో 48 శాతము జనాభా పావర్టీలైన్ క్రింద వున్నారు. 52 శాతం వుండి, 54 శాతం వుంది. ఇప్పుడు 48 శాతమునకు వచ్చాము. దీనికిగల చిహ్నాలు చాల శాశ్వతగా పరిశీలించాలి. నిరుద్యోగుల సంఖ్య 1975 లో 6, 46, 000 వుంటే 35, 000 మందికి ఉద్యోగవసతి కల్పించబడింది. 6, 11, 000 మంది మిగిలి వున్నారు. 1976 లో 9, 65,000 మందిలో 51,000 మంది ఉద్యోగవసతి కల్పిస్తే 8 లక్షల 78 వేల నిరుద్యోగులు మిగిలివున్నారు. 1977లో 10 లక్షల 32 వేల మంది వుంటే 52,000 మందికి ఉద్యోగ వసతి కల్పించారు. 8 లక్షల 9 వేల మంది మిగిలి వున్నారు. 1978లో 12 లక్షల 5 వేల మంది నిరుద్యోగులు వుంటే 50,000 మందికి ఉద్యోగ వసతి కల్పించారు. 10 లక్షల 7 వేల మంది మిగిలివున్నారు. 1979 లో 13 లక్షల 63 వేల మంది నిరుద్యోగులు వుంటే 36,000 మంది ఉద్యోగవసతి కల్పించారు. 12 లక్షల 61 వేల మంది నిరుద్యోగులు లైవ్ రిజిష్టరులో వున్నారు. గత సంవత్సరాలలో ప్రతి సంవత్సరము 2 లక్షల మంది యువకులు గ్రామీణ ప్రాంతాలలో గాని పట్టణ ప్రాంతాలలో గాని ఎడ్యుకేటెడ్ అయితే నేమి, అన్ ఎడ్యుకేటెడ్ అయితే నేమి నిరుద్యోగుల సైన్యములో చేరుతున్నారు. ఈ రాష్ట్రములోనే కాదు, అఖిలభారత స్థాయిలో పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నాను. ఈనాడు పేదరికముపైన ఎటాక్ చేయాలి అంటే పావర్టీ లైన్‌కిదిగువన వున్నవారిని ఏవిధంగా పైకి తీసుకురావాలి? దానికి గల పథకము ఏమిటి? ఏ పరిష్కార మార్గాన్ని అనుసరిస్తున్నారు అన్నవుడు సామ్రాజ్యవాద, గుత్త పెట్టుబడిదారీ వర్గాల అనుసరించే మార్గాన్నే ఈ కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి. ఆమార్గాలనే ఇందిరాగాంధీ అనుసరిస్తున్నారు. భాష మారవచ్చు, పద్ధతి మారవచ్చు. కాని అసలు సినలు పద్ధతి అదే. ఆ పద్ధతివల్ల సమస్య పరిష్కారము కావడములేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుంది. నిద్యోగుల సంఖ్య పెరుగుతోంది, దారిద్ర్య రేఖకు దిగువన వున్నవారి సంఖ్య పెరుగుతున్నది. దేశ సంపద ఎక్కువ అయినా దారిద్ర్యరేఖకు దిగువన వున్నవారి సంఖ్య ఎక్కువ అవుతున్నది. వారు అనుసరించే పరిష్కార మార్గాలను పరిశీలన చేస్తాను. ఈ మధ్య ఆర్థికమంత్రిగారు నాతో మాట్లాడుతూ అన్నారు. ఒరిజినల్‌గా ఆలోచన చేసి మౌలికముగా ఎటాక్ చేయాలనే ప్రయత్నం చేస్తాను అన్నారు. టూలేట్, వారూ చాల లేట్‌గా వచ్చారు అని చెప్పాను. దేశానికి ఇది ఒక గడ్డు సమస్యగా తయారైనది. దారిద్ర్యాన్ని ఎదుర్కొనడానికి కొన్ని స్కీములు తయారు చేశారు. రూరల్ ఎంప్లాయిమెంటు ప్రోగ్రామ్, జిల్లా రూరల్ డెవలప్‌మెంట్ ఏజన్సీద్వారా సన్నకారు, చిన్నకారు వెనుకబడిన తరగతులవారికి యిచ్చే సహాయము, డ్రాట్ ప్రోన్ ఏరియా ప్రోగ్రామ్ అని అన్నీ కలిపి మినిమమ్ నీడ్స్ ప్రోగ్రామ్ అని పెట్టారు. కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి స్టడీ చేస్తున్నారు. మినిమమ్ నీడ్స్ ప్రోగ్రామ్‌ని

అమలు చేసి గ్రామీణ ప్రాంతాలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ ఏర్పాటుచేసి రోడ్స్ విద్యుచ్ఛక్తి, మంచినీరు సరఫరాకు కొన్ని కార్యక్రమాలను తీసుకొన్నారు బాగానేవుంది. గత 10 సంవత్సరాలుగా మనము అనుసరించిన కార్యక్రమాలను చూద్దాము. కొన్ని క్లష్టర్ స్కీములు పెట్టారు. ప్రతి బ్లాక్‌లోను 300 కుటుంబాలను తీసుకొని వారి ఆర్థికాభివృద్ధికి కొన్ని పథకాలు వేసి కొంత ప్రభుత్వం యిచ్చి కొంత బ్యాంక్స్‌నుంచి లోను యిప్పించి స్వయం ఉపాధి కార్యక్రమాలను ఏర్పాటుచేసి స్వావలంబన సిద్ధాంతానికి పునాదులు వేసి, ఆ విధంగా గ్రామీణ ప్రాంతాలలోని ప్రతికుటుంబము తనసొంతకాళ్ళమీద నిలబడేదానికి ప్రయత్నము చేస్తున్నాము ఇది చక్కటి సిద్ధాంతము అని చెబుతున్నారు. దానిలో జరిగే కుంభకోణాలు, లంచగొండితనం, జాప్యం, దుర్మార్గం నేను చెప్పవలసిన పనిలేదు. అవన్నీ లేవని అనుకోండి, ఆ వివరాలు తరువాత చెబుతాను. ఒక సంవత్సరంలో ఒక లక్ష కుటుంబాలు దారిద్ర్య రేఖకు పైకి వస్తుంటే అంతా సవ్యంగా జరిగితే రెండు లక్షల కుటుంబాలు క్రిందకు వస్తున్నాయి. దారిద్ర్యం పెరుగుతున్నది. దీనికి చికిత్స ఏమిటి? మీరు వేసిన ఔషధం వల్ల జబ్బు తగ్గడం లేదు. అంతర్గతంగా వున్న అసమానతను ఎరాడికేట్ చేయనిదే మీరు ఎన్ని వందలకోట్లు ఖర్చుపెట్టినా పేదరికాన్ని పారద్రోలటం మీ శక్తి కాదు. ఎన్ని సంవత్సరాలు పరిపాలన చేసినా ప్రయోజనంలేదు. ఇది చారిత్రక సత్యం. దీనికి ఆర్థికమంత్రిగారు ఏమి చెబుతారని అడుగుతున్నాను. అంతర్గతంగా వున్న అసమానతలను తొలగించడానికి మౌలికమైన మార్పులు తీసుకు వచ్చినప్పుడే ఇన్ని కోట్లు ఖర్చుపెట్టినా ప్రయోజనం వుంటుంది. లేకపోతే బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది. ఎక్కడ పడితే అక్కడ నుండి అప్పులు తెస్తున్నారు. వేల రూపాయలు తెస్తున్నారు. పంపకం చేస్తున్నారు, తింటున్నారు, త్రాగుతున్నారు. కాని సాంఘిక అభివృద్ధి శూన్యం. సాంఘిక పరిమాణం మృగ్యం. ఇన్ బిల్ట్‌గా స్ట్రక్చరల్ ఛేంజెస్ మీరు తీసుకురావాలి. మేము భూసంస్కరణల గురించి మాట్లాడితే అదే పాత పాటే అంటారు. భూసంస్కరణలను ఎంత కాదన్నా ఈనాడు గ్రామసీమలలో కాన వస్తున్న వ్యత్యాసాలకు మూలకారణం భూమి పంపకంలో వున్న అసమానతలే. గ్రామాలలో అనేక ఆస్తులు, భవనాలు, వ్యాపారాలు వున్నాయి. గ్రామీణ అసమానతకు, ఎసెట్స్‌లో వున్న తారతమ్యాలు ఎక్కువగా వుండటం వల్ల మనం ఎన్ని ఇచ్చినా అవి పై వారికే పోతున్నాయి. ఎన్.ఆర్.డి.పి. అన్నాము. వాటి గురించి గ్రామాలలోని ప్రజలకు చెప్పేది ఎవరు? పైరవి చేసేవాడు ఎవరు? డబ్బు తెచ్చేది ఎవరు? గ్రామానికి పది లక్షలు ఇస్తే పేదవారి చేతుల్లోకి నాలుగైదు లక్షలన్నా చేరుతున్నదా అంటే లేదు. మధ్యలో కరణం వుంటాడు, పట్వారి వుంటాడు, తహసిల్దార్ వుంటాడు, ఇంకెంతమందో ఆఫీసర్లు వుంటారు. వారు కాజేస్తున్నారు. నీడీపూర్‌కు మూడోవంతు కూడా దక్కడం లేదు. మా రూల్స్ పకడ్‌బందీగా వున్నాయి. మా ఆఫీసర్స్ బాగా పనిచేస్తున్నారు

అంటారు. మనమందరం కలసి ముందుగా ఆర్థిక అసమానతలను దూరంచేయాలి. పైన వున్నవారి కోరలుపీకి, వారి గుట్టురట్టుచేసి కష్టజీవులను పైకి తీసుకువచ్చినప్పుడే అది విప్లవాత్మకమైన మార్పు. దీనికి ఆర్థిక మంత్రిగారు ఖర్చు పెట్టనక్కరలేదు. కాని మీకు అటువంటి సంకల్పబలం లేదు. సాహసం లేదు. 1983 నాటికి భూసంస్కరణల ఖాతా చాప చుట్టుకుపోతుందని కేంద్రం అంటున్నది. భూసంస్కరణలు తీసుకురావడం సాధ్యం కాదా? ముందు కోటి ఎకరాలు వస్తుందనుకున్నాము. 50 లక్షల ఎకరాలు వస్తుందనుకున్నాము, 30 లక్షలు వస్తుందనుకున్నాము. పది లక్షలు వస్తుందనుకున్నాము. ఆంధ్ర ప్రదేశంలో నాలుగు లక్షల ఎకరాలు కూడా రాలేదు అది కాలేదు కాబట్టి వదులుకొందామనుకొంటున్నారు. It is an abject surrender to landlordism. కాని పేద ప్రజల అభివృద్ధి కొరకు ఖచ్చితమైన మార్గాన పోవడానికి సాహసించడంలేదు. సంకల్పబలం లేదు. కాంగ్రెస్ ఐలో చాలా మంది మేధావులు శాస్త్రపరిశీలన చేసి సాంఘిక వ్యవస్థలో మౌలికమైన మార్పులు తేవాలనుకొనే వారు వున్నారు కానీ, ఎందుకో వారి మాటలు సాగడంలేదు ఒకరు చెప్పిందే అక్కడ నడుస్తున్నది తప్ప సామాన్య ప్రజల అభిప్రాయాలకు విలువ రావడంలేదు. తన ఉద్యోగం నిలబెట్టుకోవాలన్నా, తన పదవి నిలబెట్టుకోవాలన్నా పైవారు చెప్పింది ఫాలో కావాలి అనే ధోరణిలో వున్నారు. ఇక ఎసెట్స్‌కు సంబంధించిన లెక్కలు చూస్తే ఆంధ్ర రాష్ట్రంలో 80 పర్సంటు జనాభాలో పది పర్సంటు ఎసెట్స్ వున్నాయి. 20 పర్సంటు వారి చేతుల్లో 90 పర్సంటు ఎసెట్స్ వున్నాయి. భూమి అసమానత కావచ్చు, ఇతర ఆస్తులు కావచ్చు, అందువల్ల పెద్ద ఎత్తున నష్టం వస్తున్నది అందుకొరకు వాటి మీద ధ్వజం ఎత్తండి, వాటిని తొలగించండి. అందుకొరకు చట్టాలు తీసుకురండి అందుకొరకు కార్యక్రమాలు వేయండి. అందుకొరకు కమిటీలు వేయండి. అందరం కలసి ఏకోన్ముఖంగా ఏకాభిప్రాయముతో శత్రువును వెంటాడి యీ సంఘములో మౌలిక మార్పుతీసుకొని వద్దాము. దానికి సిద్ధంగా వున్నాం. మూడవ అంశం. మనది వ్యవసాయ రాష్ట్రం. వ్యవసాయం ప్రధాన జీవనోపాధి. నిరుద్యోగాన్ని పరిష్కరించాలన్నప్పుడు పారిశ్రామికాభివృద్ధితో నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని ఆశించడంలేదు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 35 సంవత్సరాలు. అంతకుముందు 50 సంవత్సరాలు, అంటే 70, 80 సంవత్సరాల పారిశ్రామికాభివృద్ధి తరువాత భారతదేశంలో 3 పర్సంటు జనాభా పరిశ్రమలలో వున్నారు. మహా అయితే అందరు కలిస్తే 4 పర్సంటు వుంటారు. తెల్ల చొక్కాలు, నల్ల చొక్కాలు, ఖాకు చొక్కాలతో కలిపి పెద్ద భారం అంతా భూమి మీద వుంది. ఆ భారాన్ని తగ్గించవలసి వుంది. పరిశ్రమలు కావలసిందే. పారిశ్రామికాభివృద్ధి వల్ల నిరుద్యోగం తగ్గుతుంది. కాని పెచ్చు పెరుగుతున్న హనుమంతుని తోకలాగ పెరుగుతున్న నిరుద్యోగాన్ని, పరిష్కరించాలంటే వ్యవసాయ రంగములోనే పరిష్కారమార్గం

చూడాలి. వ్యవసాయ వ్యవస్థలో మార్పు తీసుకురావాలి. వ్యవసాయానికి పరిశ్రమకు పోటీ పెట్టడంలేదు. కాని వ్యవసాయముతో సాంకేతిక నైపుణ్యాన్ని ప్రవేశపెట్టి నీటి పారుదల సౌకర్యాలను పెంచి భూమిని పెంచి వ్యవసాయ వృత్తికి గౌరవపదమైన ప్రతిపత్తిని కల్పించి దానికి డిగ్రీలు యిచ్చి లాగులు, చొక్కాలు, వేసుకొని యంత్రాలు పట్టుకొని పొలాల్లో పని చేయడానికి గౌరవమైనటువంటి పద్ధతులలో విద్యార్థులకు తర్ఫీదు యిస్తే యీ వ్యవసాయం మన రాష్ట్రములో ప్రతి సంవత్సరం పెరుగుతున్న రెండు లక్షల నిరుద్యోగులను మాత్రమే గాదు 5 లక్షల మంది యువకులను అబ్జార్బ్ చేసి ముందుకు తీసుకువెళ్ళే సామర్థ్యం కలిగివుంది. దానిని గాలిలో వదిలిపెడుతున్నాము. ప్రకృతి వైపరీత్యాలకు వదిలిపెడుతున్నాము. ఏదో అగ్రికల్చర్ ఆఫీసరు, డెవలప్‌మెంటు ఆఫీసరు అని 4 కోట్లు యిచ్చి వ్యవసాయ అభివృద్ధి అంటే కాదు. వ్యవసాయ ప్రాతను గుర్తించాలి. అందుకని గో బ్యాక్, టర్న్ టు అగ్రికల్చర్. అందులో అనేక మార్పులు తీసుకురండి. పంటల అభివృద్ధి జరిగింది. స్వాతంత్ర్యం వచ్చిననాడు ఆంధ్ర రాష్ట్రం 50 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు అభివృద్ధి చేస్తే యీనాడు కోటి 13 లక్షల ఆహార ధాన్యాలను పండిస్తున్నాం. భారత దేశములో కూడ బాగా పెరిగింది. గ్రోథ్ 2.1, 3.4 పర్సంటు వచ్చింది. కాని మానవ గ్రోథ్ కూడ అయింది. జనాభా రెట్టింపు అయిపోయింది. పెరుగుతున్నది. కాబట్టి యీ పెరుగుతున్న జనాభాను తగ్గించడమే అన్ని సమస్యలకు పరిష్కార మార్గం అని చెప్పే మూర్ఖులు వున్నారు. ఆ మూర్ఖులతో అంగీకరిస్తాను. జనాభా తరుగుదల కూడ పరిష్కార మార్గాలలో ఒకటిగా ప్రయత్నం చేయవచ్చు. కాని నాగరిక ప్రపంచములో అనాగరికతను, దారిద్ర్యాన్ని, బడుగుతనాన్ని పెంచడానికి యీ జనాభా పెరుగుదలే కారణమని వుపన్యాసం చేస్తే యీ మానవుడు ఎందుకు వుండాలి. మొదట్లోనే తల్లిదండ్రులు స్టెరిలైజు చేసుకుంటే వీడు పుట్టకపోతే బాగుండేదికదా. అందుకని అది పరిష్కార మార్గం కాదు పరిష్కార మార్గం సమస్యలను ఎదిరించి ఉత్పాదకశక్తిని పెంచడం-కోటి 13 లక్షల ఆహారధాన్యాలు పండిస్తున్న ఆంధ్రప్రదేశ్‌లో తలసరి ఆహారధాన్యాలు 1979లో గ్రామీణ ప్రాంతములో పేదవాడు ప్రతిరోజు 480 గ్రాములు ఆహారం పొందుతూ వుంటే 1981-82 నాటికి అది 459 గ్రాములకు తగ్గింది, పంటలు పండుతున్నాయి, వుత్పత్తి పెరుగుతున్నది. భోజనం పౌష్టిక ఆహారం యిస్తామంటే 20 గ్రాములు రోజుకు తగ్గుతున్నది. జనాభా పెరగడం వల్ల భోజన అవసరాలు పెరగడం, పాలు యిచ్చే పశువులకు, గేదెలకు ఆహారం కావడం వల్ల అనేక విధాల ఆహార అవసరాలు పెరగడం వల్ల యీ ఆహార ధాన్యాల పెరుగుదల సరిపోవడం లేదు. ఇక్కడ ఒక విషయం మనవి చేస్తాను. మనము 60, 70 కోట్ల జనాభాకు వచ్చాము. 70 కోట్ల జనాభాగల భారతదేశములో 13 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు పండిస్తున్నాము. వంద కోట్ల జనాభా గల చైనా దేశములో—మన తరువాత

ఒక సంవత్సరానికి స్వాతంత్ర్యం సంపాదించింది — యీనాడు 50 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు పండిస్తున్నారు. ఇండియా కంటే మూడు రెట్లు. జనాభా కూడా రెట్టింపు వుండవచ్చు. ఆహార ధాన్యాల వుత్పత్తి 13 × 3 = 39, 40 కోట్లు దాటింది ఎందుకు చేస్తున్నారు వారు. ఎలా చేస్తున్నారు వారు? సంఘాన్ని ఒక నాయకత్వం క్రింద వుంచారు. సంఘాన్ని వుత్పత్తి కార్యక్రమములో ఉంచారు. దించుతున్నారు. ఆహార సమస్య పరిష్కారం అయింది. మనవద్ద ఆహార సమస్య పరిష్కారం కాలేదు గదా పౌష్టికాహారం తగ్గిపోతున్నది. పౌష్టికాహారం కావాలని ముఖ్యమంత్రిగారిని ఆర్థిక మంత్రి గారిని కోరితే 4 కోట్లు పిల్లలకు మధ్యాహ్న భోజనానికి సాయంత్రం భోజనానికి అని యిస్తారు. అది పరిష్కార మార్గమా?

You are tinkering with superstructure things.

అసలు సమస్యను పట్టించుకోవడం లేదు. మళ్లీ పది కోట్లు పంచి పెడుతాము, దానితో పిల్లలు పరమాన్నం తిని జై అంటారు అనుకుంటున్నారు. సాంఘిక సమస్యలకు పరిష్కార మార్గం యిదేనా? బాధ్యత గల ప్రభుత్వం చేయవలసిన మార్గం యిదేనా? ఎన్నికలలో మీరు ఓడిపోవడానికి చెప్పే మాట కాదు. మీరు మేము అందరం కలసి దేశానికి సేవ చేయడానికి 30, 40 ఏండ్లుగా జీవితం అంకితం చేసిన తరువాత పరిస్థితులు చూస్తూ వుంటే ఏమి చెప్పాలి? కాబట్టి వ్యవసాయం సమస్య జటిలమైనటువంటిది. ఉత్పత్తిని పెంచాలి, విస్తీర్ణం పెంచాలి, జనాన్ని కేంద్రీకరించి పని చేసేట్లు చేయాలి. విద్యా విధానంలో మార్పులు తెచ్చిన వ్యవసాయ విద్యను గుర్తింపుకు తెచ్చి దానికి గౌరవ ప్రదమైనటువంటి ప్రతిపత్తిని తీసుకు రావాలి గ్రామీణ ప్రాంతములో వ్యవసాయ రంగములో వున్న ఆ సమస్యలను గురించి చెప్తాను. అది ఆర్థిక మంత్రి కాదనలేరు. వారు రుజువు చేసి సమాధానం చెబితే తలవంచుకొని వారి సిద్ధాంతాన్ని అంగీకరిస్తాను. ఇవాళ కోటి 13 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు పండుతుంటే 50 లక్షల టన్నులు మార్కెటులోకి వస్తున్నాయి. ఆ 50 లక్షలు మార్కెటులోకి వస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానం వల్ల ధరలలో వున్న అవకతవకల వల్ల చాలా గందరగోళ పరిస్థితి వచ్చింది. ప్రతి సంవత్సరం మనం కొనుక్కొని తినే వస్తువుల—నూనె, గుడ్డలు మొదలుకొని మనం 16 వస్తువులు వాడుతున్నాము—పెరుగుదల సూచీని వ్యవసాయ పంటల ధరలు పెరిగిన సూచీతో పోలిస్తే 1950 కి 82 తో పోలిస్తే యీ సూచీకి 50 పాయింట్లు 56 పాయింట్ల డిఫరెన్సు వుంది—82లో. ఎందుకు వ్యత్యాసం? పారిశ్రామిక సరుకుల వుత్పత్తి ద్వారా పారిశ్రామిక వేత్తలు తామే సరుకుల ధరలు నిర్ణయిస్తూ లాభాలు ఆర్జించుచున్నారు. కాని వ్యవసాయ పంటలు పండించి 50 లక్షల టన్నులు ఆహార ధాన్యాలు అంగట్లో అమ్ముకోడానికి తెచ్చిన రైతులు, అంగట్లో పెట్టాను, కొనవయ్యా దొర అని కేకలు వేయవలసిందే తప్ప ధరలు నిర్ణయించే అధికారం

రైతులకు లేదు. అరణ్య రోదన అయిపోయింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరల సమస్యపై తమ ఆలోచనను కేంద్రీకరించకుండా చేయకుండా, గుత్త పెట్టుబడిదారులు విదేశీ వ్యాపారులతో కుమ్మకయిన అంతర్జాతీయ మార్కెటులో తక్కువ ధరలకు అమ్ముకుని లాభాలు సంపాదించుకొనే ప్రజావ్యతిరేకమైనటువంటి దోపిడీదారుల ఆలోచనకు గురి అయి వారి సలహాలను నమ్మి, వారి సలహాలను పాటించి వ్యవసాయి పంటల ధరలకు పారిశ్రామిక వస్తువుల ధరలకు మధ్యన స్వారూవ్యత, సమానత్వం, పారిటీ అనే ప్రిన్సిపుల్‌కు తయారుగా లేరు, సాహసముతో సాధించలేరు.

12-00 noon ఏమి జరుగుతున్నది మనవి చేయమంటారా? 50 లక్షల టన్నుల ఆహార ధాన్యాలకు ఒక్కొక్క క్వింటాలుకు 10 రూ॥లు వ్యత్యాసం. క్వింటాలుకు 10 రూ.ల వ్యత్యాసంతో ప్రతి సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌లో అన్నం పండించే రైతు 50 కోట్ల నికర ఆదాయాన్ని కోల్పోతున్నాడు. 50 కోట్లు మినిమం. అసమానమైన ధరలవల్ల రైతు పండించిన శక్తికి అదనపు విలువను అనుభవించకుండా గుత్త పెట్టుబడిదారులు, మధ్యదళారీలు, ప్రపంచ మార్కెటుకు ఎగుమతి చేసే వారు—అందరూ పంచుకొంటున్నారు. కనీసం 50 కోట్లు అయినా పోతున్నది. చెరకు సంగతి చెప్పనక్కరలేదు, జనపనార సంగతి చెప్పనక్కరలేదు, ప్రత్తి సంగతి చెప్పనక్కరలేదు, నూనె ధాన్యాలు ఇవన్నీ కలిపి చూస్తే కనీసం ఇంకొక 100, 150 కోట్ల రూ.లు కనీసం ప్రతి సంవత్సరం మధ్య దళారీల, గుత్త పెట్టుబడిదారీ వర్గాల చేతులలోకి పోతున్నది. అందరికి న్యాయమైన గిట్టుబాటు ధర కావాలనే కోరిక నాకు ఉంది. మీరు 150 కోట్లు ఎత్తుకు పోతున్నారు. 150 కోట్లు అంటే ఏమిటి? 5 సంవత్సరాలకు 150 కోట్లు చొప్పున 750 కోట్లు అవుతుంది. ఒక పంచవర్ష ప్రణాళికలో 750 కోట్ల నికర ఆదాయాన్ని అన్ ఈక్వల్ టెరమ్స్ ఆఫ్ ట్రేడ్‌వల్ల గ్రామీణ ప్రాంతం నుంచి పెద్ద పెద్ద వారు తీసుకొని పోతున్నారు. ఎస్.ఆర్.ఇ.పి. క్రింద, డి.ఆర్.డి.ఎ. క్రింద, డ్రాట్ ప్రోన్ ఏరియా క్రింద మినిమం నీడ్సు ప్రోగ్రాం క్రింద 1974 నుంచి 1980 వరకు 5 సంవత్సరాలలో ఈ అన్ని రకాల కార్యక్రమాల క్రింద పేదరికాన్ని పారద్రోలె పథకం క్రింద మన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో 96 కోట్ల 82 లక్షలు ఖర్చు పెట్టింది. 5 సంవత్సరాలలో 100 కోట్లు మీరు అనేక పేర్లతో పిలిచే అభివృద్ధి కార్యక్రమాల ద్వారా పేదవారిని పైకి తీసుకొని వచ్చుటకు ఖర్చు పెట్టారు. అదే 5 సంవత్సరాలలో అదే పేద ప్రజల శక్తిని 750 కోట్ల రు.లను గుత్తపెట్టుబడిదారి వర్గం ఎత్తుకొని పోయింది. నడిబజారులో దోపిడి చేస్తున్నట్లు చేస్తున్నారు. 1980 నుంచి 1985 వరకు ఈ ప్రణాళికలో మీరు ఇన్ని ప్రోగ్రామ్సు ద్వారా 378 కోట్ల 14 లక్షలు ఖర్చు పెట్టాలని నిర్ణయం చేసారు. పెట్టుబడిదారి వర్గం పిక్‌పాకెట్ చేసి రు.లు 750 కోట్లు ఎత్తుకొని పోతూ

ఉంటే పట్టుకొని నడిబజారులో అడిగితే అన్నీ ఖర్చు అయినాయి మిగిలినవి 350 కోట్లు అని ఇస్తున్నారా? పెట్టుబడిదారీ పంథాలో అమెరికన్ సిద్ధాంతకర్త మాగ్నామారా లాంటివారు చెప్పిన మార్గంలో నడిస్తే వస్తున్నటువంటి కష్టసుఖాలు ఇవి మీరు ఎస్కేప్ కాలేరు 10 కోట్లు సంపాదన, 25 కోట్లు ఖర్చు, 15 కోట్లు అప్పు ఈ వ్యవస్థ ఏమిటి? మా సంసారం ఆలాగే సాగుతుందిలె అంటారా? 300 సంవత్సరాలు బానిసత్వం క్రింద నలిగినటువంటి మన ప్రజలను అభివృద్ధి చేద్దాము అంటే మన రాష్ట్రం భారతదేశంలో 11వ స్థానంలో ఉంది. మిత్ర రాజ్య సమితి ప్రపంచంలో 133 దేశాల పేర్ల లిస్టు ఇచ్చింది. అందులో ఇండియా ఎక్కడుందని చూస్తే పైన ఉన్న 100 దేశాలలో ఎక్కడా కనిపించలేదు. అప్పుడు క్రింది నుంచి చూస్తే 13వ స్థానంలో ఇండియా ఉంది. 133 దేశాలలో వెనుకబడిన తనంలో క్రిందినుంచి 13వ స్థానంలో పైనుంచి 120వ స్థానంలో ఉంది. ఇటువంటి వెనుకబడిన తనంతో ఉన్న మన దేశంలో జనాభా బాగా ఉండవచ్చు, ప్రోగ్రెస్ ఉండవచ్చు. కష్టపడుతున్నవారికి శ్రమకు తగిన ప్రతిఫలం ఉండటం లేదు, అది శూన్యం అయిపోతున్నది. ఇది హృదయాలను కదిలించే విషయం. దీనికి వ్యవస్థా పూర్వకమైన మార్పులు తీసుకొని రావాలి. పారిశ్రామిక సరుకుల ధరల సంగతి అగ్రికల్చరల్ ప్రయిసెస్ కమిషను వారిని అడగండి మీరు అనవచ్చు. వారికి చలనం లేదు. ఇటువంటి పద్ధతులలో ఈ సిస్టం ఆఫ్ ఎప్రోచ్‌ను తీసుకొని రండి. సమానత్వం తీసుకొని రండి. భూసంస్కరణలు ప్రవేశపెట్టండి. వ్యవసాయ పారిశ్రామిక పంటల ధరల మధ్య ప్రపోర్షను నిలబెట్టండి. రైతులు కొనుక్కునే ధరలు, పట్టణ ప్రజలు కొనుక్కునే ధరలు చూడండి. ఈ మధ్యన శ్రీమతి ఇందిరాగాంధి గారు పార్లమెంటులో ఒక స్టేట్‌మెంటు చేసారు. ఇన్‌ఫ్లేషన్ రేటు చాలా తగ్గుతూ వచ్చిందని చెప్పారు. నేను అంగీకరిస్తున్నాను. ప్రపంచ వ్యాపితమైన కారణాలవల్ల కొంతవరకు తగ్గింది. ప్రపంచంలోని కొన్ని దేశాలు తమ యొక్క డబ్బును అప్పుల రూపంలో పంపకం చేయడం వల్ల వ్యాపార సంబంధాలలో కొంత పునర్వ్యవస్థీకరణ జరిగటం వల్ల కొంత వరకు ఇన్‌ఫ్లేషన్ తగ్గినమాట వాస్తవం. కాని ఎక్కడ తగ్గింది. వ్యవసాయ పంటలు పండిన టైములో మార్కెట్లో అమ్మే ధరలు తరువాత ఆఫ్ సీజనులో మళ్ళీ కొనుక్కునే ధరలు చూస్తే 50% నుంచి 100% వరకు తేడా ఉంటుంది. అమ్ముకునే ధరలకు కొనుక్కునే ధరలకు 50% నుంచి 100% వరకు వ్యత్యాసం కనిపిస్తున్నది. హోల్‌సెల్ ప్రయిసెస్ పెరగడమనేది తగ్గింది. ఆ పెరిగే క్రమం తగ్గింది. ఇప్పుడు 3% కు వచ్చింది. మార్చి 81 నుంచి మార్చి 82 మధ్యలో ఈ రాష్ట్రంలో హోల్‌సెల్ ప్రయిసెస్ తేడా చూస్తే 3% వరకు వచ్చింది. అదే రోజులలో రిటెయిల్ ప్రయిసెస్—గ్రామస్థాయిలో, పట్టణ స్థాయిలో కొనుక్కున్నప్పుడు ఆ ధరల వ్యత్యాసం చూస్తే 12% నుంచి 20%వరకు పెరిగింది. హోల్‌సెల్

రేటు 3% పెరిగితే రిటెయిల్ రేటు 20% పెరిగింది కనుక ఐహు వరాక్ అను కొంటున్నారు. చాలా విజయం సాధించామని అంటున్నారు. రిటెయిల్‌లో పెరుగుతూ ఉంది. దానిని అరికట్టే పరిస్థితి వారికి లేదు. దానిని అపరేట్ చేసే శక్తి ప్రభుత్వానికి లేదు. వ్యాపారాన్ని జాతీయంచేసి, చక్కెర పరిశ్రమలను జాతీయం చేసి, జూట్ పరిశ్రమలను జాతీయం చేసి రేట్లను కంట్రోలు చేసి సరైన ధరలకు ప్రజలకు అందించే వ్యవస్థను ఏర్పాటు చేసి చిత్తశుద్ధిలేని ఈ ప్రభుత్వం ఇన్‌ఫ్లేషను కంట్రోలు చేసామంటే ఏడవమంటారా? నవ్వమంటారా? ఇదంతా మనం చూస్తున్నాము కదా. బజారులో సరుకులు ఎట్లాగున్నాయో చూడండి. 15%, 20% ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయి. రిటెయిల్ క్రయిసెస్‌లో. దానికి కారకులు ఎవరు? కంట్రోలు చేసే వారు ఎవరు? ఏ రాజకీయపార్టీ పరిపాలన చేస్తున్నది? ఏ ముఖ్యమంత్రి పరిపాలన చేస్తున్నారు? అని వారు గమనించవలసిన విషయాలు కావా? ప్రజలకు జవాబు చెప్పవలసిన బాధ్యత వారిది కాదా? అది చాలా ఆర్థిక సమస్యలతో కూడినది అంటారు. మాకు రోజురోజుకు వ్యాపారాలు కావాలి, ఎవరు ముఖ్యమంత్రి ఉండాలి, ఎవరు మంత్రులు ఉండాలి, ఎన్నాళ్ళు ఉండాలి అనే దానిలో మేము రాత్రింబవళ్ళు తలమునకలుగా ఉన్నాము అంటే నేను ఎక్స్‌క్యూజ్ చేయకలను.

మేము ఆలోచించడానికి వీలు లేదు అంటే నేను మిమ్ములనే తప్పు పడతాను. ఒక మాటలో చెప్పాలి అంటే, మీకు కోపము రాకపోతే మీరు ఒకరికిమించి మరొకరు అసమర్థులు, అసమర్థతలో నేను శూరుడుని అంటే వీకంటే శూరుడుని నేను అగ్రగణ్యుడిని నేను అసమర్థతలో అంటే ఇది నిజంగానే మనకు సిగ్గుచేటు. మా రాష్ట్ర ప్రభుత్వము మా పరిస్థితులు ఇట్లా ఉన్నాయి అని చెప్పుకుంటే మన రాష్ట్రానికి మన దేశానికి తల వంపుగా ఉంది. కాని వాస్తవాన్ని కాదనలేము. అందుకొరకు ఈ హోల్‌సేల్ ట్రేడుని ఈ ముఖ్యమైన వ్యాపార పరిశ్రమలను, జౌళి పరిశ్రమలను జనుము పరిశ్రమలను చెక్కెర పరిశ్రమలను జాతీయంచేసి———నేను డిటేల్సుకి పోవడం లేదు, చెక్కెర పరిశ్రమలో రైతుల గతి ఏమి అవుతున్నది జౌళి పరిశ్రమలో రైతుల గతి ఏమి అవుతున్నది, కాటన్ పరిశ్రమలలో ఏమి అవుతున్నది, ఎక్కడైనా ఏమి చూసినా కార్మికుల దోపిడి ఏమిటి, రైతుల దోపిడి ఏమిటి, వివరాలకు పోవడంలేదు. జనరల్ డిబేటు కాబట్టి కొన్ని ప్రిన్సిపుల్స్‌కి మాత్రమే కట్టుబడి మాట్లాడుతున్నాను. వీటిని జాతీయం చేసి ప్రైసును కంట్రోలు పెట్టి మీరు రిటేలు ప్రయిసుని కంట్రోలు చేసి అటువంటి డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ను స్ట్రీమ్ లైను చేసి——— గ్రామానికి అంతా పంపిణీ చేశాము అంటున్నారు, కొన్ని గ్రామాల వరకు లారీలలో వెళ్ళి సరుకులు ఇస్తున్నాము అన్నారు. నిజమే ఇస్తున్నారు. ఏమి ఇస్తున్నారు, ఎంత మందికి ఇస్తున్నారు? ఎన్ని రోజులు ఇస్తున్నారు? మొక్కుబడి కార్యక్రమాలతో ఏ దేశము బాగు

వడుతుంది అంటే మీరు నమ్మలేరు, మీకు తెలుసు, బాగా తెలుసు ఇది జరగదు అని, మీకు తెలుసు జరగదని, కాని ఈ గిమ్మిక్కు చేయాలి, ఈ గిమ్మిక్కు చేసి ఏదో విధంగా ఒక ప్రలోభం కల్పించి ఒక ప్రచారాన్ని సాగించి ఏదో గద్దెకి వెడతాము అనేటటువంటి తాత్కాలికమైన ప్రయత్నాలే తప్ప వాస్తవాన్ని ఎదుర్కొనేటటువంటి సాహసోపేతమైన ప్రయత్నాలు కావని మనవి చేస్తున్నాను. కాబట్టి పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ చాల ముఖ్యమైనది. దీనిని మీరు గట్టిగా అమలు వరచండి, నేను మనవి చేసిన వాటిలో నేను మరల నమ్ అప్ చేయనక్కరలేదు, బాగా తెలుసు. మీకు మళ్ళి మీరు డిబేట్సు అంటారు. అన్ని చాల కూలంకషంగా చెప్పాను. అయితే ఇక మంత్రిగారు చెప్పినారు, పెర్ కాపిటా ఇన్‌కంబాల పెరిగిందని-1980-81 లో ఆంధ్ర రాష్ట్రంలో 277 అయితే అఖిల భారతంగా 349 సంవత్సరానికి తలసరి ఆదాయం. ఆల్ ఇండియాలో కూడా సమతూకములేదుప్రభూ, 1980లో 306, 78లో 400 ఆల్ ఇండియా. కాబట్టి మనం తలసరి ఆదాయంలో, యావత్తు భారతదేశం యొక్క తలసరి ఆదాయమే చాల తక్కువగా ఉంటే దానితో కూడా నమతూకంగా రావడానికి ఇంకా చాల దూరముగా ఉన్నాము. విద్యా విషయానికి వస్తే చాల వెనుకబడి ఉన్నాము. 11,14 సంవత్సరాల పిల్లలు కానివ్వండి, అంతకన్న పై సంవత్సరాల పిల్లలే కానివ్వండి వాళ్ళ యొక్క శాతాన్ని చూస్తే అఖిలభారత అంకెలతో చూస్తే మనం చాల వెనుకబడి ఉన్నాము. హాస్పటల్సు ఒకలక్ష జనాభాకి ఆంధ్రప్రదేశ్‌లో 68 పడకలు ఉన్నాయి. ఆల్ ఇండియా ఏవరేజి 81 పడకలు. అది కూడా సరిపోదు. 500 కావాలి. ఆల్ ఇండియాలో 500 కావలని వస్తే ఇక్కడ ఎనభై ఒకటే ఉన్నాయి. ప్రపంచ నార్మల్ చూస్తే ఆ 81 కి బదులు ఆంధ్రప్రదేశ్‌లో 68 దే ఉన్నాయి. చాల వెనుకబడి ఉన్నాము. విద్యలో వెనుకబడి ఉన్నాము. వైద్యంలో వెనుకబడి ఉన్నాము. కొంతవరకు నీటి పారుదలలో ముందుబడి ఉన్నాము. నీటి పారుదలలో మనం సెకండు. అయితే నీటి పారుదల వినియోగించి ఈ నీరు ద్వారా సేద్యము చేయబడే ఎకరాలు చూస్తే మనకు ఏడవ స్థానం, లేక తొమ్మిదవ స్థానం. ఇది ఏమి కర్మ అంటే ప్రోజెక్టు కడుతున్నాము గాని డెవలప్‌మెంటు కావడంలేదు. నీరు అందించడంలేదు. పంటలు పండటం లేదు. ఇంకా వ్యవసాయం బాగా రావటంలేదు. కాబట్టి మనం డెవలప్ అవుతున్నామా? భారీ పరిశ్రమలు నిర్మించుకున్నాము. లేక పోతే భారీ ప్రోజెక్టులు విద్యుచ్ఛక్తి ప్రోజెక్టులు ఇరిగేషన్ ప్రోజెక్టులు కట్టుకున్నాము. వీటి యొక్క పీరియడ్ చాల కాలం అవుతుంది. 20 ఏళ్ళు 25 ఏళ్ళు అవుతూ ఉన్నది. ఆ రంగం డెవలప్ కావలసిందే. అందులో నేను ప్రశ్నించడంలేదు. ఇంకా కొన్ని ముందుకు పోదాము. కాని దానికి తోడుగా నేను మనవి చేసే స్ట్రక్చరల్ చేంజస్ కూడా మీరు తేస్తే ఈ దోపిడీ దొంగలుగా జేబులు కత్తిరించుకుని పోయే పద్ధతికి కనుక స్వస్తి చెప్పినట్లయితే ఈ

అభివృద్ధి ప్రయోజనానికి ఈ వేగానికి ఆ సాంఘిక న్యాయాన్ని సమకూర్చితే, అభివృద్ధి కొరకు సాంఘిక న్యాయం సమతూకంగా పోవడానికి ఆస్కారం ఏర్పడుతుంది. మీరు ఏమి చేస్తున్నారు. అభివృద్ధి అంకెలు చూపిస్తున్నారు. సాంఘిక న్యాయాన్ని కేవలం కొన్ని డాల్స్, పిన్షనమెంటులు, బాక్‌లెట్లు మందికి పంచిపెట్టే పద్ధతిలో దుగో 90 కోట్లు ఇచ్చాము. వంద కోట్లు ఇచ్చాము ఎన్.ఆర్.ఇ.పి. క్రింద అని చెప్పి తృప్తి పడుతున్నారే గాని అది కాదు సమస్యకు పరిష్కారం అని చెప్పి నేను మళ్ళీ ఒకసారి మనవిచేస్తున్నాను. కాబట్టి ఇటువంటి పరిస్థితిలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఇరిగేషన్ ఏరియా, ఈ డిటేల్స్, ఇండస్ట్రియల్ పొటెన్షియల్ ఏటి అన్నిటిలోనికి నేను పోను, ఆఖరికి ఏమిటి సొల్యూషను అని చెప్పినప్పుడు నేను మళ్ళీ చర్విత చరణంగా చెప్పనక్కరలేదు. మనకు ఉన్న పొటెన్షియల్ బాగా సద్వినియోగం చేసుకుందాము. ఇండస్ట్రియల్ పొటెన్షియల్, అగ్రికల్చరల్ పొటెన్షియల్, విద్యుచ్ఛక్తిలో మనం సాధించుకున్నటువంటి ప్రగతిని బాగా వినియోగం చేసుకోడానికి అవసరమైన స్ట్రీమ్ లైను కార్యక్రమాలు చేసి మీరు బాగుచేస్తేతప్ప అది బాగు పడదు. తరువాత టాక్సేస్, నాకు తెలుసు పన్నులు అవసరం, రాష్ట్రానికి వనరులు అవసరం. ఈ వనరులు సంపాదించుకోవడంలో మీరు ఎన్ని పన్నులు వేయదలచుకున్న రైతులపైన మధ్య తరగతి ప్రజల పైన పన్నులు వేస్తే మరొక వంద కోట్లు రావచ్చు గాని అది మీ ఆర్థిక వనరుల సమస్య పరిష్కారం కాదు. నేను చెప్పిన టువంటి సిస్టమేటిక్ ఎప్రోచ్ తీసుకుంటే మీకు వనరుల సమస్యనే ఉదయించదు, ఉదయించినా ధనాఢ్య వర్గాలపైన వ్యాపార వర్గాలపైన ఎగుమతి దిగుమతి వ్యాపారస్తుల పైన వేసిన పన్నుని సరిగా వసూలు చేస్తు 200 కోట్ల రూపాయలు ఆదనంగా ఆదా చేయవచ్చు, మన రాష్ట్రంలో అంత పగడ్బందీగా చేయండి. సెంట్రల్ టాక్సెస్ గాని, స్టేట్ టాక్సెస్‌గాని, ఎక్సయిజు గాని 200 కోట్లు మీరు ఆదాచేయవచ్చు, ఆదిఉంది అంటారా ఇక్కడ? అవునండి. ఆయిలు ఇంజను జప్తు చేస్తున్నారు. అమరనాథరెడ్డిగారికి ఎద్దులమీద దయలేదు. వారు మూడువేల రూపాయలు బాకీ ఉంటే రెండు ఎద్దులు జప్తు చేస్తున్నారు. వీరికి 10 కోట్ల రూపాయలు బాకీ ఉంటే 5 కోట్ల రూపాయలు బాకీ ఉంటే ఎగనామము పెడుతూ ఉంటే వారిని గురించి ఆర్థిక అపెండరుగా పట్టుకొని వారిని జైలులో వేసి జప్తు చేసి వారి దగ్గర రావలసిన 5 కోట్లు 10 కోట్లు 5 లక్షలు 10 లక్షలు సంపాదించుకునే శక్తి ఈ ప్రభుత్వానికి లేదు. లేదు. ఆ పని చేయడంలేదు. అవసరమైన చట్టాలు చేయటం లేదు. చట్టాలు అమలు పరచ డానికి తగిన సిబ్బంది మీకు లేదు. ఇవి అన్నీ పెట్టుకుని సాహసంగా మీరు పని చేసే అభిప్రాయంలేదు. ఎందుకొరకంటే ఆ వర్గాల మీద దాడి చేసేటటువంటి అభిప్రాయమే మీకు లేదు. అందుచేత ఈ టాక్సేషన్ స్ట్రీమ్ లైను చేయండి. బాగా ముందుకు తీసుకు పోవచ్చు. తరువాత అత్యవసర, మన పరిశ్రమలు—మీరు కూడా ఒక సంస్థకు అత్యుత్తు

లుగా ఉన్నారు. ఇంకా చాలా సంస్థలలో–అందులో కొంతమంది సమర్థులు ఉన్నారు. వారిని గురించి విమర్శించడం నా ఉద్దేశం కాదు—కాని అఖిల భారతంగా వచ్చిన అనుభవము ఏమిటంటే పారిశ్రామిక సంస్థలు డెవలప్‌మెంటు కార్పొరేషనులు ఏవైతే ఉన్నాయో, పారిశ్రామికమే గాని, వ్యాపారమేగాని, వాణిజ్యమే గాని ఉత్పత్తికి సంబంధించినవేగాని చేనేతవే గాని ఏవైనా గాని అనేక రంగాలలో ఉన్నటువంటి సంస్థలు ఉన్నాయే. ఈ సంస్థలు యొక్క, పూర్వం పబ్లిక్ సెక్టారు. అనేక సంవత్సరాల ప్రయత్నం చేత నిర్మించిన పబ్లిక్ సెక్టారుని దీనిని మన యొక్క రాజకీయాలకు ఉపయోగించుకోవడం వల్ల అనేక కారణాలవల్ల ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లను పెడితేనే అనేక ఎస్టిమేట్సు కమిటీలలో, ఎక్కవుంట్సు కమిటీలలో రెవ్యూ చేసిన తరువాత టెక్నొక్రాట్సు కావాలి వీటికి, వారి యాజమాన్యంలో నడవాలి గాని ఈ ఐ ఎ ఎస్. ఆఫీసర్లు, బ్యూరోక్రాట్సు వీరు, వీరు నడిపించలేరు అని చెప్పి విమర్శలు వచ్చాయి; కో కొల్లలు ఇప్పుడు ఐ.ఎ ఎస్. ఆఫీసరుకి కొంత భయమో భక్తో ఉంటుంది. వారి రెస్పాన్సిబిలిటీ ఫిక్సు చేస్తారు. ఖండితంగా చేస్తారు. అదికాదు ఇప్పుడు పొలిటిషియన్సుని పెట్టేస్తున్నారు ఏమీ తెలియని వారిని పెట్టేస్తున్నారు. నేను ఒకరిపేరు చెప్పటంలేదు. ఎ.టు జడ్ ఏమీ తెలియదు. అధ్యక్షుడిని చేసి కూర్చో బెడుతున్నారు. మేనేజింగు డైరెక్టరుగారి చేతిలో కీలుబొమ్మ తప్ప ఆయనకి పదవి, కారు, జండాలు ఇంకా ఏమైనా సౌకర్యాలు తప్ప ఆ పరిశ్రమను అభివృద్ధి చేయడానికి చిత్త శుద్ధితో ధైర్యముతో పరిశోధన ప్రయత్నం చేసి అభివృద్ధి చేయగలిగే సమర్థులు కారు. అటువంటి కాని వారు ఈ రాష్ట్రం యొక్క 80 వ్యవస్థలలో అందులో అత్యధిక భాగాలలో గణేశ్వరులై కూర్చున్నారు. ఈ పద్ధతులలో వారు ఉండి, నేనువారిని వ్యక్తిగతంగా రాజకీయంగా అనటంలేదు. మీరు ఉండండి కాని మీ రిజల్టు? పరిశ్రమలయొక్క అభివృద్ధి ఏమిటి? ఈ రాష్ట్రం ప్రగతిలో వీటి పాత్ర ఏమిటి? దానికి మీరు చేస్తున్న దోహదం ఏమిటి? ఎన్ని సంవత్సరాలలో ఎన్ని లక్షల కోట్లు ఎన్ని అదా చేశారు? సంపాదించారు? లేదు కాబట్టి ఈ పద్ధతిలో కేవలం ఈ రాష్ట్ర అభివృద్ధి పథకాలలో రాజకీయాలకు దిగజార్చి అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడటం అనే పద్ధతి కాదు. మార్చండి, తీవ్రంగా మార్చండి అని నేను మనవి చేస్తున్నాను. తరువాత ఈ విద్యావిధానం గురించి మౌలికముగా చెబుతాను. మొన్న కేశవరావుగారు సమాధానం ఇస్తూ నేను చేస్తాను లేకపోతే తొలగిపోతాను అన్నారు.

విద్యా విధానం గురించి చెప్పాలంటే ప్రయిమరీ ఎడ్యుకేషన్ నుంచి యూనివర్సిటీ ఎడ్యుకేషన్ వరకు నిరుద్యోగులను తయారుచేసే యింజనీరింగ్ పరిశ్రమ అయిపోయింది. నిరుద్యోగులుగా తయారవుతున్నారు. స్వంత కాళ్ళమీద నిలబడేటటువంటి వృత్తి విద్య టెక్నికల్‌గా తయారయ్యే విద్యకాకుండా యీ దేశంలో భూభాగంలో

బరువుగా, నిష్క్రియాపరులుగా తయారయిన యువకులుగా తయారు చేసేటటువంటి కరుడు గట్టిన, కాలదోషం పట్టిన సామ్రాజ్యవాదులు నిలబెట్టిన విద్యా విధానాన్ని తొలగించడానికి మీకు డబ్బు కావాలా? పెట్టుబడి కావాలా? అభిప్రాయాలు ఉంటే, ధైర్యం ఉంటే, శక్తి ఉంటే 5 సంవత్సరములలో ఆ పద్ధతిని మార్పు చేయవచ్చును కదా ఆ ప్రయత్నం యెందుకు చేయరు? సరియైన ఆలోచన లేదు. ఒక మంత్రి అంటున్నారు చేస్తాను, చేస్తాను లేకపోతే పోతాను అంటున్నారు. పోతారని నాకు తెలును. చేయలేరు. ఒక టీచరును ట్రాన్స్‌ఫర్ చేయలేరు. అటువంటి దీనాతిదీన అవస్థలో పడిపోవడానికి కారణం యేమిటంటే యీ ప్రభుత్వానికి ఒక సమన్యమైన దృష్టి, ఆలోచన, పథకం లేదు. ఇక ఈ రాజకీయాల సంగతి చెప్పను, ఇటువంటి ఆర్థిక పరిస్థితిలో. గంభీరమైన పరిస్థితిలో విప్లవాత్మకమైన మార్పులకు ప్రయత్నం చేయవలసిన సందర్భంలో అందరం కలిసి ఆలోచించి ఏకోన్ముఖులమై కృషి చేస్తే తప్ప ఒక అడుగు కూడా ముందుకు పెట్టలేని దౌర్భాగ్యపు పరిస్థితిలో ఉన్న యీ సందర్భంలో మన ప్రభుత్వానికి చీమ కుట్టినట్లులేదు, ఈ విధంగా ఈ ప్రభుత్వం నడుస్తూ ఉంది. ప్రభుత్వం అంటూ ఉంది కాని, యిది ప్రభుత్వం కాదు. దీనికి రెక్కలులేవు. చేతులులేవు. ఆ చిన్నని కొడిమెర కూడాలేదు ఆలోచించే శక్తి కూడాలేదు. లాంఛనప్రాయమైన సిబ్బంది, ముఖ్యమంత్రి అంతా ఉన్నారు. ఈ పద్ధతిలో ప్రభుత్వం ప్రజలపట్ల బాధ్యతగా వ్యవహరించడం లేదని మనవిచేస్తున్నాను. 5 సంవత్సరములలో ముగ్గురు ముఖ్యమంత్రులు అవుతారా? 75 మంత్రులు అవుతారా? 80 మంది కార్పొరేషన్ చైర్మెన్‌లు అవుతారా? ప్రతి ఎం.ఎల్ ఏ కు పదవి యివ్వాలి లేకపోతే "నేను చూస్తాను, చేస్తాను" అని ఛాలెంజ్‌కు గడగడ లాడతారా? ప్రజల పట్ల ప్రజాస్వామ్యం పట్ల, పార్టీ పక్షపాత వైఖరితో సమస్యలు పరిష్కారంకావు. కాబట్టి ఒకటే కోరుతున్నాను, మీకు జ్ఞానోదయం కలుగు గాక, ఈ ప్రజల గోడు, యీ ప్రజల అవస్థ యింకా ఈ కాంగ్రెసు పార్టీ పాలించే అవస్థో దురవస్థో తప్పేటట్లు లేదు, మా అవస్థ యేమిటంటే ఈ శాసనసభలో కూర్చుని యెప్పటి కప్పుడు ప్రజల సమస్యలు, అవసరాలను బాగా ప్రతిధ్వనింపచేసి ప్రభుత్వంతో దెబ్బ లాడే బాధ్యత తప్పకుండా చేస్తామని; మేము లేకపోయినా మా వారసులు యెవరయినా ఒకరు ఉన్నా యీ శాసనసభకు గడగడలాడించి మీ యొక్క మార్గాన్ని ప్రక్కకు త్రిప్పికొట్టి వారు వస్తారు. అటువంటి పద్ధతిలో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో, అభ్యుదయ మార్గంలో నడిపించడానికి ఈ ప్రజలు మేల్కొని జాగరూకులై, సమిష్టిలై ఐక్యులై ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠాన్ని చెప్పి, ఈ రాష్ట్రంలో క్రొత్త పోకడ, క్రొత్త మూల మలుపు వచ్చే ప్రయత్నం చేయాలని ప్రజలను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. అమ్మిరెడ్డి (అనపర్తి) : ఆర్థికశాఖామాత్యులు గారు ప్రవేశ పెట్టిన బడ్జెటును హృదయపూర్వకంగా బలపరుస్తూ కొన్ని విషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. మేము ఎం.ఎల్.సి. గా వచ్చిన తర్వాత యిది ఐదవ ప్రసంగం. అయితే యీ ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కారం చేస్తున్నప్పటికి కూడా ప్రజల అవసరాలకు సరిపోయినట్లుగా జరగడం లేదు. గత సంవత్సరం యెంతో ప్రోత్సాహకరంగా ఉందని మంత్రిగారు బడ్జెటు ప్రసంగంలో చెప్పినారు. గత సంవత్సరం రైతుల విషయంలో బాగా ఉన్నమాట వాస్తవమే. కాని ఈ సంవత్సరం తొలకరి ప్రారంభంలోనే రైతులు యెంతో నిరాశకు లోనయినారు. ఎందుచేతనంటే వర్షాలు లేకపోవడం కాల్వలలోకి కూడా నీరు రాకపోవడం, మరియు విద్యుచ్ఛక్తి కొరతవల్ల రైతులకు యిబ్బంది పరిస్థితి యేర్పడింది. అప్‌లేండ్స్‌లో యెట్లా ఉన్నప్పటికీ డెల్టా యేరియాలో రైతులు యెన్నో సాధకబాధకాలకు గురి అయినారు. వారి లెక్కప్రకారం మే నెలలో ఆకుమళ్ళు పోసుకొని, జూన్ 15వ తారీకు లోపల క్రాప్ ప్లాంటేషన్ చేసుకోవడానికి సిద్ధమయినారు కాని, ఈ అకాల వర్షాలవల్ల ఈ నీటి కొరతవల్ల, 25, 30 రోజులలో ఊడ్చవలసిన వారు 2 మాసాలు, 15 రోజులు వరకు ఉండడంవల్ల రమారమి వారికి వచ్చే ఆదాయం సగానికి పడిపోతుంది. ఇంతటితోనే పని పూర్తి కాలేదు. ఇంకా యిది పంటకు వచ్చిన తర్వాత యీ బి. పి. హెచ్. యిటువంటి యెన్నో వ్యాధుల నుంచి పంటలు రక్షించుకోవలసిన అవసరం ఉంది. రైతులకు యే విధమైన ప్రయోజనం చూపించలేదు. కనుక రైతుల అభివృద్ధికి, ఈ పెస్ట్ కంట్రోలు వీటన్నిటికీ యెక్కువ మొత్తం కేటాయించి రాబోయే రెండవపంట సీజన్‌లో కూడా యెక్కువ యేరియాలో యెక్కువ పంట యిచ్చి రైతులకు పెస్టిసైడ్స్, మెన్యూర్స్ అన్ని రకాల సప్లయి చేయకపోతే రైతు తట్టుకొనే పరిస్థితిలో లేడు. ఉదాహరణకు మనము ఆగస్టు నెలలో ఉన్నాము. విద్యుచ్ఛక్తి విషయం చూసినప్పుడు ఈస్ట్ గోదావరి నా అనపర్తి నియోజకవర్గంలో రాయవర్గం, బిక్కోలు సబ్ స్టేషన్ కరెంట్ సప్లయి రీడింగ్ నేను తీసుకున్నాను. మొన్న 29వ తారీఖున 20 గంటలు సప్లయి ఉంది. అట్లాగే 30 వ తారీఖున చూసినప్పుడు 24 గంటలకు 5 గంటలే కరెంటు సప్లయి ఉంది. 31వ తారీఖున 8 గంటలు కరెంటు సప్లయి ఉంది. మనం ఆగస్టు నెలలో ఉన్నా కూడా మనకు కరెంటు సప్లయి కనీసం రోజుకు నాల్గవ వంతు కూడా సప్లయిలేని పరిస్థితిలో వ్యవసాయానికి నీరు సరిపోక వరినాట్లు ఎండిపోయే పరిస్థితిలో ఉన్నాయి. అటువంటి పరిస్థితిల్లో రైతులు యేవిధంగా ముందుకు వస్తారో కాని వారికి పంట పండకపోవడమే కాకుండా పెట్టిన పెట్టుబడులు దండుగా కనబడుతోంది. అట్లాగే 1976 లో గోదావరిలో గండి పడినప్పుడు గవర్నమెంటు రైతులకు యింజన్లు సరఫరా చేసింది. అయితే అప్పుడు వారికి కనీసం తోడుకోవడానికి నీరు లేక, కనీసం ఆ యింజనుకు వాయిదాలో డబ్బు

కట్టలేని పరిస్థితిలో ఉన్నారు. అటువంటి పరిస్థితిలో ఆ యింజనుకు వాయిదా కట్టడానికి కాని, వడ్డీకట్టడానికి కాని మినహాయింపు ఇవ్వకుండా మొత్తం వసూలు చేసే పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. అట్లాకాకుండా గోదావరికి గండిపడినప్పుడు రైతులకు యిచ్చిన యింజన్ల విషయంలో కొంత రాయితీ యివ్వడం కల్పించడం న్యాయం. అట్లాగే వృద్ధాప్యపు పెన్షన్‌ల గురించి సోషల్‌వెల్‌ఫేర్ మినిష్టరుగారు మాట్లాడుతూ ఏమన్నారంటే ఆ ఫండ్స్ ఖర్చు కావడం లేదన్నారు. ఒక్కొక్క జిల్లాలో వృద్ధాప్యపు పెన్షన్‌లు పెండింగులో ఉన్నాయని గత రెండు మూడు రోజులలో వచ్చిన ప్రశ్నలలో మనము కూడా చూడటం జరిగింది. ఈ వృద్ధాప్యపు పెన్షన్ విషయంలో ప్రభుత్వం చేసే సహాయం కనీసం పదవ వంతు ప్రజలను తృప్తిపరచే పరిస్థితిలో లేదు. కాబట్టి తప్పని సరిగా వృద్ధాప్యపు పెన్షన్‌కు యెక్కువ మొత్తం యిచ్చి యెక్కువ పదవికి సహాయపడే టట్లు చూడాలి. అట్లాగే గృహనిర్మాణానికి రూ. 30 కోట్లు కేటాయించామని చెప్పినారు. దీనిలో కూడా ప్రజల అవసరాలకు సరిపోవడం లేదు. మా డెల్టా యేరియాలో యకరం రూ. 30,000 రూ. 40,000 లు కిమతు ఉండడంవల్ల ప్రభుత్వం యిచ్చే కాంపెన్ సేషన్ నామమాత్రంగా రూ. 15,000 రూ. 20,000 లు ఉండడం వల్ల ప్రతి రైతు లేండ్ ఎంక్విజిషన్ మేటర్స్ విషయంలో కోర్టుకు వెళ్ళడం, ఆ కోర్టులో కేసులు సంవత్సరముల తరబడి పెండింగులో ఉండడం యీ కేసులు డిస్పోజ్ కావడంలేదు. రమారమి 1976, 1977; 1978 సంవత్సరములలో పెట్టుకున్న హవుస్ సైట్స్ అప్లికేషన్స్ కూడా మా డెల్టా యేరియాలో ఈనాటికి కూడా పరిష్కారం కాకుండా ఉన్నాయి, ఏ కొన్ని కేసులు అయినా పరిష్కారం అయితే ఆ కేసులన్నీ తిరిగి హైకోర్టుకు రావడం జరుగుతోంది. అయితే గవర్నమెంటుకు ఖర్చుకావడం లేదా అంటే కావలసినంత ఖర్చు యీ కోర్టు మేటర్స్ పరస్యూ చేయడానికి, ప్లీడర్ ఫీజ్‌ల క్రింద యెన్నో వేల రూపాయలు ఖర్చు అవుతోంది. కాని యిచ్చే కాంపెన్‌సేషన్ మాత్రం పెంచడంలేదు. కనుక ఈ కేసులు కోర్టులకు వెళ్ళకుండా మార్గం చూడడం లేదు. పైగా మా తూర్పుగోదావరి జిల్లా ఉందంటే అక్కడ మూడు మాసాలుగా జాయింట్ కలెక్టర్ లేరు. ఈ లేండ్స్ యిన్స్‌పెక్షన్‌కు వెళ్ళి రేట్ ఫిక్షేనన్‌కు కాని దేనికైనా కాని కలక్టరే చూచుకోవాలంటే టైము సరిపోక అవన్నీ పెండింగులో ఉండడం జరుగుతోంది. అట్లాగే సోషల్‌వెల్‌ఫేర్ ఆఫీసర్స్ విషయంలో జనరల్‌కు, లేండ్ ఎక్విజిషన్‌కు రెండింటికి కూడా లేదు. అవి మూడు మాసాలనుంచి ఖాళీగా ఉన్నాయి. అందువల్ల యిళ్ళ స్థలాలు ఇస్తారా? యెప్పుడు యిస్తారో అర్థం కాకుండా ఉంది. ఈహవుస్ సైట్స్‌కు తప్పనిసరిగా యెక్కువ మొత్తం కేటాయించాలి. ఇళ్ళ స్థలాలు పంచి పెట్టేటప్పుడు హరిజనులకు 10 పర్సంటు రిజర్వేషన్ అంటున్నారు. తప్పనిసరిగా యివ్వవచ్చును. అయితే దీనికి కంపల్‌సరీగా పెట్టడం వల్ల హరిజనులకు యిళ్ళ స్థలాలు యిచ్చిన గ్రామాలలో మిగతా బి.సి. లకు

ఎకనమిక్ లీ బేక్‌వర్డ్ క్లాస్ వారికి యిచ్చినప్పుడు ఆ 10 మంది లేనప్పుడు కూడా పీటిని వారికి దిగబెట్టడం, కాని, అన్ రిజర్వ్ వారికి యివ్వడం కాని యివ్వడం జరుగుతోంది. మంత్రిగారు యిళ్ళ స్థలాలు లేని హరిజనులు యెవరయితే ఉన్నారో వారందరికి పర్సెంటు అంటూ ఫిక్స్ చేయకుండా యెంతమంది ఉంటే అంతమందికి ఆ పరిసర ప్రాంతాలలో యిచ్చి మిగిలినవి యితర కులాలకు పర్సంటేజ్‌తో నిమిత్తం లేకుండా యిచ్చే యేర్పాటు చేయాలని, కంపల్‌నరీగా 10 పర్సంటు కాని, 5 పర్సంటు కాని ఫిక్స్ చేయడం సబబుగా లేదని, ఒకవేళ ఆ పర్సంటేజ్ హరిజనులు అయినప్పుడు మిగిలినవారికి యివ్వకూడదని కొన్ని గ్రామాలలో డిలే చేయడం జరుగుతోంది. ఈ పరిస్థితి సబబుగా లేదని మనవిచేస్తున్నాను.

12-30p.m అలాగే నా నియోజకవర్గములో రమారమి 77 అప్లికేషన్స్, 14 గ్రామాలలో 1977-78 లో నేన ఎం.ఎల్.ఎ. కాకముందునుండి పెట్టిన అప్లికేషన్స్ పెండింగులో వున్నాయి. తనిఖీ చేయడం గాని, సైట్స్ పట్టాలు హాండోవర్ చేయడం గాని లేదు. గృహ నిర్మాణం విషయంలో తడికెలతో ఇండ్లు కట్టడం చాలా ప్రమాదకరంగా మనకు కనబడుచున్నది. ప్రతి సంవత్సరము అగ్నిప్రమాదం రావడం ఎంతో మంది, పశువులు, ఆస్తులు ధ్వంసం కావడం, అందుకు ప్రభుత్వము నష్టపరిహారం ఇచ్చే పరిస్థితి ఏర్పడుచున్నది. ఇప్పటికైనా ప్రభుత్వము కట్టబోయే ఇండ్లకు పక్కా ఇండ్లుగా కట్టాలి. అగ్ని ప్రమాదానికి గురికావు. ప్రభుత్వము నష్టపరిహారం ఇచ్చే ప్రసక్తి వుండదు.

మంచి నీటి సరఫరా గ్రామ గ్రామానికి ఏర్పాటు చేస్తామని అన్నారు. నా నియోజక వర్గంలో నాలుగు గ్రామాలు నాలుగు రకాల ప్రాబ్లమ్స్ కలిగి వున్నాయి. చిక్కవోలు అనే గ్రామ జనాభా 15-20 వేలు కలదు. రక్షిత మంచినీటి సరఫరా పథకము క్రింద రు. 10 లక్షలు కేటాయించారు. మ్యాచింగ్ గ్రాంటు క్రింద పంచాయితీ వాళ్ళను లక్ష రూపాయలు కాంట్రిబ్యూషన్ కట్టమని అన్నారు లక్ష రూపాయలు కట్టికూడా 2 సంవత్సరములయింది. ఈ మధ్య 70 వేల రూపాయలతో మూడు ఫర్లాంగుల దూరము లైను వేశారు. కాని టాప్ ఓపన్ చేస్తే దారిఅంతా నీరు కారిపోతున్నది. 10 లక్షలు రూపాయలు మంజూరు చేశారనే మాటేగాని, ఒక గ్లాసు నీరు కూడా రాదు. అనవర్తి గ్రామంలో 20 వేల జనాభాగలదు. ఆ గ్రామస్తులు 1/3వ వంతు కంట్రిబ్యూషన్ పెట్టుకుంటామని ముందుకు వస్తే ఆర్. డబ్ల్యు. ఎస్;-పి.డబ్ల్యు. ఎస్. స్కీము ఈరోజుకూడా ఇవ్వడం తటస్థించలేదు. లక్ష్మీనరసింహాపురం, పార్వతీపురంవాండ్లు షేర్‌కు వస్తామని ముందుకు వచ్చినప్పటికీ, వారికి ఏరంకగానూ సహాయం చేయలేదు. రక్షిత మంచినీటి సరఫరా పథకము క్రింద ఎక్కువ శ్రద్ధ తీసుకొని, మంచి నీటి

సౌకర్యం కల్పించలేక పోతే ప్రభుత్వము యొక్క అసమర్థత అని అనిపించుకొంటుంది. పంచాయితీ బోర్డు స్వయం సమృద్ధి చేసుకోవాలని అనుకోవడంతప్పు, దాని ఆదాయం విషయంలో ఏరకంగాను పెంచలేని పరిస్థితిలో వున్నాము. గత సి.ఎం. గారు ప్రొవిన్సియలైజేషన్ చేసిన తరువాత పంచాయితీ రాజ్‌లో ప్రభుత్వ శాలరీస్ యిచ్చినందు వల్ల వారి పరిస్థితి మెరుగైంది. అక్కడ ఆదాయము వచ్చే వనరులు తగ్గిపోతున్నాయి. కొలగారం చాలా గ్రామాలలో జరుగుతూ వుంటుంది. దాన్నే తాయిదాబాదు అంటారు. రైతు అమ్ముకునే దానిమీద బస్తాకు అర్ధ రూపాయి చొప్పున కొలగారం పాట పాడటం జరుగుతూ వుంటుంది. ఆ పాట పంచాయితీద్వారా పాడాలన్నపుడు ఆ అర్ధరూపాయి రైతు యిచ్చుకోనక్కర లేదు. ఆ మిల్లరో లేక వ్యాపారస్తుడో ఇచ్చుకొంటాడు. ప్రతి గ్రామానికి 12 వేల నికర ఆదాయం వచ్చే అవకాశముంటుంది. దానివల్ల పంచాయితీకి ఆదా వస్తుంది.

ఎన్.ఆర్.ఇ.పి. ప్రోగ్రాము నిజంగా ఏ గ్రామ సర్పంచి కూడా చేయించ లేదు. ఎందుకనగా వారు యిచ్చే రేటు వేరు, మార్కెటులో వుండే రేటు వేరు. ఉదాహరణకు తూర్పు గోదావరి జిల్లాలో ప్రభుత్వము రు. 650 లు ప్రతిదీకి యిస్తున్నది. మనకు రు. 1456 అవుతుంది. రు. 800 లు ఎక్కడ నుండి తేవాలి? కంట్రిబ్యూషన్ అంటే ప్రతిదానికి 1/4 లేక 1/8వ వంతు మన దగ్గర నుండి ప్రజల విరాళాలు అని ముందు కట్టించుకొంటున్నాడు. తరువాత యింకొక 1/4 లేక 1/8 వర్కింగు ప్లానుకు మేము భరించవలసి వస్తున్నది. ఇటువంటి పరిస్థితులలో ఎన్. ఆర్. ఇ.పి. వర్క్సు చాలా గ్రామాలలో చేయడం కష్టమవుతున్నది. కాబట్టి తప్పనిసరిగా ఈ రేట్లన్నీ స్థానిక రేట్లతో రివైజ్ చేసి, ఎస్టిమేట్సు వేసేతప్ప, రైతులుగాని, సర్పంచులు గాని ఎన్.ఆర్.ఇ.పి. ప్రోగ్రామ్సు చేయడం చాలా కష్టము. అలాగే లేబరు వేజెస్, రు.7.50 చేశారు. ఎన్.ఆర్ ఇ.పి. మాకు అక్కడ అప్పవల్‌గా డెయిలీ రు.15 లు పోలే వుంటుంది. ఈ వ్యత్యాసము రమారమి లక్ష రూపాయల పనికి 25–30 వేలు సర్పంచి నష్టము భరించే పరిస్థితిలో ఈ పనులు చేయడం కష్టం కాబట్టి, తప్పనిసరిగా, ఈ ఎన్.ఆర్.ఇ.పి.లో వున్న రేట్లను రివైజ్‌చేసి, ఆ ఎస్టిమేట్సుకు సరిపోయేలా చేయాలని కోరుతున్నాను.

ఎన్.ఆర్.ఇ.పి. వర్క్సుకి ఎక్కువ మొత్తము అపుడు కేటాయింపు చేయడం జరిగింది. కాని ఇంతవరకు ఫండ్సు రిలీజు కాక ప్రతి ఒక వర్కు పెండింగులో పడటం జరిగింది. అందుచేత జిల్లా పరిషత్తుకు ఎక్కువ డబ్బు యిచ్చి, సర్పంచులు నిజంగా ఎక్కువ పని చేయాలని వచ్చారు కాబట్టి, వాళ్ళను సహకరించాలని మనవి చేస్తున్నాను.

కొన్నిచోట్ల మాకు ఇండ్లకు, భూమికి పన్ను వేయటం, నీటితీరువ కూడా కట్టే పరిస్థితి వుంది. ఇండ్లు కట్టుకొని 20 సంవత్సరాలు అయినా కూడా ల్యాండు రెవిన్యూ వసూలు చేయటం జరుగుచున్నది. దానిని తగ్గించి తప్పనిసరిగా వాండ్లకు కేటాయించిన ఇండ్ల స్థలాల్లో ఇండ్లు కట్టుకునేదానికి ప్రభుత్వము ఉపయోగపడాలని కోరుతున్నాను. మన ప్రభుత్వము వేలకోట్ల డబ్బు ఖర్చు చేయుచున్నది. కాని ఆ డబ్బు క్రింది వాళ్ళకు కనీసము 80 పర్సెంటు అయినా చే లేదని మనవి చేస్తున్నాను. కొన్ని డిపార్టుమెంట్స్‌లో 25 పర్సెంటు పని కూడా జరుగలేదు. ఆ డిపార్టుమెంట్స్‌లో ఈ శతం, మామూళ్ళవల్ల, మన ప్రభుత్వము వెచ్చించేడబ్బు, క్రిందకు వెళ్ళకపోవడంవల్ల మనం చేసిన అభివృద్ధి కనిపించడం లేదు. మన రాజకీయ సుస్థిరత సక్రమంగా వుండాలని, అలాగే రాజకీయ నాయకులలో నీతినిజాయితీ పెరిగి మనం చేపట్టే ప్రతి కార్యక్రమం సక్రమంగా క్రింద వున్న వాండ్లకు అందేటట్లు చేసి, అలాగే మన క్రింద వున్న ఆఫీసర్లు సక్రమంగా వున్నప్పుడే, అభివృద్ధి కార్యక్రమాలు మంచి ప్రగతి పథములో పయనిస్తాయి. అప్పుడు తప్పుచేయడానికి జడుస్తారు. అభివృద్ధి కార్యక్రమాలు ఫలప్రదం చెందుతాయి. ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటును బలపరుస్తూ సెలవుతీసుకొంటున్నాను.

## STATEMENT BY THE MINISTER FOR REVENUE AND POWER

re : Andhra Pradesh State Electricity Employees' Strike.

CHAIRMAN : The Revenue Minister has sought my permission to make an announcement.

THE MINISTER FOR REVENUE AND POWER (Sri N. Janardhana Reddy) : Sir, Hon. Member Sri Rajeswara Rao has raised the issue of Electricity Employees' strike. With your kind permission, I would like to make the following statement :

On 30th July, 1982 the Andhra Pradesh State Electricity Employees Union (1104) gave notice of their intention to go on a statewide strike with effect from 2nd August, 1982 alleging that items agreed to between the management and the union were not being implemented. The main issues are :

1) a further revision of the workmen's pay scales as a consequence of alleged revision of the non-workmen pay scales,

2) Payment of a minimum daily wage of Rs. 17.30 paise to all casual and N. M. R. workmen;

3) Payment of incentive for the clearance of revenue arrears. In addition to this, they have also demanded (though it is not there in the agreement) that 6,000 casual workmen should be retained In fact, this demand has now become a main issue. Apart from this demand which is linked to the daily minimum wage, the other two demands relate to interpretation of the earlier agreement and should be easy to solve given a spirit of give and take.

Notice was issued by the Union and the strike has started on 2nd August, 1982 in spite of efforts made by the management of the Board, Secretary, Energy and myself to dissuade them from such action. However, all necessary arrangements have been made to ensure that consumers are not put to any hardship and that imporant economic activities are not affected.

The position in regard to the major issues referred to above is as follows :

(i) Field officers of the Board have been engaging people on a casual basis for temporary items of work and such appointments ought to have been strictly need based and should have been terminated as soon as the need ceased. In fact this was agreed to between the Union and the management in the settlement reached on 4-2-1981 at the instance of the then Minister for Power. It was then specifically agreed that casual labour would be disposed with as and when works are completed. The Board however, agreed to maintain a list of such labour having relatively long service and otherwise suitable for regular appointment so that at least some of them could be absorbed in the existing and further regular vacancies. The present demand of the Union is that 6,000 of them should be retained either as regular or casual employees and should not be dispensed with. In this connection I would like to bring to the notice of the Hon'ble Members through you, a very serious consequence of conceding this demand. In spite of control and supervision by the Board, we have reason to think that to some extent the appointment of casual labour in the field might have been made excessively and without reference to the suitability of persons. Any blanket decision to absorb all the existing casual labour would not only result in burdening the Board with unnecessary extra staff but would also result in violating the employment exchange procedure and the statutory rule

of reservation for S. Cs., S. Ts. and B.Cs. and deny opportunity to other qualified candidates to enter the service of the Board. At the meeting I had with the Union office bearers on 30-7-1982.

I suggested that a team of independent officers from the Government should verify the quantum of such appointments, their justification and eligibility of persons for regular absorption etc. so that we could arrive at the actual number of persons needed for the existing work load of the Board. Thereafter, absorption of qualified casual labour in such clear vacancies would be done by following the rule of reservation. Meanwhile the Board was asked to continue the existing casual labour for one more month. The Union had agreed to this and I had asked them to discuss details with Secretary, Energy. On 31-7-1982 the Secretary, Energy discussed this matter further with the officers of the Board as well as the Union but no agreement could be reached because of their insistance of the Union that at least 6,000 casual labour should be retained by the Board. Even now if the union could agree to the actual manpower requirements as per tha norms, absorption of the existing casual labour according to their suitability and by following strictly the rule of reservation, a solution to this dispute could easily be found. In fact, I had even agreed to consider waiving the requirements of sponsorship by the employment exchange in such cases.

(ii) As regards the payment of daily minimum wage of Rs. 17.30 paise to casual and NMR workmen, it is obvious that an agreement to pay such a liberal high daily wage automatically implies the appointment of minimum necessary staff and that the Board could not afford to be liberal both in giving a high wage as well as in retaining surplus people. Such a concession would only result ultimately in the tariffs being raised and burden being passed on to the consumers. It is, therefore, logical that the issue of retention of casual labour and the payment of minimum daily wage of Rs. 17-30 paise should be decided and implemented together.

(iii) The payment of arrear clearance incentive could not be made to all the workmen because the arrears have not been cleared in all the circles. In fact, the Board indicated to the Union its willingness to pay incentives to each circle as and when the arrears in

that circle were cleared. In fact in a few Electricity Revenue Offices it has already been made.

(iv) As a result of the liberal revision of wages for the workmen the differential between the workmen and tne non-workmen got disturbed to some extent and the management had to rectify such anamolies. However, the Union maintained that this rectification amounts to a revision of wages for the non-workmen and therefore, the workmen are entitled to another revision of their wages. As it is, the Board has committed itself to an additional expenditure of about Rs. 18.00 crores annually as a result of the recent revision of wages and conceding this demand of the Union, apart from being unjustified, would result in a further heavy financial burden. The Hon'ble Members are aware that as it is the employees of the Electricity Board are much better off than their counterparts in the State Government, and perhaps in other State Government public sector undertaking also. Instead of reciprocating the liberal attitude of the management in agreeing to such an attractive wage structure, the Union ought not to have resorted to a strike without patiently exploring constitutional channels of settlement. Apart from the issue of retention of casual labour, the other disputes mainly relate to interpretation of the agreement and should not be difficult to solve.

As the Hon'ble Members are aware, the legislature, keeping in view the importance of the power sector in the national economy, has thought fit to declare it an essential service and public servants in this vital sector are expected to realise their responsibility and avoid creating distruption in the supply of which would adversely affect not only agriculture and industry but other public service like hospitals, railways, water supply etc. I am sure all the Hon'ble Members will join with the Government in appealing to the workmen to give up their strike and continue their efforts to negotiate with the management in reaching a realistic and rationale settlement on the pending issue.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు: ప్రభుత్వం తరవున మంత్రిగారు బాధ్యత వహించి స్టేటుమెంటు చేసారు. ఈ క్షణంలో దానిమీద చర్చించడం పరిష్కారం కావడం కష్టమే. కాని అక్కడ వరిస్థితులు కూడా గమనిస్తూ ఉద్యోగస్థుల సంఘంతో ఓపికగా, బాధ్యతగా అవగాహనతో వరస్పరం చర్చించుకోవడం ద్వారా తప్ప అంతకు మించి వేరే పరిష్కారం లేదు. ఆ ఉద్యోగస్థుల నాయకులను అరెస్టు చేస్తామంటే, జైలులో పెట్టి ప్రజలకు నష్టం కాకుండా ప్రభుత్వం వని సాగిస్తామంటే కూడా సాధ్యం కాదు. ఉద్యోగస్థులు కూడా ప్రభుత్వం అన్ని కోర్కెలను పరిష్కరించాలని దానిని సాధించుకుంటామని పట్టుదల ఉద్యోగ సంఘాలు తీసుకోకూడదు. మన రాష్ట్ర ప్రయోజనం దృష్ట్యా అరెస్టు చేసిన ఉద్యోగస్థుల నాయకులను విడుదలకు ప్రభుత్వం పునరాలోచన చేయాలి. వారు కోరిన అన్ని డిమాండులలోనూ మూతవ డిమాండు చాలా జటిలంగా ఉంది. ఎంవరరీ వర్కర్సువారు 6 వేల మందో 10 వేలమందో ఎంత మందైనా వారిని అన్ని నిబంధనలను ఉల్లంఘించి పెట్టిన తరువాత యిపుడు అమాంతంగా వారిని తీసిపారేస్తామంటే ఏమి న్యాయంగా ఉంటుంది? ఏదైనా సమస్యను ప్రాక్టికల్‌గా చూడాలి. ఈ రాష్ట్ర శాసన సభలో బాధ్యతగల వాడిగా నేను మనవిచేస్తున్నదేమిటంటే ఉద్యోగస్థుల నాయకులనందరినీ విడుదలచేసి తరువాత ఒకే టేబుల్ ముందు అందరూ కూర్చొని యీ స్ట్రయిక్ విషయం చర్చిస్తే యీ విద్యుచ్ఛక్తి కార్మికుల సమ్మె పరిష్కారం అవుతుంది. అవసరమైతే మా సంపూర్ణ సహకారం కూడా అందజేస్తాము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి 10, 15 సంవత్సరాలనుంచి వనిచేస్తూ, కష్టపడి గ్రామాలకు విద్యుచ్ఛక్తి లైనులు యిచ్చిన 6, 000 మంది ఉద్యోగస్థులను ఒక పెన్ను పోటుతో మంత్రి జనార్ధనరెడ్డిగారు నిరుద్యోగులుగా చేయడం మంచిది కాదు. విద్యుచ్ఛక్తి కార్మికులకు ఉపాధి కల్పించాలని మనము చూస్తూ ఉంటే యిపుడు వారిని పనిలోనుండి తీసివేయడం మంచిది కాదు. గౌరవసభ్యులు రాజేశ్వరరావుగారు చెప్పినట్లు రోజూ 17 రూపాయలు చొప్పున యిచ్చే పనులు వారికి కల్పించి యీ సమస్యను పరిష్కరించాలి. కాబట్టి యీ స్ట్రయిక్ విషయంలో మరల ఒకసారి మంత్రిగారు ఆలోచించి వారు దీనిని పార్టీ ప్రెస్టేజీ క్రింద తీసుకోకుండా పరిష్కారానికి తగిన మంచి అట్‌మాస్ఫియర్ కలుగజేయాలని, ఇపుడు ఆ అట్‌మాస్ఫియర్ ఉందని కూడా మనవి చేస్తూ యీ విషయం చర్చించడానికి ఉద్యోగస్థుల నాయకులతో చర్చించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి: మంత్రిగారు చేసిన స్టేటుమెంటు శోచనీయంగా ఉంది. వారు దీనిలో వాదనలు తీసుకువచ్చారు. 6, 000 మందిని మరల పనులలో పెడితే యీ విద్యుచ్ఛక్తి టారిఫ్ పెంచవలసి వస్తుందని కంజ్యూమర్స్‌ను బెదిరిస్తున్నారు. రెండవది హరిజనులను దీనిమీద రెచ్చగొడుతున్నారు. ఈ ఖాళీలలో ఎస్.సి. ఎస్.టి. బి.సి. రిజర్వేషన్స్ వారిని నింపడం కోసం అని అంటున్నారు. ఇవుడు యీ 6,000 మంది కార్మికులలో కూడా హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులవారు అన్ని తరగతులవారు ఉన్నారు. ఇవుడు ఏమైనా ఖాళీలు ఉంటే బోర్డు ఆదాయాన్ని పెంచడం కోసమని కూడా అంటున్నారు. ఇవుడు విద్యుచ్ఛక్తి బోర్డు ఆదాయము పెంచడానికి అని చెబుతూ అందులో చీఫ్ ఇంజనీర్స్‌ను, పెంచడానికి వీలుందా? పై ఉద్యోగస్థులను పెంచుతూ క్రింది ఉద్యోగస్థులను తీసివేయడం శావ్యమా? పై ఉద్యోగస్థులకు ఎయిర్ కండిషన్ రూమ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. కాని గ్రామాల్లో విద్యుచ్ఛక్తి అందించడానికి పోల్స్ ఎక్కి పనిచేసే ఎన్.ఎం ఆర్స్ విషయంలో కాజ్యూవల్ లాబర్స్ విషయంలో మాత్రం ఏమీ పట్టించుకోవడంలేదు. గ్రామాల్లో ఇంజనీర్లు పోల్స్ ఎక్కరు. ఇవుడు కాంట్రాక్టర్స్‌ద్వారా ఆ పనులు చేయిస్తామంటున్నారు. కాని ఇదివరకు సంవత్సరాలలో కాంట్రాక్టర్స్‌చేత ఎన్ని పనులు చేయించారు? టి.డి. లైన్సు వేయడం, సబ్ స్టేషన్స్ నిర్మించడం కూడా కాంట్రాక్టర్స్ వల్ల వీలవుతుందా? ఇంతకుముందు సంవత్సరాలలో కె.2 ఎగ్రిమెంట్సు చేయించి కాంట్రాక్టర్స్‌ద్వారా ఎన్ని పనులు చేయించారో లెక్కలు తీయిస్తారా? ఇవుడు మంత్రిగారు ఆఫీషియల్స్ మాటలనే నమ్మకూడదు. కె-2 ఎగ్రిమెంటు క్రింద ఒక్కొక్క జిల్లాలో కాంట్రాక్టర్లకు ఎంతెంత చెల్లించారు? ఆ మొత్తానికి. వీరికి చెల్లించిన మొత్తానికి ఎంత తేడా వుంటుందో రెండూ చూస్తె అర్థమవుతుంది. అందువలన, యీ వాదనలో పస లేదు. వారు చెప్పే వాదన నిలవదు. వారు కొన్నాళ్ళుగా చేస్తున్నారు: అంతేకాదు, తక్కువకు కూడా చెయ్యడానికి అవకాశం వుంది. కాంట్రాక్టర్స్‌కు మీరు యిచ్చే దాని కంటే ఇది చాలా తక్కువ. వీరు చాలా పేదవారు, దిన కూలీకి వచ్చే వారు. ఎక్కడా గతిలేక యిక్కడ చేస్తున్న వారు. అందువలన, కాకుల్ని కొట్టి గద్దలకు వేసే పద్ధతి మంచిది కాదు. వాదన కొరకు వాదన చెయ్యడం మంచిది కాదు. ఎంప్లాయ్‌మెంటు నుండి ఆరు వేల మందిని తెప్పించుకుంటామంటే ఎవరికి లాభం కలుగుతుంది? వీరికి ఎగ్జంప్షన్ యిచ్చి, వీరితో పని చేయించుకోవడం మంచిది. మీకు అవసరమైనచోట పెద్ద పోస్టులకు కొత్త కొత్త జి.ఒలు

వృద్ధిస్తారు, ముగ్గురు చీఫ్ సెక్రెటరీలు, ఆరుగురు అడిషనల్ చీఫ్ సెక్రెటరీలు యీ విధంగా వేసుకుంటూపోతున్నారు. పై అధికారుల పోస్టులు గురించి మీయిష్టం వచ్చినట్లుగా చేసుకుంటూపోతున్నారు. అ న్నమానం బలహీనవర్గాలు అంటూ, ఆచరణలో మాత్రం యీ విధంగా చెయ్యటం మంచిది కాదు. బోర్డు తన వైఖరి మార్చుకునేట్లుగా ప్రభుత్వ ప్రయత్నం చెయ్యాలని మనవిజేస్తున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ: అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన దానిపై రెండు మూడు విషయాలు చెప్పవలసి వుంది. ప్రభుత్వంపై భారం పడుతుందని, కన్స్యూమర్‌పై భారం వెయ్యవలసి వస్తుందని వారు అంటున్నారు, అనేక కన్సెషన్స్ యితరత్రా అనేక విషయాలలో యీనాడు ప్రభుత్వం దాదాపు వంద కోట్లవరకు ప్రభుత్వ రెవిన్యూను వదలుకుంటున్నది. ఈ రోజున ఎ. స్పీకార్పొయిట్స్‌కు 7 కోట్లు కన్‌సెషన్సు యిస్తున్నారు. ఇతర రాష్ట్రాలకు ఎలక్ట్రిసిటీ చవగ్గా ఇస్తున్నాం, తద్వారా ఒరిస్సా 10 కోట్లు తమిళనాడు 9 కోట్లు, యీవిధంగా మొత్తం కలిపి చూస్తే వంద కోట్ల రు.ల బకాయీలు రావలసి వుంది. దీని భారాన్ని మనపై వేసుకోవడం లేదా? ఇది హ్యూమన్ ప్రాబ్లం, అరెస్టులతో, లాఠీ ఛార్జిలతో అణిచివేసి సమస్యను పరిష్కరించామనుకోవడం సరియైన పద్ధతి కాదు. వారు కూడా కొన్ని పరిష్కార మార్గాలు చెబుతున్నారు. ఎందుకు ఆలోచించరు? దీనినెందుకు పొడిగిస్తున్నారు? కాంట్రాక్టు సిస్టమ్‌ను ఎబాలిష్ చెయ్యండి, కాంట్రాక్టుకు ఎందుకు ఇవ్వాలి? మాకు పదేళ్ళ అనుభవం వుంది. కాంట్రాక్టు సిస్టమ్ రద్దుచెయ్యండి, ఆ పని మాకు యివ్వండి, మేం చేస్తాం, ఆరు వేల మందికి ఒక్కసారి పని చూపించలేకపోతే మూడు వేల మందికి యిస్తే ఆ తరువాత నెలలో మరో మూడు వేల మందికి యివ్వండి, మేం ఎడ్జస్టు చేసుకుంటాము— అని చెబితే కూడా ప్రభుత్వం ఎన్నో కారణాలు చెబుతున్నదితప్ప వారు చెప్పేది ఆలోచించడం లేదు, ఇది చాలా సీరియస్ హ్యూమన్ ప్రాబ్లెం. పట్టుదలకు వెళ్ళవలసిన విషయం కాదు. వెంటనే దీనిని పరిష్కరించడం అవసరం. మరొకసారి యూనియన్ నాయకులను కూర్చోబెట్టి, పరిష్కరించడానికి ప్రభుత్వం పూనుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, మొట్టమొదట తమ ద్వారా నేను మనవి జేసేదేమంటే-ప్రభుత్వం చెప్పేది మా స్టాండు అని గాక, అది అందరిదీ అని, పడబోయే

భారం మన అందరిపై గనుక-ఇది ప్రభుత్వం యొక్క స్టాండు అనిగాక, మన అందరిదిగా నేను భావిస్తున్నాను. సత్యనారాయణగారు చెప్పినట్లుగా యీ విషయంలో హ్యూమన్ అప్రోచ్‌తో ప్రభుత్వం, ఎలక్ట్రిసిటీ బోర్డు ఆలోచిస్తున్నవని మనవిజేస్తున్నాను. ఏ విషయంలోనూ ప్రభుత్వం ఇంటర్‌ఫియర్ కాకూడదనీ అనుకుంటున్నది; అది మంచిది కాదు, అయినప్పటికి, నేను 30వ తేదీన, నా స్టేట్‌మెంట్‌లో చెప్పినట్లుగా, వారి సమస్యలను పరిష్కరించడం కొరకు వారితో మాట్లాడినాము. ఎంప్లాయ్‌మెంట్ అనేగాక ఒక సమస్యయ దృష్టితో కూడ ఆలోచించమని చెప్పాను, రాఘవరెడ్డిగారు వారి పార్టీ భాషలో మాట్లాడారు. కాని నేను అట్లా మాట్లాడదలచుకోలేదు. 17.50 రు.లు కాజువల్ లేబర్‌కు యివ్వడానికి మాకు ఆక్షేపణ లేదు. ఎంతమంది అవసరమో అంతమందిని పెట్టుకుంటారు. అంతకంటే ఎక్కువ పెట్టుకుంటే అదనపు భారం ప్రజలపై పడుతుందని అంటున్నారు. వీరిని తీసుకోవడానికి నార్మ్స్ వున్నాయి. లైన్ మన్ ఎంతమంది వుండాలి; హెల్పర్స్ ఎంతమంది వుండాలి అనే విషయంలో నార్మ్స్ వున్నాయి. అంతేగాని, వేరే రకంగా ప్రభుత్వంగాని, బోర్డుగాని ప్రచారం చెయ్యడం సరి కాదు, ఆచరణలో జరుగుతున్నది కూడ గమనించాలి, ఎన్.ఎం.ఆర్ పేరుతో అక్కడ వారు తమ బంధువులను, ఇతరులను వ్రాసి, కాజువల్ లేబర్ క్రింద వ్రాసి, ఉద్యోగాలు పెంచడం కూడా మంచిది కాదు. ఎంతమంది వున్నారు, ఎన్ని వేకెన్సీలు వున్నాయి; ఎంతమంది అవసరం, అని గమనించి-యాజ్ ఎగెనెస్ట్ వేకెన్సీస్ రూల్ ఆఫ్‌రిజర్వేషన్ ప్రకారం తీసుకుంటామంటే ఒప్పుకుని, జులై 31 వ డిస్కస్ చేద్దామంటే సరీ అని- ఆ తర్వాత ఆరువేల మందిని పెట్టుకుంటే పెట్టుకో, లేకపోతే స్ట్రయిక్ అన్నారు. ఈ నార్మ్స్ ప్రకారం ఎంతమంది న్యాయంగా అవసరమైతే అంతమందిని పెట్టుకుంటామని అన్నాను, ఇది హ్యూమన్ అప్రోచ్ కాదా? ఇంజినీర్సుకు ఎప్పటికప్పుడు జీతాలు రివైజ్ చేస్తున్నట్లు, పెద్ద పోస్టున్ని ఎక్కువగా క్రియేట్ చేస్తునట్లు రాఘవరెడ్డిగారు చెప్పారు. ఇంజినీర్సును, చీఫ్ ఇంజినీర్సును ఎంతమందిని పెట్టుకున్నారు? నేనిప్పుడు వివరంగా ఆ సమస్యలోకి వెళ్ళడం లేదు. నాన్-వర్క్‌మన్ ఇంజినీర్సుకు ఎప్పుడు రివైజ్ చేస్తామో అప్పుడు వారికి కూడా రివైజ్ చెయ్యమని కోరారు. ఇటీవల ఆ విధంగా రివైజ్ చేశారు, ఆ రివిజన్ వల్ల కొన్ని ఎనామలిస్ వచ్చాయి. అసిస్టెంటు ఎకౌంట్స్ ఆఫీసర్‌కు మాక్సిమమ్ 1440 రు.లు వస్తుంది. ఆయన క్రింద వారికి 590 రు.లు వస్తుంది.

. (మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ఇన్ ది చైర్)

ఈ ఎనామలీని యూనియన్ వారు- ఇటీజ్ ఎ రివిజన్ ఆఫ్ పేస్కేల్-అంటున్నారు. దీనిలో ఎంత అన్యాయం వుందో చూడండి. ఇంక, ఏరియర్స్ కలెక్ట్ చేయ్యడం విషయంలో, వీరి స్ట్రయిక్ వలన ఏర్పడిన పరిస్థితిలో, ఆ ఏరియర్స్ కలెక్ట్ చేయడం విషయంలో వన్ మన్‌శాలరీ అంటున్నారు. అది ఎవరికి ఇవ్వాలి? ఈ కలెక్షన్‌కు ఎవరు బాధ్యులో వారికి ఇవ్వాలి, కాని, బోర్డులోని అందరికి ఇవ్వాలి అన్నారు. అలాగే, కలెక్షన్స్ ఎప్పుడు అవుతాయో అప్పుడు ఇవ్వాలి. ఏ సర్కిల్‌లో పూర్తి చేస్తారో అక్కడ ఇవ్వాలి ఆ విధంగా ఇవ్వడు జరుగుతుందని చెప్పడం జరిగింది. ఆ విధంగా ఎక్కడా పూర్తి చేశారో అక్కడ ఇవ్వడం కూడా జరిగింది. ఇందులో ప్రెస్టేజ్ సమస్య లేదు, ఇది మా సమస్య, మీ సమస్య, అందరి సమస్య. ఈ విషయంలో ప్రభుత్వానికి వారిని ఇబ్బందిపెట్టాలని గాని, అరెస్టుచెయ్యాలని, జైల్లో వెయ్యాలనిగాని అటువంటి వుద్దేశమేమీ లేదు.

1-00Pm తప్పు చేసినచోట వేస్తే వేసి ఉండవచ్చు. ఒకటే చెబుతున్నాను. నేను, బోర్డు చేర్మన్, సెక్రటరీ అందరం ఇన్ని విధాలుగా మాట్లాడిన తరువాత ఇంత రీజనబుల్‌గా చెప్పిన తరువాత నెగోషియేషన్సు చేయకుండా సడెన్‌గా స్ట్రయిక్ చేసి స్ట్రయిక్ నుంచి తిరిగి రాము అనడంలో న్యాయం లేదు. స్ట్రయిక్ మానుకుని వస్తే ఇప్పటికి మేము సిద్ధంగా ఉన్నాం మాట్లాడడానికి. మిగతా యూనియన్లు స్ట్రయిక్‌లో లేవు. వారిని వీరిని కలిపి మాట్లాడాలనే ధ్యేయం ఒక్కటే తప్ప ఇందులో ఎవరిని హ్యుమిలియేట్ చేయాలని కాని ఎవరిని ఇబ్బంది పెట్టాలని కాని కాదు. దిఇ మీ సమస్య మా నమస్యకాదు. మన అందరి సమస్య. ఓంకార్‌గారు ఒకసారి అడిగారు కూడా ఎలక్ట్రిసిటీ బోర్డు ఉద్యోగులకు ఇంత జీతాలు వస్తున్నాయేమిటి అని. ఈ విధంగానే దేశంలోనే మిగతావారు అంటున్నారు. అట్లా అని నేను గ్రడ్జ్ చేయడంలేదు. 1985 లో మరల రివిజను ఉంది. జాబ్ సాటిస్‌ఫాక్షన్ ఉండాలనే నా ఉద్దేశం. తప్పుచేసినప్పుడు మాత్రం నిర్మొగమాటంగా పనిష్‌మెంట్ ఇవ్వాలనేది నా పద్ధతి. ఏమైనా ఒకవిధమైనా లీనియంట్ వ్యూతోనే మేము చెప్పడం జరిగింది. ఒప్పుకున్నది కూడా అంగీకరించక అంతమంది ఎన్ ఎమ్. ఆర్స్‌ను అన్నారు. కొంతమంది 15 రోజులు, కొంతమంది 15 రోజులు అంటున్నారు. అట్లా కాదు. క్వాలిఫైడ్ పీపుల్ ఉన్నప్పుడు ఎబ్‌సార్బ్ చేయవలసి ఉంటుంది. ఎప్లాయిమెంటు ఎక్స్ఛేంజి రూల్సు వ్యతిరేకించి అయినా చేయాలి అన్నారు. వారు ప్రిస్టేజీ

ఇస్యూగా ఎందుకు తీసుకుంటున్నారో తెలియదు. స్ట్రయిక్ చేయాలని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం మంచిది కాదని మనవి చేస్తున్నాను. ప్రజలు తెలుసుకోవాలని డీటైల్సు చెప్పాను. ఆపోజిషను వారికి అందరికీ అప్పీలు చేస్తున్నాను. వారందరూ ఇందులో కోఆపరేట్ చేయాలని కోరుతున్నాను.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1982-83
(General Discussion contd)

శ్రీ బి. నారాయణస్వామి :- అధ్యక్షా, ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశ పెట్టిన బడ్జెటుకు సంబంధించి కొన్ని వివరాలు ఇవ్వదలచాను. 35 సంవత్సరాల స్వాతంత్రం మనం చూసాము. అనేక మంది ముఖ్యమంత్రులు అంతరించారు. కొంతమంది పదవీచ్యుతులైనారు. అనేకమంది మంత్రులు పదవులు స్వీకరించారు. అనేక మంది పదవీచ్యుతులైనారు. 1978 ఎన్నికలలో మేము ఎన్నికై వచ్చాం. ఇది ఆఖరుసారి బడ్జెటు చర్చలో పాల్గొంటున్నాం.

శ్రీ పి. శ్రీరామమూర్తి : ఈ రోజున సెక్రటేరియటులో స్టాఫ్ ఎవరూ పని చేయటం లేదు. అంతా స్ట్రయిక్‌లో ఉన్నారు. సెక్రటేరియటు గేట్లు బంద్ చేసి శాసన సభ్యులను కూడా లోపలికి రానివ్వని పరిస్థితి వచ్చింది. ఆర్థిక మంత్రిగారు ముఖ్యమంత్రిగారు దీనిని పరిశీలన చేయకపోతే తీవ్ర పరిణామాలు వచ్చే అవకాశం ఉంది.

Mr. DEPUTY SPEAKER : He is in the other House.

SRI K. PRABHAKARA RAO : That is an important issue raised by the member. I ask the Chief Minister to make a statement.

శ్రీ బి. నారాయణస్వామి : 1978 బడ్జెటు సమావేశంలో ఏ సమస్యలకు పరిష్కారం కావాలని మేము కోరామో, ఏ విధానాలు అమలుచేసి సామాన్య ప్రజానీకాన్ని ఉద్ధరించాలని చర్చించామో, అవన్నీ అట్లాగే ఉన్నాయి. ఆ సమస్యల పరిష్కారం కాకుండా అట్లాగే ఉన్నాయి. ఏ రకమైన చర్యలు తీసుకోడం జరుగలేదు. ఒక చిన్న ఉదాహరణగా చెప్పాలంటే కొంతమంది వ్యక్తులున్న ఒక కుటుంబంలో బాధ్యత కలిగిన ఒక వయోజనునికి కుటుంబానికి కావలసిన వస్తువులు జాబితా తయారు చేసి ఇచ్చి

అందుకు అవసరమైన డబ్బు మొత్తం ఇచ్చి పంపితే అతడు బజారుకుపోయి ఇచ్చిన మొత్తాన్ని వేరే ఖర్చు చేసి ఇంటికి కావలసిన వస్తువులు తీసుకురాకుండా వట్టి సంచిని తెచ్చిన రీతిగా మన ప్రభుత్వాలు ఈ ఐదు సంవత్సరాలు నడిచాయని చెప్పవలసివస్తున్నది. ఏఏ పనులకై ఉద్దేశించి బడ్జెటును పాస్ చేసామో ఆ పనులకు కాకుండా, ఏఏ సమస్యల పరిష్కారానికి ఉద్దేశించామో అందుకు కాకుండా, వేరేవేరే పనులకు ఖర్చుఅయిపోవడంతో ఈనాటి వరకు ప్రజా సమస్యలు సమస్యలుగానే మిగిలిపోయాయి. ఇట్టి పరిస్థితులలో ఈ సభలో ప్రవేశపెట్టిన బడ్జెటును నేను సమర్థించలేకపోతున్నాను. ఏమి చేసినారు? ఏమి చేయబోతున్నారు? బడ్జెటును ఏ విధంగా సమర్థించాలని అడుగుతున్నారు? గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని ఉపన్యాసాలు ఇస్తున్నారు. అందుకై ప్రణాళికలు వేస్తున్నాం అంటున్నారు. ఏమి చేసారు అని అడుగుతున్నాను. రహదారి సౌకర్యాలైనా ఏర్పాటు చేసారా-లేదు. 1978లోనే నేను కొన్ని ప్రాంతాలకు సంబంధించి సూచనలు చేసాను. వేలకొలది వెనుకబడిన, హరిజన, గిరిజనులు నివసించే ఆ ప్రాంతాలలో 12 చ.కి. మీ విస్తీర్ణంలో ఒక్క అంగుళం కూడా రోడ్డులేదు. వేసారా అని అడుగుతున్నాను. విద్యాసౌకర్యాల గురించి చెప్పాలంటే గ్రామీణ ప్రాంతాలలో ఎన్ని పాఠశాలలు తెరిచారని అడుగుతున్నాను. మీరు చెప్పిన 30 : 1 నిష్పత్తి ప్రకారం విద్యార్థులు టీచర్లు ఉన్నారా అని అడుగుతున్నాను. కావలసిన పాఠశాలలు కాని కాలేజీలు కాని ఏర్పాటు చేసారా? చేసి ఉంటే ఎంతో మంది విద్యార్థులు జూనియర్ కాలేజీలలో సీట్లు దొరక్క రోడ్లమీద తిరగవలసిన స్థితి ఎందుకు ఏర్పడుతుంది? అక్కడ ఉండే ప్రిన్సిపాల్స్ రికమండేషన్ అక్కరలేదు. ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ లేదు, షిఫ్ట్‌సిస్టం అయినా పెట్టండి అంటే వారు మేము నడుపుతామని అంటున్నప్పటికి ఆ అధికారాన్ని తీసివేసి సెక్రటేరియటు చుట్టూ నెలల తరబడి తిరుగవలసిన పరిస్థితి కల్పించారు. ఇటువంటి ప్రభుత్వానికి బడ్జెటు శాంక్షన్ చేయాలా అని అడుగుతున్నాను. వైద్యం గురించి చెప్పాలంటే-నిన్ననే గౌరవనీయులైన సుందరయ్యగారు చెప్పారు మనకు పదివేల మందికి ఒక డాక్టరు ఉన్నాడని. విదేశాలతో పోల్చి చూసుకుంటే మనం ఎంత వెనుకబడి ఉన్నామో చెప్పవలసిన అవసరంలేదు. వైద్యానికై చాలా ఖర్చు చేస్తున్నారు. పట్టణాల్లో ఎక్కువ ఖర్చుచేస్తున్నారు. పట్టణాల్లో హాస్పటల్సుకు భవనాలు నిర్మాణం చేస్తున్నారు. పల్లె ప్రాంతాలలో హాస్పటలు కావాలంటే లక్ష రూపాయలు విరాళం ఇవ్వాలి. బిల్డింగ్ ఇవ్వాలని నారమ్స్ పెట్టారు. నా నియోజక వర్గంలో నౌగాం అనే

కొంత ప్రాంతం ఉంది. 30 వేల జనాభా ఉన్నారు. అంతా బలహీనవర్గాలవారు. రెక్క ఆడితే డొక్క ఆడదు. వారు ఏ విధంగా ప్రభుత్వానికి డబ్బు కట్టుకోగలరు? ఏ విధంగా బిల్డింగ్స్ ఇవ్వగలరు?

బిల్డింగ్ ఎలా కట్టాలో తెలియనివారిని ఈ పద్ధతిలో బిల్డింగు యివ్వాలని అంటే ఎట్లా? ప్రాణాపాయస్థితిలో కూడ బయటకు పోవాలంటే రోడ్ నదుపాయంలేదు. వైద్య సౌకర్యాలు ఈ విధంగా వున్నప్పుడు వైద్యశాఖకు కేటాయించిన పద్దును మేము ఎందుకు ఆమోదించాలి? పట్టణప్రాంతాలలో వున్న ప్రజల వైద్యసౌకర్యాలపైనే మొగ్గు చూపుతున్నారు. గ్రామీణ ప్రాంతాలను ఎప్పుడు ఉద్ధరిస్తారని అడుగుతున్నాను. గ్రామీణ విద్యుద్దీకరణలో 25 శాతము కవరేజిని కూడ సాధించలేని పరిస్థితిలో వున్నాం. 1977 లో కేంద్రములో జనతా ప్రభుత్వం వున్నప్పుడు స్పెషల్ ప్రోగ్రామ్ స్కీమ్సు క్రింద శ్రీకాకుళం జిల్లాలోని సోంపేట, చీపురుపల్లి, ఇచ్ఛాపురం మొదలగు తాలూకాలలో ప్రతి గ్రామాన్ని విద్యుద్దీకరణ చేయాలని గ్రాంట్స్ యిస్తే మన ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటువారు అదనపు సిబ్బందిని ఏర్పాటుచేసి ఆ కార్యక్రమాలను పూర్తిచేయలేదు. ఆ గ్రామాలు అట్లాగే వున్నాయి. చేసిన చోట 6 మాసాలైనా బల్బులు వెలగడములేదు. శ్రీకాకుళం జిల్లాకు విజయనగరములో భాగంగా వున్న గరివిడిలోని జనరేటర్ నుంచి సరఫరా జరుగుచున్నది. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు 1980 లో టెక్కలి వచ్చి 132 కె.వి. సబ్ స్టేషనుకు ఫౌండేషన్ స్టోన్ వేశారు. పూర్తి అయినది దానిని ఈనాటికి ఎందుకు ప్రారంభించరు? కొంత మెటీరియల్ లోటు వచ్చింది అంటున్నారు. ఈ విధంగా వెనుకబడిన ప్రాంతాలను నెగ్లెక్ట్ చేస్తున్నారు. గృహ నిర్మాణ పథకము. స్థల సేకరణలో యిబ్బంది పెడుతున్నారు. సరియైన నిర్ణయాలను తీసుకొనలేకుండా వున్నారు. ఈ పథకము వెనుకబడి వుంది. మంచినీటి సౌకర్యము, మైళ్ళ తరబడి వెళ్ళి మంచినీరు తెచ్చుకొనవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. 1978 లో శాంక్షన్ అయిన రక్షిత నీటి సరఫరా పథకాలను ఈనాటికీ అమలుచేయలేదు. ఎందుకు చేయలేదు. అంటే ఫీజిబిలిటీ లేదు. నాన్‌ప్లాన్ క్రింద శాంక్షన్ అయినాయి కాబట్టి చేయడానికి వీలు లేదు అంటున్నారు. కుండలతో నీరు తెప్పించి సరఫరా చేయిస్తామని మంత్రిగారు చెబుతారు కొన్ని గ్రామాలలో త్రాగడానికి మంచినీరులేక బాధపడుతున్నారు రైతులు. రైతులకు ఏమి చేశారు? పంటల భీమాపథకము పెట్టారా? పశువులభీమా పథకము

పెట్టారా? ప్రభుత్వ ఉద్యోగి కాని, ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికుడు గాని చనిపోతే గ్రాట్యుయిటీ అని, బెనిఫిట్ ఫండు అని యిస్తారు. కాని రైతు తొలికోడి కూయగానే చీకటిలోనే బయలుదేరి పొలానికి వెడతాడు. దారిలో ఏ ప్రమాదము జరిగినా రక్షణ లేదు. పంటలభీమా పథకములేదు. సాగునీటి పథకాలు మెరుగుచేయలేదు. ఈనాడు మా ప్రాంతములో చెరువుల మరమ్మత్తుకోసము కేటాయిస్తున్న డబ్బును అధికారంలో వున్న ఉద్యోగులు, ఇంజనీర్లు, కంట్రాక్టర్లు ఏకమై ఒక్క నయాపైస కూడ ఖర్చుపెట్టకుండా బిల్లులు తినికొని తీసివేస్తున్నారు. అధికారపార్టీ సభ్యులే జిల్లా పరిషత్తు మీటింగులో 52 లక్షల గ్రాంటు 3 రోజులలో తినేశారు. ఏమి చర్య తీసుకొంటారు అని అడిగితే ఎస్.ఇ. ని ట్రాన్సఫర్ చేశాము, ఎ.ఇ. ని ట్రాన్సఫర్ చేశామని అంటారు. చిన్న నీటి వనరులపైన ఆధారపడిన మా జిల్లాకు అన్యాయం జరుగుతున్నది. గత నెలలో అక్కడ 78 మంది ఎ.ఇ. లను, 120 మంది సూపర్‌వైజర్లను ట్రాన్స్‌ఫర్ చేశారు ఇవాళ ట్రాన్స్‌ఫర్ రేపు రిటెన్షన్ ఎ.ఇ. రిటెన్షన్‌కి 45,000, సూపర్ వైజర్ రిటెన్షన్‌కి 25,000 సొంత వూళ్ళో వుండడానికి 3.000, పై గ్రామానికి వెళ్ళడానికైతే 2,000. లక్షం రూపాయల డబ్బు ఈ విధంగా దుర్వినియోగ మవుతుంది. వారి ప్రభుత్వములో వున్న కాబినెట్ మంత్రి దీనిలో వున్నారు. అంటే ఇంతకంటె దోపిడీ విధానము ఇంకొకటిలేదు. దీన్ని గురించి అందరికి తెలుసు. ఈ నిండుసభలో ఆరోపణ చేస్తున్నాను. శాసనసభ్యులతో కూడిన ఒక సంఘాన్ని ఏర్పాటుచేసి విచారణ జరిపించండి. నేనే చేసే ఆరోపణలు ఋజువుచేయలేక పోతే నేను నా సభ్యత్వానికి రాజీనామా చేయడానికి సిద్ధముగా వున్నాను. ఇక గ్రామీణ ప్రాంతాలలో వున్న కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, స్వర్ణకారులకోసము అభివృద్ధి పథకాలు వేస్తున్నారు. అప్పులు యిస్తున్నామని వ్రాసుకొంటున్నారు. అవి సరిగా అందుతున్నాయో లేదో పరిశీలన చేయవలసిన అవసరము వుంది. వారు వేసిన పథకాలు 10 శాతం కూడ గ్రామాలలో అమలు కావడములేదు. ప్రజల డబ్బు అనవసరముగా దుర్వినియోగము అవుతున్నది. ఏ పొడుగు చేతులవారో మధ్య దళారులో వీకర్ సెక్షన్స్ పేరుతో బలవంతులుగా తయారై పెద్దవారవుతున్నారు. వీకర్ సెక్షన్స్‌కి కేటాయించిన డబ్బు సక్రమముగా అందడములేదు. ఈ దుర్వినియోగాన్ని అరికట్టాలంటే వారికి కేటాయించిన డబ్బు వారికి అందుతున్నదా లేదా అని చూడడానికి శాసనసభ్యులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటుచేసి విచారణ జరింపించాలి ఏదైనా ఒక స్కీమును తీసుకొని పరిశీలన చేస్తే నేను చెప్పిన విషయాలు మనకు

కన్పిస్తాయి. ఏమి చేయటానికైనా మీకు అధికారాలున్నాయి. చట్టరీత్యా అధికారాలున్నాయని చెబుతున్నారు. ఏ విషయానికైనా వివరాలు కావాలంటే ఆఫీసర్లను రిపోర్టు అడగడం వారు చెప్పింది ఇక్కడ చదవడం. వారు తప్పుచేసినా దొంగతనం చేసినా తమ తప్పు తాము చెప్పుకోరు. ఏ ముద్దాయి కూడా తాను తప్పు చేశానని ఒప్పుకోడు. ఒక రెవిన్యూ అధికారి తప్పు చేశాడంటే తహసీల్దారును విచారించటానికి పంపుతారు. ఒక సబ్ ఇన్స్పెక్టరు తప్పుచేశాడంటే డి.ఎస్.పి. ని విచారించటానికి పంపుతారు. ఆ డిపార్టుమెంటు వారినే విచారణకు పంపిస్తే నిష్పక్షపాతంగా విచారణ జరుగుతుందా? కనుక వేరేవారిని పంపడం అవసరం. విచారణలో తప్పు చేశాడని రుజువు అయితే కఠిన చర్య తీసుకోవాలి. తిరిగి మరెవ్వరూ అటువంటి తప్పుచేయకుండా తగిన శిక్ష విధించాలి. గ్రామాలలో అనేకమంది చదువుకొని నిరుద్యోగులుగా వున్నారు. గ్రామాలలో పరిశ్రమలు ఏర్పాటుచేసి కాని, లేదా వేరే పరిశ్రమలు పెట్టుకోటానికి ఆర్థిక సహాయం చేస్తే వారి నిరుద్యోగసమస్య పరిష్కారమవుతుంది. పొలిటికల్ రిహాబిలిటేషన్ మాత్రం విపరీతంగా జరుగుతున్నది. వెనుకబడిన ప్రాంతాలలో ఏర్పాటుచేసే పరిశ్రమలకు కేంద్ర సబ్సిడి 15 పర్సెంట్ ఇస్తామని చెప్పారు. నౌపాడలో ఎన్.టి.పి పట్టాభి రామారావుగారి సోదరుడు సత్యనారాయణరావుగారు ఎ.పి.ఐ.డి.సి. జాయింట్ సెక్టర్‌లో ఇండస్ట్రియల్ సాల్ట్ ఫ్యాక్టరీ పెడితే 1978 లో వారికి అందులో వాటా వున్నదా అని అడిగినప్పుడు లేదన్నారు కేంద్ర సబ్సిడి 3 లక్షల 70 వేల రూపాయలు వారు సబ్సిడి తీసుకున్నారు. ఒక సామాన్య వ్యక్తికి కాకుండా సత్యనారాయణరావు గారి వంటి పెద్దవారికి సబ్సిడి ఇవ్వవలసినంత అవసరమేమి వచ్చింది? ఇది అవునో కాదో సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఒక ప్రక్క ఆర్డినెన్స్‌ల ద్వారా అధికారాలను పెంచుతున్నారు. ఇటు మునిసిపాలిటీలోనూ, అటు అర్బన్ డెవలప్ అథారిటీలోనూ కూడా అధికారాలు వుండే ఆర్డినెన్సులు తెస్తున్నారు. ఇలాంటి ద్వంద పరిపాలనను ప్రోత్సహించడం తప్పయిన విధానం. మొక్కల పెంపకానికి కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నారు. కంట్రాక్టర్లు ఫారెస్ట్ రేంజర్స్‌తో కలసి అడవులను నాశనం చేస్తున్నారు. అన్ని కోట్ల రూపాయలు కేటాయించి ఎంతమందిని ఉద్ధరిస్తున్నారో, ఎంతమందికి సహాయ పడుతున్నారో గుండె మీద చేయివేసుకొని చెప్పండి. చిత్తశుద్ధితో మనం ప్రజలకు సేవ చేస్తే కొంతయినా వారు మెచ్చుకుంటారు. క్యాబినెట్ మంత్రులు సభలో వుండరు. మా జిల్లా క్యాబినెట్ మంత్రి ఎప్పుడు ఎక్కడకు వెడుతున్నారో ఈ క్యాబినెట్‌కు తెలుసునా అని అడుగు

తున్నాను. ప్లేన్ మీద మూడు రోజులకొకసారి శ్రీకాకుళం జిల్లాకు ఏ పని మీద వస్తున్నారో, వారు చేసే పని ఏమిటో తెలుసునా అని అడుగుతున్నాను. పూల దండలు వారే కొనుక్కొని తనకు వేయండని తన మనుష్యులకు ఇస్తూ ఎందుకొచ్చారని ఎవరైనా అడిగితే స్కూల్ బిల్డింగ్ ఓపెనింగ్‌కు వచ్చాను అని చెబుతున్నారు. ఇలా ఎంత ప్రజాధనం వృధా అవుతున్నదో ఆలోచించండి. ప్రజలు సొమ్మును ఎవడి తాత సొమ్మనుకొని విమానాలలో తిరుగుతున్నారని అడుగుతున్నాను. కనుక ఇటువంటి దుర్వినియోగాలను అరికట్టటానికి చర్యలు తీసుకొని ప్రజా సంక్షేమ కార్యాలు చేపట్టాలని కోరుతూ మిగిలిన వివరాలు ఆయా డిమాండులపై చర్చ జరిపే సందర్భంలో మాట్లాడగలనని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. వెంకటేశ్వరరావు (చింతలపూడి):- అధ్యక్షా, దేశాభివృద్ధికి ఉత్పత్తిని పెంచే బడ్జెటును ప్రవేశ పెట్టినందుకు ఆర్థిక శాఖామాత్యులను అభినందిస్తూ యిటువంటి బడ్జెటును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. మనకు స్వరాజ్యం వచ్చిన తరువాత వెనుకబడిన తరగతుల వారిని, బలహీనవర్గాల వారిని యిందుకు తీసుకురావాలనేది మనధ్యేయంగా పెట్టుకున్నాము. మన ఆర్థిక పరిస్థితినిదృష్టిలో పెట్టుకుని ప్రతిసంవత్సరం వారికికేటాయించే మొత్తాలను పెంచుకుంటూ వస్తున్నాము. వారి అభివృద్ధి కోసం, వారి బాగుకోసం అనేక విధాల కృషి చేస్తున్నాము. ఒక తాలుకా తీసుకుంటే ఇదివరకు రెండు హైస్కూల్స్ వుంటే ఇప్పుడు 16 వున్నాయి. ఇదివరలో రెండు కాలేజీలు వుంటే ఇప్పుడు 16 కాలేజీలు వున్నాయి. వారి అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలనూ, అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకోకుండా ఏమీ చేయడం లేదని చెప్పడం మంచిది కాదని మనవిచేస్తున్నాను. మనదేశంలో ఎన్నో పార్టీలు వున్నాయి. ఇక్కడున్నన్ని పార్టీలు ప్రపంచంలో ఎక్కడా లేవు. ఈ పార్టీలను అధికమించి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టటానికి ప్రభుత్వం చేస్తున్న కృషి ఎనలేనిది. మన దేశంలో వున్నన్ని మతాలు, మన దేశంలో వున్నన్ని కులాలు, మన దేశంలో వున్నన్ని పార్టీలు మరెక్కడా లేవు. కాని అవి మన దేశంలో అభివృద్ధి చెందినంతగా మరెక్కడా అభివృద్ధి చెందలేదు. మన ప్రజల అవసరాలకు అనుగుణంగా ఈ బడ్జెటును ప్రవేశ పెట్టినందుకు ఆర్థికమంత్రి గారిని అభినందిస్తున్నాను. విద్య కోసం, ఉచిత భోజనం కోసం స్కాలర్‌షిప్ కోసం, గృహ నిర్మాణం కోసం పూర్వపు బడ్జెటులలో కంటేఈసంవత్సర బడ్జెటులో కేటాయింపులు ఎక్కువ కేటాయించడం జరిగింది. వారికి రిజర్వేషన్స్ కల్పించాము. ఒక్క విద్య విషయంలోనే గాక,ఒక్క ఉద్యోగాలలోనే గాక పంచాయితీలలో,కోపరేషన్ సంస్థలలో, ఎమ్.ఎల్.ఎ. సీటులలో, మంత్రులలో కూడా రిజర్వేషన్స్ ఏర్పాటుచేశారు. ఈవిధంగా వెనుకబడినవారిని పోగొట్టటానికి ఈ ప్రభుత్వం పెక్కు చర్యలు తీసుకుంటున్నది, పోతే యిన్ని చేస్తున్నా లోపంలేదా అంటే లోపం వుంది. దానిని నవరించడానికి

ప్రయత్నం చేస్తూ మన ఆర్థికాభివృద్ధిని పెంచుకోవాలి. పన్నులు వేయకూడదు. పనులు కావాలంటారు ఎట్లా సాధ్యం? అది ఆలోచించాలి. గ్రామాభివృద్ధికి మంచినీటి పథకాలు కావాలంటున్నాము. వాటి అభివృద్ధికి చాలా సంవత్సరాల నుండి లక్షల రూపాయల ఖర్చు పెట్టాము. అయినప్పటికీ రాయలసీమలో, యింకా కొన్ని మెట్ట ప్రాంతాలలో యింకెంతో చేయవలసిన అవసరం వుంది. ఈ సంవత్సరం 18 కోట్లు ఒక రకంగా 12 కోట్లు ఒక రకంగా మొత్తం 80 కోట్ల 90 లక్షలు కేటాయించడం జరిగింది. అందువల్ల ఏదైతే అవసరమో దానిని ప్రభుత్వం చాలా జాగ్రత్తగా చూస్తూ ముందుకు వస్తున్నదని మనవి చేస్తున్నాను. ఈ విధంగా చేస్తున్న ప్రభుత్వాన్ని విమర్శిస్తే ఎట్లా? మంచినీటి అవసరం కొరకు ఎక్కువ మొత్తాన్ని కేటాయించి సురక్షిత మంచినీటి పథకాలను అమలు జరుపుతున్నందుకు ఆర్థిక శాఖమంత్రి గారిని అభినందిస్తున్నాను. వారు వున్న వనరులను బట్టి బడ్జెటు అంచనా వేశారు. కాని యింకా ఎక్కువ కావాలి. ఇంకా ఆర్థిక వనరులను పెంచాలి అని కోరుతున్నారు. గ్రామాల్లో సురక్షిత మంచినీటి పథకాల కొరకు యింకా ఎక్కువ డబ్బు యివ్వవలసి వుంది. గ్రామాల్లోవున్న స్త్రీల కొరకు మరుగుదొడ్లు ఎక్కువ చేయాలి. దానికి ఆర్థికమంత్రి గారు డబ్బు ఎక్కువ చేయాలి. సిటీన్‌లో, టౌన్స్‌లో, పల్లెటూళ్ళలో స్త్రీలకు చాలా యిబ్బందివుంది. అందుకని మరుగుదొడ్ల కొరకు ఇప్పుడిచ్చే డబ్బు కంటే యింకా ఎక్కువ కేటాయిస్తే బాగుంటుంది. ఆ విధంగా ఎక్కువ నిధులు కేటాయించడానికి ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER : Mr. Venkateshwara Rao, you can continue to-morrow.

Now the House stands adjourned till 8-30 a.m. tomorrow (The House then adjourned to meet at 8-30 a.m., on Wednesday the 4th instant)